ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, ఆగష్టు **10, 2009**

**13** వ శా. స. II స. వాల్యూం -- II సంబరు -- 6

శక సంవత్సరము – **1931,** శ్రావణం – **19**

**MONDAY, THE 10th AUGUST, 2009**

13 L.A. II S. VOL-- II No. - 6

*19 - Sravan, 1931 - S.E.*

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : పన్నెండవరోజు)

సోమవారము, ఆగస్టు **10, 2009**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

    (వాయిదా తీర్మానముల గురించి)

2. సభా కార్యక్రమము

    (కర్నాటక రాష్ట్రం నిర్మిస్తున్న అక్రమము ప్రాజెక్టులను సమర్థిస్తూ కేంద్ర మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ చేసిన వ్యాఖ్యలను గురించి)

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. 2009-2010 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై - (నాల్గవ రోజు ఓటింగు)

    అభ్యర్థన నెం. XI (11) - రోడ్లు, భవనాలు, ఓడరేవులు

    అభ్యర్థన నెం. XXXIII (33) - పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల

    అభ్యర్థన నెం. XXXIV (34) - చిన్న తరహా నీటి పారుదల

    అభ్యర్థన నెం. XXXV (35) - ఇంధనం (అనుబంధము -1)

6. లఘు చర్చ

    నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి(కొనసాగింపు)

---------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

**MR. SPEAKER : (1) Adjournment motion given notice of by Sri Ravula Chandra Sekhar Reddy Garu and others regarding the alleged statement on the illegal construction of irrigation projects on Krishna and Godavari Rivers by Karnataka and Maharashtra states is** Disallowed

(2) Adjournment motion given notice of by Sri B.Satyananda Rao Garu and others regarding the need to pass a unanimous resolution announcing that the whole state is under drought and to obtain special funds from the Central for the same is Disallowed.

(3) Adjournment Motion given notice of by Sri E. Rajender Garu and others regarding hardships being faced by he ryots due to severe drought and the need to make alternative arrangements to save the farmers community in the state is Disallowed.

(4) Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding the need to pass a unanimous resolution announcing that the whole state is under drought and to obtain special funds from the Central for the same Disallowed.

(5) Adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to take immediate measures to eradicate the swine flu in the State is Disallowed.

(6) Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the need to adopt a resolution declaring the state as drought affected and to bring pressure on the Central for additional funds is Disallowed.

(Interruptions)

(''కర్నాటక అక్రమ ప్రాజక్టులను సమర్థిస్తున్న వీరప్ప మొయిలీ గో బ్యాక్, మంత్రిగారు ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు, సిగ్గులేదు మీరు ఉరిపెట్టుకోవాలి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు, వేసిన నాట్లు ఎండిపోతున్నాయి, సాగునీటి సమస్య ఉంది, రాష్ట్ర మంత్రివర్గం ఏమి చేస్తోంది? ఇది చాలా అన్యాయం, కేంద్రం నుంచి తీవ్రమైన అన్యాయం జరుగుతోంది, కర్ణాటకకు తెలుగుజాతి ఆత్మగౌరవం తాకట్టు పెడుతున్నారు'' అని ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి, ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. )

మిస్టర్ స్పీకర్ ః వారాంతం తర్వాత మొదటి రోజున మనం శాసనసభకు వచ్చాం. అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌లో వచ్చిన అన్ని అంశాలపై చర్చ జరుగుతుంది. ఒక అంశంపై స్టేట్‌మెంట్ వచ్చి ఉంది. అప్రాప్రియేట్ టైమ్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వమని చెబుతాం. మిగతా అంశాలన్నీ కూడా ఇంటర్‌స్టేట్ రివర్ డిస్ప్యూట్స్‌ను రెండవ

అంశంగా తీసుకోవాలని, బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకున్నాం. డ్రౌట్ కండిషన్ చాలా సివియర్‌గా ఉంది కనుక దానిని మూడవ అంశంగా తీసుకోవడం జరిగింది. చర్చకు రావలసిన అన్ని అంశాలు కూడా చాలా ప్రాముఖ్యమైనవి, ప్రజలకు సంబంధించిన అంశాలు. ఈ రోజు బిజినెస్ చేసుకోగలిగితే, రేపు లేక ఎల్లుండి అన్ని అంశాలు కూడా చర్చకు వస్తాయి. సభ్యులందరూ దయచేసి కూర్చోండి. బిజినెస్ ఎక్కువ చేసుకోగలిగితే, సబ్జెక్ట్స్ ఎక్కువ వస్తాయి. దయచేసి అందరూ కూర్చోండి. ఇంటర్‌స్టేట్ వాటర్ డిస్ప్యూట్ అంశం వచ్చినప్పుడు మీరు చర్చించండి. డ్రౌట్ గురించి కూడా మనం చర్చించుకుందాం. సమయం వృధా చేయకుండా సభ జరిగితే, అన్ని అంశాలు కూడా చర్చకు వస్తాయి. షార్ట్ డిస్కషన్ ఆన్ డ్రౌట్ ఖచ్చితంగా తీసుకుందాం.

ఉ.8.40

( ఈ దశలో పలువురు ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ తమ తమ స్థానాలను వదలి ముందుకు రాసాగేరు.)

MR. SPEAKER : The House is adjourned for 15 minutes.

(Then the House was adjourned at 8.41 AM for 15 minutes)

( సభ తిరిగి ఉ.9.00 గం.లకు సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ 'వీరప్ప మొయిలీ' ని కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు.)

(అంతరాయం)

MR.SPEAKER : Please resume your seats. These are inter-state issues. ఈ హౌజ్‌లో ఈ విధంగా చేయడం మంచిది కాదు. ఈ సభలో డ్రౌట్ గురించి చర్చించాల్సి ఉంది. అప్పుడు మీరు సీరియస్‌గా డిస్కస్ చేయండి. హౌజ్‌లో ఈ విధంగా చేయడం మంచిది కాదు.

(అంతరాయం)

శ్రీ డి. సుధీర్ రెడ్డి (లాల్‌బహదూర్ నగర్): అధ్యక్షా, హైదరాబాద్‌లో ట్రాఫిక్ వ్యవస్థ అస్థవ్యస్తంగా ఉంది. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం వివిధ అధ్యయనాలను చేయడం జరిగిందని మంత్రి గారు సమాధానంలో చెప్పారు. ఆ అధ్యయన వివరాలు ఏమిటో సభ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను.

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ 'వీరప్ప మొయిలీ' ని కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు.)

(అంతరాయం)

శ్రీ డి. సుధీర్ రెడ్డి : ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేనందువల్ల, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎల్.బి.నగర్ ప్రాంతంలోనే కాకుండా హైదరాబాద్‌లోని అనేక చోట్ల 'సిగ్నల్ వ్యవస్థ' సరిగా లేకపోవడం వల్ల, ట్రాఫిక్‌కి అంతరాయం కలుగుతోంది. ఈ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోంది. ఎల్.బి. నగర్‌లో ట్రాఫిక్‌ని క్రమబద్ధం చేయడానికి జంక్షన్స్‌ని ఆధునికీకరణ చేయాల్సిన అవసరం ఉంది. ఏ ఏ జంక్షన్స్‌ని అధునికీకరణ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఈ విషయంలో మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. ఈరోజు నగరంలో 23 లక్షల వాహనాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం
రెండు లక్షల వాహనాలు హైదరాబాద్ సిటీలో పెరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి తీసుకొంటున్న చర్యలు ఏమిటి ? వీటి విషయంలో సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ 'వీరప్ప మొయిలీ' ని కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని పోడియం దగ్గరకు వచ్చి నినాదాలు చేశారు.)

(అంతరాయం)

MR. SPEAKER: This is not proper. We can not run the House like this. Kindly resume your seats.

(Despite Hon'ble Speaker's appeal protests persisted)

The House is adjourned for fifteen minutes.
**(The House then adjourned at 9-05 AM for fifteen minutes)**
( సభ తిరిగి ఉ.9.29 గం.లకు సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

(కర్నాటక రాష్ట్రం నిర్మిస్తున్న అక్రమమ ప్రాజెక్టులను సమర్థిస్తూ కేంద్ర మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ చేసిన వ్యాఖ్యలను గురించి)

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెంబర్ 231. సుధీర్ రెడ్డి గారూ.

( పలువురు ప్రతి పక్ష సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి కర్ణాటక ప్రభుత్వం అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలను సమర్థిస్తూ 'వీరప్ప మొయిలీ' గారు చేసిన వ్యాఖ్యలను తాము వ్యతిరేకిస్తున్నామనీ, ఆ విషయమై తమకు మాట్లాడేందుకు అవకాశం యివ్వవలసిందిగా కోరసాగారు. )

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ హౌజ్‌లో ఈ విధంగా చేయడం మంచిది కాదు. ఈ సభలో చర్చించవలసిన అంశాలు చాలా వున్నాయి. కరువు గురించి మాట్లాడాలి. అప్పుడు మీరు సీరియస్‌గా డిస్కస్ చేయండి. హౌజ్‌లో ఈ విధంగా చేయడం మంచిది కాదు.

(అంతరాయం)

ఉ.9.30

శ్రీ టి. హరీష్‌రావు(సిద్ధిపేట): అధ్యక్షా, ఈ సభకు మనం ఎందుకు వచ్చాము? ప్రభుత్వం పట్టించుకోకపోతే మనం చూస్తూ ఊరుకోవాలా? మనం ఎందుకు ఉన్నట్లు?

(అంతరాయం)

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(మైలవరం): ప్రజల ప్రాణాలు పోతుంటే మనం ఎ.సి. రూమ్‌లలో కూర్చోవాలా?

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): జాతి గౌరవాన్ని పదవులకోసం అమ్ముకుంటున్నారు. ఈ సభ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి ఉన్నది. రాష్ట్ర ప్రయోజనాలే పోయిన తరువాత మనం ఇంకెందుకు? మనం ఈ సభలో ఉండి ఇంకా చేసేదేమిటి?

(అంతరాయం)

MR. SPEAKER: It is very difficult to run the House like this. మనం బి.ఎ.సి.లో ప్రయారిటీస్ ఫిక్స్‌చేసుకున్నాము. ఈ హౌస్‌లో ఏవేవి డిస్కస్ చేయాలనేది మనం బి.ఎ.సి.లో డిసైడ్ చేస్తాము. గవర్నమెంట్ కూడా అపోజిషన్ ప్రయారిటీస్ మేరకు హౌస్ బిజినెస్‌ను ఫిక్స్ చేయటం జరిగింది. ప్రైస్ రైజ్‌పైన మొట్టమొదటి షార్ట్ డిస్కషన్ జరుగుతోంది. సెకండ్ షార్ట్ డిస్కషన్ ఇంటర్ స్టేట్ వాటర్ డిస్ప్యూట్ అన్నారు. దానికి బదులుగా ఒకవేళ కరువుపై షార్ట్ డిస్కషన్ టేకప్ చేయాలనుకుంటే we will take it up as second item. ఇబ్బంది లేదు. ఈ హౌస్‌ను మనం ఒక పద్ధతి ప్రకారం నడుపుకోవాలి. మీరే నిర్ణయం తీసుకుంటారు. ఆ నిర్ణయాన్ని మీరే పాటించుకుంటే ఈ హౌస్‌ను నడిపేది ఎట్లా? మీరే ఆలోచించుకోండి. It is not proper. ఇప్పటికే ఒన్ అవర్ కోల్పోయాము. మనకు ఉన్న లిస్టెడ్ ఎజెండాకంటే వెనుకే ఉన్నాము. మనం కరెక్ట్‌గా టైమ్ ప్రకారం చేసుకుంటే అన్నీ డిస్కషన్‌కు వస్తాయి. కరువు అనిగాని, ఇంటర్ స్టేట్ వాటర్ డిస్ప్యూట్స్ అంశం అనిగాని వారూ అనటంలేదు. ఏవిధంగా దానిని చర్చకు తీసుకురావాలనేది ఇక్కడ ప్రధానాంశము. మీరు ఇంటర్ స్టేట్ వాటర్ డిస్ప్యూట్స్ అంశం తరువాత చర్చిద్దామంటే నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఇ. రాజేందర్: మమ్మల్ని మాట్లాడనీయండి.

MR. SPEAKER: If you have agreed for Drought to be the second one, we will take up. Please take your seats.

(లేచి నిలబడిన వివిధ పార్టీలకు చెందిన గౌరవసభ్యులు గౌరవసభాపతి సూచన మేరకు తమకు కేటాయించిన సీట్లలో ఆసీనులయ్యారు)

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ఈనాడు రెండు ముఖ్యమైన సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. అందులో ఒకటి ©★★..................

MR. SPEAKER: Don't mention names.

---

© Expunged as ordered by the Chair

శ్రీ ఇ. రాజేందర్(హుజూరాబాద్): కేంద్ర న్యాయశాఖామాత్యులు ఈ రాష్ట్ర గౌరవానికి, ఈ రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగితే పద్ధతిలో స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్ ఆంధ్రరాష్ట్ర ప్రజానీకంయొక్క హృదయాలకు గాయంచేసింది. ఈ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిన కేంద్రమంత్రియొక్క వ్యవహారశైలిపట్ల వారు బాధపడుతున్నారు. దానిని ఖండిస్తూ ఈ సభ తీర్మానం చేయాలని నేను కోరుతున్నాను. మరొక విషయం ఏమంటే కరువు సమస్య చాలా భయంకరంగా ఉన్న విషయం మనందరకు తెలుసు.

మిస్టర్ స్పీకర్: షార్ట్ డిస్కషన్‌లో సెకండ్ సబ్జక్ట్‌గా కరువును తీసుకుందామా?

శ్రీ ఇ. రాజేందర్: అధిక ధరలపై ఈ రోజు డిస్కషన్‌ను క్లోజ్‌చేసి కరువుపైన చర్చ తీసుకోవాలని కోరుతున్నాము.

MR. SPEAKER: Would the main Opposition Party like to react?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, ఈరోజు చూస్తే ప్రధానంగా కరువు చాలా భయంకరంగా ఉంది. రాష్ట్రంలో త్రాగటానికి నీరు లేదు, పశువులకు గడ్డి లేదు, నారుమళ్లు ఎండిపోతున్నాయి. ఇంకో ప్రక్కన వేసిన పంటలు ఎండిపోతున్నాయి. ఎంత సీరియస్‌గా ఉందంటే, అనంతపురం డిస్ట్రిక్ట్‌లో వేరుశెనగ పంట వేయాలని విత్తనాలు తీసుకుని......................

MR. SPEAKER: Shall we take Drought as a second item for Short Discussion? ఇంటర్‌స్టేట్ వాటర్ డిస్ప్యూట్ ఇష్యూ ఉన్నది. సెకండ్ ఐటమ్‌క్రింద దానిని తీసుకుందామని అనుకున్నాము. మీరు, అదర్ పార్టీస్ సజెస్ట్‌చేస్తే ప్రైస్ రైజ్ తరువాత డ్రౌట్‌పైన చర్చను టేకప్‌చేద్దాము. మీరు ఒప్పుకుం టే we will take it up.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఏమి చెప్పాలి? ఎందుకు ఇంపార్టెంట్ అనేది చెప్పటానికి టైమ్ ఇవ్వకపోతే ఎట్లా? అవతలి సైడ్‌వారు ఏవైనా ఇష్యూస్ రెయిజ్‌చేస్తే మీరు అవర్స్ టుగెదర్ మాట్లాడనిస్తున్నారు. మీరు మమ్మల్ని మాత్రం ప్రొటెస్ట్‌చేసి వెళ్లిపోమంటున్నారు. మీరు టి.వి.ల్లో ఒక్కసారి చూడండి.

మిస్టర్ స్పీకర్: ప్రొసీజర్స్‌గురించి ఒక రోజు మాట్లాడుకుందాం అనుకున్నాము. We will discuss about the Procedures on that day.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీరు నార్మల్‌సీ ఉండేట్లు చూడండి, తరువాత మాట్లాడదాము. మేము మాట్లాడేది మీరు ఎడిట్‌చేసి పంపిస్తుంటే ఎట్లా మాట్లాడతాము?

MR. SPEAKER: Don't pass sweeping remarks.

SRI N. CHANDRABABU NAIDU: It is not a sweeping remark. మా బాధ మేము చెప్పాలి కాబట్టి చెబుతున్నాము. మా బాధలు హౌస్‌లో చెప్పుకోలేకపోతే ఎక్కడ చెబుతాము? ఆ ఇష్యూపై సపరేట్‌గా వద్దాము, తప్పకుండా మరల సపరేట్‌గా మాట్లాడదాము. డ్రౌట్ ఈరోజు ......

మిస్టర్ స్పీకర్: డ్రౌట్‌ను సెకండ్ షార్ట్ డిస్కషన్‌గా తీసుకుందామా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ధరలపై చర్చను పూర్తిగా ఈరోజు కంప్లీట్‌చేసి రేపు ఇమ్మీడియెట్‌గా డ్రౌట్‌పై చర్చ తీసుకోండి. క్వశ్చన్ అవర్ కూడా లేకుండా మార్నింగ్‌నుండి చర్చను టేకప్‌చేయండి, న్యాయం జరుగుతుంది. ★★

MR. SPEAKER: Don't mention names.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: కేంద్రమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్, అందులో న్యాయశాఖామంత్రి ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే చాలా దారుణం, చాలా బాధాకరం. వారు ఒక మాట అన్నారు, "కేంద్రం ఇంటర్‌ఫియర్ కాదు, రాష్ట్రాలే తేల్చుకోవాలని అన్నారు". అది కూడా ఎవరి ముందు చెప్పారు? కేంద్ర నీటివనరులశాఖామంత్రి సమక్షంలో చెప్పారు. ఇవన్నీ చూసిన తరువాత మనకు న్యాయం జరిగే పరిస్థితి లేదు. ఈనాడు మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, సి.డబ్ల్యు.సి., ట్రిబ్యునల్స్ ఉన్నాయి. ఇవన్నీ కూడా కేంద్రం ఆధ్వర్యంలో ఉన్నాయి. రాష్ట్రాల మధ్య నీటి వినియోగంలో డిస్ప్యూట్స్ వచ్చినప్పుడు కేంద్రం ఇంటర్‌ఫియర్ కావాలి. ఆ విషయం రాజ్యాంగపరంగా చాలా స్పష్టంగా ఉన్నది. దీనికి విరుద్ధంగా ఒక కేంద్ర మంత్రి మాట్లాడుతున్నారంటే ఆయన మంత్రిగా ఉండటానికే అర్హులు కారు. వారిపైన చాలా సీరియస్ చర్య తీసుకోవాలి. వారి చర్యలను మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాము.

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, ఈ కరువు అనేది నిజంగా చాలా తీవ్రమైన సమస్య. బి.ఎ.సి.లో దీనిని మూడవ ప్రయారిటీ ఇష్యూగా తీసుకోవాలనుకున్నాము. అందరూ క లసి మాట్లాడుకుని దీనిని రెండవ ప్రయారిటి ఇష్యూగా తీసుకోవాలనుకున్నాము. మరొక విషయం ఏమంటే వీరప్పమొయిలీగారు మన రాష్ట్ర ప్రయోజనాలపై ఆవిధంగా మాట్లాడటం చాలా బాధ్యతారహితంగా ఉన్నది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు అలా చేయకూడదు.

MR. SPEAKER: Don't mention names.

శ్రీ జి. మల్లేష్(బెల్లంపల్లి): రాష్ట్రంలో చాలా దుర్భిక్షమైన కరువుతో కూడుకున్న వాతావరణం నెలకొని ఉన్నది. ఆత్మహత్యలు జరుగుతున్న విషయం అటుప్రక్క కూర్చున్న గౌరవసభ్యులకు కూడా మనందరకు తెలుసు. ఒక ప్రక్కన కేంద్రమంత్రివర్యులు ఆంధ్రప్రదేశ్‌లో కరువు లేదని అన్నారు. వీరప్పమొయిలీగారు ప్రాజెక్ట్‌లు కట్టటం తప్పులేదని అంటున్నారు.

MR. SPEAKER: Don't mention any name. Names will not go into record. కరువును షార్ట్ డిస్కషన్‌లో సెకండ్ ఐటమ్‌గా టేకప్ చేయాలా, వద్దా చెప్పండి.

శ్రీ జి. మల్లేష్: కరువు అంశానికి ప్రయారిటి ఇచ్చి రేపు దీనిపై షార్ట్ డిస్కషన్‌ను టేకప్ చేయాలని మేము చెబుతున్నాము.

శ్రీ కె. రోశయ్య: ప్రప్రథమంగా ఒక్క విషయం మనవిచేయదలచుకున్నాను. సభను చక్కగా నడుపుకోవటానికి వీలుగా ఏ రోజున ఏ సమస్యను టేకప్ చేయాలనే విషయంపై ప్రభుత్వం మరియు ప్రతిపక్షాలు కూర్చుని ప్రయారిటీస్ ఫిక్సప్ చేసుకోవటానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

ఉ.9.40

సభను సజావుగా నడుపుకుందాం . మీరు ఏ సమస్యను ఎప్పుడు ప్రస్తావించదలుచుకున్నది స్పీకర్‌గారికి చెప్పి, స్పీకర్‌గారి ద్వారా సభలో మాకందరికీ తెలియపరిస్తే we will come prepared. మాకు సభ నడవాలి. సభలో ప్రజాసమస్యలు చర్చకు రావాలన్నది మా కోరిక . ఆ కోరికను పునరుద్ఘాటిస్తున్నాను. వాళ్ల ప్రయారిటీస్ మార్చుకున్నా మాకు అభ్యంతరం లేదు. మొన్న ఇలా అన్నారు కదా, ఈరోజు ఎందుకు ఇలా మాట్లాడుతున్నారని అనడం లేదు. It is for them. వాళ్లు నలుగురూ కూర్చుని ఏ ప్రయారిటీలో డిస్కస్ చేద్దామంటే ఆ ప్రయారిటీలో చేద్దాం .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జంటనగరాల్లో ట్రాఫిక్ సమస్య

ప్రశ్న నెం.101(231)

శ్రీ డి. సుధీర్ రెడ్డి – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో వాహనాల రాకపోకల రద్దీ (ట్రాఫిక్) సమస్య నానాటికీ జటిల మవుతున్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఈ సమస్య పరిష్కారం కోసం ఒక పద్ధతిని రూపొందించడానికి ఏదేని శాస్త్రీయ అధ్యయనాన్ని చేసారా;

ఇ. సిగ్నల్ వ్యవస్థ సక్రమంగా పని చేయకపోవడం వల్ల ఎల్‌బినగర్ నియోజకవర్గంలో తరచుగా ట్రాఫిక్ స్తంభించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఈ. అయితే, ఈ సమస్యను పరిష్కరించడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**హోంశాఖ మంత్రి (శ్రీమతి పి. సబిత ) :**

అ. లేదండీ. అయితే వాహనాల రాకపోకల రద్దీ (ట్రాఫిక్) పరిమాణం నానాటికీ పెరుగుతున్న విషయం వాస్తవమే.

ఆ. అవునండీ. ట్రాఫిక్ సమస్యలపై వివిధ అధ్యయనాలను చేయడమయింది.

ఇ. లేదండీ. ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో 12 ట్రాఫిక్ సిగ్నళ్లు వున్నాయి. వీటిలో 7 పని చేయడం లేదు. అయితే, ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేయడానికి ఈ జంక్షన్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించడమయింది.

ఈ. ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేయడానికి జంక్షన్లలో అదనపు సిబ్బందిని పోస్టు చేయడమయింది. క్రొత్త ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేయడానికి లేదా ప్రస్తుతమున్న ట్రాఫిక్ సిగ్నళ్లను సరిచేయ డానికి ప్రతిపాదనలను గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను (జిహెచ్ఎంసి) కు పంపడమయింది. వారు ఈ విషయంలో అవసరమైన చర్య తీసుకుంటున్నారు.

శ్రీ డి. సుధీర్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రివర్యులు తమ జవాబులో – ట్రాఫిక్ సమస్యను అధ్యయనం చేసి, శాస్త్రీయ పద్ధతిలో డిస్కస్ చేసి ఒక మార్గాన్ని రూపొందించడం జరిగిందని చెప్పారు. అదేదో సభకు తెలియపరిస్తే మంచిది. ఈరోజు నగర జనాభా 80 లక్షలు దాటింది. 2011 నాటికి ఒక కోటి దాటే అవకాశం వుంది. 2021 నాటికి దాదాపుగా కోటిన్నర దాటే అవకాశం వుంది. ఈరోజు రాష్ట్రంలో 23 లక్షల వాహనాలున్నాయి. ప్రతి సంవత్సరం రెండు లక్షల వాహనాలు ఉన్న వాటికి అదనంగా తోడవుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని, రాబోయే రోజుల్లో రాష్ట్ర రహదార్లు ఏమైనా పెంచే అవకాశం వుందా? సిగ్నల్ లైటింగ్ సిస్టం లేదా ట్రాఫిక్ పోలీసుల సంఖ్యను పెంచే అవకాశం ఏదైనా వుందా? నగరంలో ఫూట్‌పాత్‌లను అనేక చోట్ల దుకాణాల వాళ్లు ఆక్రమించుకోవడం జరిగింది. దాంతో జనాలు ఫూట్‌పాత్‌ల మీద నడవలేక, వాటిని వదలి రోడ్లకు మీదకు వచ్చే పరిస్థితి ఏర్పడింది. దీని మూలంగా ట్రాఫిక్ జామ్ ఎక్కువ అవుతోంది. అదే విధంగా ఒక్క వర్షం పడితే చాలు, నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్థం అవుతోంది. దీన్ని అధిగమించడానికి జిహెచ్‌యంసి వాళ్లు, హోం శాఖా వాళ్లు కలిసి సంయుక్తంగా ఒక కార్యాచరణ రూపొందించుకుంటే రాబోయే రోజుల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గే అవకాశం వుంది. ఐదు సంవత్సరాల క్రితం హైదరాబాదులో వాహనాల సగటు స్పీడు గంటకు 18 కిలోమీటర్లుండేది, ఈరోజు అది పది కిలోమీటర్లకు తగ్గిపోయింది. వాహనాల సంఖ్య ఇదే విధంగా పెరుగుతూ పోతే 2014 నాటికి అది నాలుగు కిలోమీటర్లకు పడిపోయే అవకాశం వుంది. అప్పుడు అందరూ కూడా వాహనాలు వదలి కాలినడకన ప్రయాణం కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఈ పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వపరంగా ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియజేయాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, హైదరాబాదు, సికింద్రాబాదు, సైబరాబాదు ఏరియాలో రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న మాట వాస్తవమే. జిహెచ్‌యంసి పరిధిలో ప్రతిదినం సగటున 650 కొత్త వాహనాలు అదనంగా వచ్చి చేరుతున్నాయి. దానితోబాటుగా వ్యాపార, గృహసంబంధమైన డెవలప్‌మెంటు రావడం వల్ల కూడా ఈ సమస్య అధికమవుతోంది. దీనికి సంబంధించి చాలా అధ్యయనాలు ఇప్పటికే చేయడం జరిగింది. గతంలో ఒకసారి హుడా వాళ్లు ఆర్ఇసి–వరంగల్ వాళ్లతో కలిసి జంటనగరాలలో ట్రాఫిక్ సమస్యను అధ్యయనం చేసి ప్రభుత్వానికి రిపోర్టును సమర్పించడం జరిగింది. దాని మీద కొంత యాక్షన్ తీసుకోవడం జరిగింది. 2005 లో యంసిహెచ్, పోలీసు, ఆర్‌టిసి వివిధ శాఖల అధికారులతో రఘోత్తమరావుగారి అధ్యక్షతన ఒక కమిటీ వేయడం జరిగింది. వీరి సిఫారసులకు అనుగుణంగా జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్స్, అదే విధంగా రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టాం . ఈ కమిటి రిపోర్టు ప్రకారం ఇప్పటి వరకు 26 జంక్షన్స్‌ను ఇంప్రూవ్ చేయడం జరిగింది. ఇంకా 40 జంక్షన్లను ఇంప్రూవ్ చేయాలనే ప్రతిపాదనను జిహెచ్‌యంసి కి పంపించడం జరిగింది.

అధ్యక్షా, చార్మినార్ ఏరియాలో ఈ ట్రాఫిక్ సమస్య అధికంగా వుంది. దానికి సంబంధించి ఒక రిపోర్టును తెప్పించుకోవడం జరిగింది. Consultative India Private Limited, Faridabad వాళ్లు ప్రత్యేకంగా చార్మినార్ ఏరియాకు సంబంధించి 1999 లో ఒక రిపోర్టు తయారుచేసి ఇవ్వడం జరిగింది. అది చార్మినార్ పరిసర ప్రాంతాలలో దీర్ఘకాలిక ట్రాఫిక్ నిర్వహణ మరియు అభివృద్ధి కొరకు ఉపయోగపడుతుంది. ఈ నివేదిక ప్రకారం Charminar Pedestrianization Project ను దాదాపు రూ. 35 కోట్లతో ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రూ. 28 కోట్ల పనులు పూర్తయ్యాయి. జిహెచ్‌యంసి, ఆర్ అండ్ బి, హెయండిఏ, ఆర్‌టిసి, సెట్విన్, మెట్రో వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ సమస్యను పరిష్కరించే దిశలో పని చేస్తున్నాం . ఇప్పటి వరకు జంటనగరాలలో 523 ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్స్ వున్నాయి. అందులో 270 ప్రదేశాలలో ట్రాఫిక్ పోలీసులచే ఈ జంక్షన్స్ నిర్వహించబడుతున్నాయి. ప్రస్తుతం 207 కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ వున్నాయి. ఇంకా 150 ప్రాంతాలలో ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది. 99 ప్రదేశాలలో ట్రాఫిక్ నియంత్రణ మరియు అమలుకు సంబంధించి మానీటరింగ్ కెమరాలు ఏర్పాటు చేయడం జరిగింది. రద్దీ అధికంగా వుండే సమయాలలో ఉదయం 8.00 గంటల నుంచి 11.00 గంటల వరకు, సాయంత్రం 5.00 గంటల నుంచి 8.00 గంటల వరకు ట్రాఫిక్‌కు సంబంధించిన అధికారులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తారు. ఉదయం 8.00 గంటల నుంచి 10.00 గంటల వరకు ప్రైవేటు వాహనాలు, లారీలను సిటీలోకి అనుమతించడం నిషేధించడం జరిగింది. అంతేగాకుండా ట్రాఫిక్ నియమాలను అతిక్రమించే వాహనాలకు ఇ–చలాన్లు పంపించబడుతున్నాయి. జనవరి 01, 2009 నుంచి సదరు వాహనాల అతిక్రమణల నిరూపణల కొరకు ఫోటోలు కూడా తీయడం జరుగుతోంది. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులకు వీడియో కెమరాలు, డిజిటల్ కెమెరాలు, రిఫ్లెక్టివ్ జాకెట్స్ అందించడం జరిగింది. ఇ–చలాన్ల వివరాలను ఎప్పటికప్పుడు www.htpp.govt.in అనే పోలీసు వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగింది. పాదుచారుల సౌకర్యార్థం కొరకు పది foot over bridges వాడుకలో వున్నాయి. ఇంకా 21 foot over bridges నిర్మాణం జరుగుతోంది. ట్రాఫిక్ జాములను నివారించడానికి కూడళ్ల వద్ద వుండే బస్టాప్‌లను ఇతర ప్రాంతాలకు మార్చడం జరుగుతోంది. ట్రాఫిక్ నియంత్రణ కొరకు దాదాపుగా 3248 మంది సిబ్బంది ఈ ట్రాఫిక్ విధులను నిర్వరిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో విధులు నిర్వహించే హోంగార్డులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతోందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా జిహెచ్‌యంసి కొన్నింటిని మెయిన్‌టెయిన్ చేయవలసి వుంటుంది. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ప్రస్తుతం వున్న సిగ్నల్స్‌ను రిపేర్

చేయించడం, అవసరమైన చోట్ల సిగ్నల్స్‌ను ఇతర ప్రాంతాలకు మార్చడం, రోడ్ల విస్తరణ, జంక్షన్లను అభివృద్ధిపరచడం, డివైడర్స్ ఏర్పాటు చేయాలి. ఇవన్నీ కూడా జిహెచ్‌యంసి వాళ్లతో కోఆర్డినేట్ చేసుకుని చేయవలసి వుంటుంది. ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు ఈ ట్రాఫిక్ విషయానికి సంబంధించి ఒక మీటింగు ఏర్పాటు చేశారు. హైదరాబాదులో ఈ ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి పోలీసు డిపార్టుమెంటు, జిహెచ్‌యంసి, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు ఈ మూడూ కోఆర్డినేట్ చేసుకోవలసిన అవసరం వుంది, ఈ మూడు శాఖల అధికారులు కలసి విదేశాలలో వున్న నగరాలలో పర్యటించి అధ్యయనం చేసి ఒక రిపోర్టును సమర్పించాలని ఆదేశించడం జరిగింది. ఆమేరకు ఒక కమిటీ వేసి వారిని స్టడీ టూరుకు పంపించడం జరుగుతుందని సభకు తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): What is the reply? You see the reply. What is the Minister giving? What is the question? What is the reply? Question No. (a) you see. 'Whether it is a fact that the traffice problem is worsening day by day in the Twin Cities of Hyderabad and Secunderabad?' The answer is – 'No, Sir. But the fact is that the volume of traffic is increasing day by day.' What answer is this?

MR. SPEAKER: Please take your seat.

SRI AKBARUDDIN OWAISI: At least we should get proper reply.

(INTERRUPTIONS)

At least you give a direction to hold a Meeting with all the Legislators of Twin Cities in this regard.

MR. SPEAKER: Minister garu, please hold a Meeting with all the Legislators of Twin Cities of Hyderabad and Secunderabad together with the Departments concerned.

శ్రీ జి. కిషన్ రెడ్డి (మైకు లేదు) (అంబర్‌పేట): హైదరాబాదులో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతోంది. పట్టించుకునే నాథుడే లేడు . ట్రాఫిక్ సిగ్నల్స్‌ను రిపేర్ చేసే పరిస్థితి కూడా లేదు. నగర ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేయండి.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారూ, ట్రాఫిక్ సమస్య మీద చర్చించేందుకు సిటీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అదే విధంగా సిటీ పరిసర ప్రాంతాలలో వుండే ప్రజాప్రతినిధులతో ఒక మీటింగు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు, త్వరలో ఆ మీటింగు ఏర్పాటు చేయండి.

శ్రీమతి పి. సబిత: సార్, మామూలుగా ఆఫీసర్స్ ప్రతి నెలా సమావేశమవుతుంటారు. మీరు చెప్పిన ప్రకారం సిటీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, సంబంధిత అధికారులతో ట్రాఫిక్ సమస్య మీద చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేస్తాం . వారి సలహాలు, సూచనలు తీసుకుని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తాం . ట్రాఫిక్ కంట్రోల్ చేయాలంటే not only Police department, మిగతా డిపార్టుమెంట్లతో కూడా కోఆర్డినేట్ చేసుకోవలసి వుంటుంది. జిహెచ్‌యంసి, మెట్రో వాటర్ వర్క్స్, ఆర్ అండ్ బి, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్లతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడెక్కడైతే రోడ్లు వెడల్పు చేయాలో అక్కడ చేయడం, జంక్షన్స్ ఇంప్రూవ్ చేయడం తదితరవైనవన్నీ చేయాలంటే సంబంధింత డిపార్టుమెంట్లతో కోఆర్డినేషన్ చేసుకోవాలి. సిటీకి సంబంధించిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఈ విషయాన్ని చర్చించడానికి ప్రత్యేకంగా ఒక మీటింగు ఏర్పాటు చేయడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

## పప్పులు, ఆహార ధాన్యాలపైన వ్యాట్ మినహాయింపు

ప్రశ్న నెం.102(478)

సర్వశ్రీ పి. మహేందర్ రెడ్డి(తాండూరు), కె. హరీశ్వర్‌రెడ్డి(పరిగి), కె.యస్. రత్నం(చేవెళ్ల), టి. ప్రకాశ్‌గౌడ్(రాజేంద్రనగర్), మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం), పెల్ల రఘునాథరెడ్డి (పుట్టపర్తి)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పప్పులు వంటి పప్పుధాన్యాలు, ఆహార ధాన్యాలపై 4 శాతం వ్యాట్‌ను మినహాయింపు ఇచ్చు ప్రతిపాదన ఉందా?

ఆ) లేనట్లయితే రైతులు, వినియోగదారులకు అదే మాదిరి సహాయాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందా?

ఇ) పొరుగు రాష్ట్రాలలో చేస్తున్న విధంగానే ఆహార ధాన్యాలపై వ్యాట్‌ను మినహాయించడానికి ఏవేని ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద వున్నారా?

ఈ) అయితే, మినహాయింపు ఎప్పటిలోగా ఇవ్వడమవుతుంది?

ముఖ్యమంత్రిగారి తరపున రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి ( శ్రీమతి గల్లా అరుణ కుమారి) ః

అ) లేదండీ

ఆ) ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు ఇప్పటికే ప్రభుత్వం సహాయాన్ని అందిస్తున్నది. జాతీయ ఆహార భద్రతా మిషన్‌ను అమలు పరచడం ద్వారా రైతులకు సహాయాన్ని అందిస్తున్నది.

ఇ) లేదండీ

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.9.50

శ్రీ పి. మహేందర్ రెడ్డి(తాండూరు)ః మన రాష్ట్రంలో నాలుగు శాతం వ్యాట్ వల్ల పప్పులు, ఆహారధాన్యాల ధరలు పెరుగుతున్నాయి. పక్క రాష్ట్రాలలో చూస్తే మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటకలలో నాలుగు శాతం వ్యాట్ లేదు. దీనిని ఎత్తివేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. దీనితోపాటు వ్యాపారస్తులు ధాన్యాన్ని నిల్వ చేసిన ప్రదేశాలలో అధికారులు దాడులు జరిపి వారిని భయపెడుతున్నారు. మహారాష్ట్ర, కర్నాటకలో పదివేల క్వింటాల్సు వరకు ధాన్యం స్టాక్ చేసుకోవచ్చు. కాని మన రాష్ట్రంలో ఐదువేల క్వింటాల్సు స్టాక్ మాత్రమే నిలువ చేసుకోవడానికి వీలుంటుంది. మన రాష్ట్రంలో కూడా పదివేల క్వింటాల్సు వరకు నిలువ చేసుకోవడానికి అనుమతి ఇస్తే బాగుంటుంది. మన వ్యాపారులు భయపడి ఇతర రాష్ట్రాలలో దాచే అవకాశం ఉంది. ఈ వ్యాట్ వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. దీనిని ఎత్తి వేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః కొన్ని రాష్ట్రాలకు వ్యాట్ లేదని చెప్పారు. మన రాష్ట్రంలో వ్యాట్ ఉండడం వల్ల ధరలు పెరుగుతున్నాయని అన్నారు. అది సరికాదు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌గ్రామ్ రు.70లుంటే నాలుగుశాతం వ్యాట్ ఉంది. కర్నాటకలో వ్యాట్ 0 శాతం ఉన్నా రు.74లుంది, కర్నాటకలో 0 శాతం ఉన్నా రు.80లుంది అదేవిధంగా తమిళనాడులో 0 శాతం ఉన్నా రు.75లుంది. ఆయా రాష్ట్రాలలో హోల్‌సేల్‌గా ధరలు మన రాష్ట్రంలో కంటే ఎక్కువగా ఉన్నాయి. మన రాష్ట్రంలో నాలుగు శాతం వ్యాట్ కడుతున్నాము. వ్యాట్ అంత ఇంపార్టెంట్ కాదు. ఈ రోజు సెంట్రల్ గవర్నమెంట్ వారు వ్యాట్ కట్టని రాష్ట్రాలకు వారికి రెవిన్యూ ఇవ్వడం లేదు. మన రాష్ట్రానికి రెవిన్యూ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి. మహేందర్ రెడ్డిః మంత్రిగారు సమాధానం కరెక్ట్‌గా చెప్పలేదు. ఇతర రాష్ట్రాలలో వ్యాట్ లేదు. ఒకటి అడిగితే ఒకటి చెబుతున్నారు. వ్యాట్‌ను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః వ్యాట్ వల్ల ధర పెరగలేదని చెప్పాను. 1957 నుండి సేల్స్‌ట్యాక్స్ నాలుగుశాతం ఉంది. అది ఇప్పుడు వ్యాట్ అయింది. మిగతా రాష్ట్రాలలో కమర్షియల్ ట్యాక్స్ లేనందున వ్యాట్ పెట్టలేదు. ఒక సంవత్సరం మినహాయింపు ఇచ్చారు. కాని మరల వారు దానిని పొడిగించుకోవడం జరిగింది. దానివల్ల ఉపయోగం లేదు. పన్ను లేని రాష్ట్రాలలో ధరలు అధికంగా ఉన్నాయి. ఇందాక మీకు పూర్తి గా లెక్కలతో సహా చెప్పాను. అక్రమ నిల్వలు చేసే వారి మీద దాడులు జరుగుతున్నాయి. అక్రమ నిల్వల వల్ల ధరలు పెరుగుతున్నాయి. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని అక్రమ నిల్వల మీదల దాడులు నిర్వహించడం జరుగుతుంది.

MR. SPEAKER : Q.No.190 and Q.No.22 have been postponed at the request of the Member.

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు(తుంగతుర్తి)ః మీరు చెప్పినా మాకు మైకు వచ్చే పరిస్థితి లేదు. అది మా దురదృష్టం . మంత్రిగారి సమాధానంలో భారతదేశంలో ఎక్కడా లేని తక్కువ ధరకు అమ్మిపిస్తున్నామని చెబుతున్నారు. కందిపప్పు రు.100లు అయిందంటే కందిపప్పు ధర తగ్గించేది లేదంటున్నారు. అంటే నాలుగు శాతం వ్యాట్ మినహాయింపు కూడా ఇవ్వనంటున్నారు. రాష్ట్ర ప్రజలు ఎంత దురదృష్ట వంతులో అర్థమవుతుంది. రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వానికి ఓటు వేసిన పాపానికి కనీసం పప్పుచారు కూడా తినే పరిస్థితి లేదు. పేదవాడికి చికెన్, మటన్ తినే అవకాశం ఎలాగూ లేదు. ఈ ప్రభుత్వంలో కనీసం పప్పు తినే అవకాశం కూడా లేదు. వ్యాట్ తొలగించమంటే కూడా ప్రభుత్వం నుండి స్పందన లేదు. ముఖ్యమంత్రిగారు నాలుగు నెలల తరువాత తగ్గిస్తామని అంటున్నారు. పంటలు లేక కరువు వచ్చింది. పప్పుధాన్యాలు పండే అవకాశం లేదు. ప్రభుత్వం కందిపప్పు పండినప్పుడు దానిని నిల్వ చేయలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇదొక నిదర్శనము. వ్యాట్‌ను తొలగించనందుకు మేము నిరసన తెలుపుతున్నాము.

(అంతరాయం)

పేదవాళ్ల మాట వినరు. గుజరాత్‌లో, కర్నాటకలో, మధ్యప్రదేశ్‌లో, మహారాష్ట్రలో తమిళనాడులో, ఉత్తరాంచల్‌లో పశ్చిమ బెంగాల్‌లో వ్యాట్ లేదు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. హరిజన, గిరిజన విషయాల గురించి మాట్లాడుతారు. ఈ వ్యాట్ తొలగించమని చెప్పండి. మేము దీనికి నిరసన తెలియచేస్తున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి(అంబర్‌పేట)ః ఈ రోజు నిత్యావసర వస్తువుల ధరలు, పప్పుధాన్యాల ధరలు పెరిగి ప్రజలు చాలా బాధపడుతున్నారు. ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే పేలాలు ఏరుకుని తిన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు స్పందించి వ్యాట్ తీసివేస్తే బాగుంటుంది. నాలుగు శాతం వ్యాట్ తగ్గించనందుకు నిరసన తెలియచేస్తున్నాము.

శ్రీ టి .హరీష్ రావుః ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మన రాష్ట్రంలో పప్పు ధాన్యాల మీద రు.400 కోట్లు వ్యాట్ వేస్తున్నారు. మన పక్క రాష్ట్రాలలో వ్యాట్ లేదు. మన ప్రభుత్వం కూడా వ్యాట్‌ను మినహాయించాలని, మేము చేసిన సూచనలను తిరస్కరించినందుకు మా తీవ్రమైన నిరసన తెలియ చేస్తూ కూర్చుంటున్నాము.

శ్రీ బి. సత్యానందరావు(కొత్తకోట)ః అధిక ధరల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆహారధాన్యాల మీద నాలుగు శాతం ట్యాక్సేషన్ తగ్గించి పేద ప్రజానీకానికి వెసులుబాటు కల్పించాలని కోరినా ప్రభుత్వం స్పందించనందుకు నిరసనగా మా ప్రజారాజ్యం పార్టీ తరపున తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కూర్చుంటున్నాము.

శ్రీ జి.మల్లేష్(బెల్లంపల్లి)ః సర్ ధరలు పెరిగిన విషయం తమకు తెలుసు. వ్యాట్‌ను తగ్గించమని కోరాము. ఇంతకుముందు చర్చ జరిగినప్పుడు కూడా ఈ విషయమై చెప్పాము. అప్పుడు నిరాకరించింది. ఇప్పుడు కూడా నిరాకరించింది. అందుకు మేము ప్రొటెస్ట్ తెలుపుతూ కూర్చుంటున్నాము.

ఉ 10.00

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగుడా)ః సర్, ప్రభుత్వం ఆలోచిస్తే ఇది చిన్న సమస్య. కానీ ఇది తగ్గించడం వల్ల చాలా మంది ప్రజలకు ఉపయోగకరంగా వుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు పప్పు దినుసులు సెప్టెంబరులో దిగుబడి అవుతాయని చెప్పి అన్నారు. అసలు పంటలే లేవు, అందుకని దిగుబడి అయ్యే పరిస్థితి లేదు. ఇప్పుడైనా ప్రభుత్వం ఆలోచించి ఈ వ్యాట్ 4 శాతంను తగ్గించాలని కోరుతున్నాను. తగ్గించనందుకు మేము నిరశన తెలుపుతూ కూర్చుంటున్నాము.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, నాకు సమాధానం చెప్పే దానికి అవకాశం ఇవ్వండి. వ్యాట్ అమలుకు ముందు జనరల్ సేల్స్‌ట్యాక్స్ యాక్ట్ అమలవుతున్న సమయంలో ఫుడ్‌గ్రెయిన్స్ అండ్ పల్సెస్‌పై పన్ను నాలుగు శాతం వుంది. ఇది 1957 నుండి మన రాష్ట్రంలో అమలవుతున్నది. ఇతర రాష్ట్రాలలో ఈ పన్ను అమలవుతున్న చరిత్ర లేదు. ఫుడ్‌గ్రెయిన్స్ అండ్ పల్సెస్‌పై 4 శాతం వ్యాట్‌ను విధించడం పెద్దగా పట్టించుకోవలసిన విషయం ఏమీ కాదు. ఈ పన్ను వల్లనే ....

( అంతరాయం )

అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి.

( అంతరాయం )

MR. SPEAKER : You are protesting on the Government's view. కావలసిన రిప్లయ్ రాలేదు కాబట్టి మీరు ప్రొటెస్ట్ చేశారు. Please sit down.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : రెండో వాక్యం చెప్పేది వినండి. సెకండ్ సెంటెన్స్ వినాలి కదా. ఇతర రాష్ట్రాలలో ఈ పన్ను విధింపు అమలవుతున్న చరిత్ర లేదు. ఫుడ్ గ్రెయిన్స్‌పై పన్ను వెయ్యడం వల్లనే ఇప్పటికిప్పుడే ధరలు పెరిగాయనడం సమంజసం కాదు. ఉదాహరణకు గత సంవత్సరం కందిపప్పు ధరలో పన్ను వాటా 1.31 వుంటే ఈ సంవత్సరం కంది పప్పు ధర 92 రూపాయలు వుండగా ఇందులో రూ 3.54 పైసలు పన్ను వాటాగా పెరిగింది. ఈ బ్యాక్‌గ్రౌండ్ ఏమిటో చెప్పేది వినాలి కదా.

( అంతరాయం )

చెప్పేది వినాలి, చెప్పేది వినాలి కదా.

( అంతరాయం )

అదే విధంగా క్వొశ్చన్ వేస్తారు, చెప్పింది వినాలి కదా, వినరు. క్వొశ్చన్ వేసినప్పుడు వినే ఓపిక వుండాలి, వినే ఓపిక లేనప్పుడు క్వొశ్చన్ వేయకూడదు. అదే విధంగా పెరిగిన ధరలలో పన్ను వాటాగా రూ 2.23 పైసలు మాత్రమే పెరిగింది. ఈ కృత్రిమ కొరత, ఉత్పత్తి క్షీణత, మార్కెట్ శక్తుల వలన ధరలు పెరగలేదు 57.8 మటుకే వుంది. ధరలు పెరగవలసిన సందర్భంలో వ్యాట్ వలన ధరలలో పెరుగుదల నామమాత్రంగా వున్న విషయం స్పష్టమవుతుంది. ధరల పెరుగుదలకు, వ్యాట్‌కు సంబంధం లేదు. పన్నులు తగ్గించినప్పటికీ ధరలు పెరగవచ్చు. వ్యాట్ అమలు సమయంలో 6,546 వస్తువులపై పన్ను రేట్లు తగ్గించాము. 1328 వస్తువులపై పన్ను రేట్లు యధావిధిగా వుంచాము. నిత్యావసర వస్తువులైన బియ్యం, మందులు, గోధుమ పిండి, వనస్పతి, నెయ్యి, మసాలా దినుసులు, మైదా, సుజి, మస్టర్డ్ ఆయిల్ వంటి వస్తువులపై పన్ను విధింపులలో ఎటువంటి మార్పు లేనప్పటికీ వీటి ధరలు పెరిగాయి. ఫుడ్ గ్రెయిన్స్ అండ్ పల్సెస్‌పై పన్నులు మినహాయించిన రాష్ట్రాలలోనూ వీటి ధరలు ఇంతకన్నా ఎక్కువ పెరిగాయి.

( అంతరాయం )

2004-2005కు ముందు ఫాస్ట్ మువింగ్ కన్స్యూమర్ గూడ్స్‌పై పన్ను 20 శాతం వుండగా, ప్రస్తుతం పన్ను రేటు 12.5 శాతం అంటే 7.5 శాతం తగ్గించాము. సిమెంటుపై పన్ను రేటును 16 శాతం నుండి 12.5 శాతంనకు తగ్గించాము, అంటే ఇది 3.5 శాతం తగ్గించడం జరిగింది. ఇతర రాష్ట్రాలు యూనిఫామ్ రేట్లు ఉల్లంఘించాయి. దాని వల్ల కేంద్ర పరిహారాన్ని నష్టపోవలసి వచ్చింది. అదే విధంగా ఇదివరకు చెప్పిన పన్నులేని రాష్ట్రాలలో ధరలు అధికంగా వున్నాయి. అక్రమ నిల్వలు చేసే వారి మీద దాడులు పెరుగుతున్నాయి. అక్రమ నిల్వల వల్ల ధరలు పెరుగుతాయి. 400 కోట్లు అనేది సమంజసం కాదు. అది 121 కోట్లు మాత్రమే.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ పరిధిలో నిత్యావసర వస్తువులైన బియ్యం, మందులు .......

( అంతరాయం )

ఓపిక లేదా మీకు. జనం చూస్తున్నారు, జనం చూస్తున్నారు అని అనేవారు ఇదివరకు. వినే ఓపిక లేదా? ప్రశ్న వేస్తారు, కొంచెం ఓపిక వుండాలి కదా, సహనంతో వినాలి కదా, అంతమటుకు ఓపిక లేకపోతే ఎట్లా? ప్రశ్న వేస్తారు, మళ్లీ సమాధానం వినరు.

( అంతరాయం )

రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ పరిధిలో నిత్యావసరాలైన బియ్యం, మందులు, గోధుమ పిండి, నెయ్యి, మసాలా దినుసులు, సుజి, మైదా, మస్టర్డ్ ఆయిల్‌లాంటి వస్తువులపై పన్ను విధింపులో ఎటువంటి మార్పు చేయనప్పటికీ వీటి ధరలు పెరిగాయి. ఫుడ్ గ్రెయిన్స్ అండ్ పల్సెస్‌పై పన్నులు మినహాయించిన రాష్ట్రాలలో వీటి ధరలు పెరిగాయి. 2004-05కు ముందు ఫాస్ట్ మువింగ్ కన్స్యూమర్ గూడ్స్‌పై పన్ను 20 శాతం వుండగా ప్రస్తుతం రేటు 12.5 శాతంగా వుంది. అంటే 7.5 శాతంకు తగ్గించాము. సిమెంటుపై పన్ను రేటును 16 శాతం నుండి 12.5 శాతంకు తగ్గించాము. అంటే ఇది 3.5 శాతంకు తగ్గించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

( అంతరాయం )

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అదే విధంగా మందులు. వాళ్లు అన్నీ కావాలని అన్నారు. సింపుల్‌గా సమాధానం చెప్పడం వాళ్లకు ఇష్టం లేదు, అందుకే ఎలాబరేట్‌గా చెప్పదలచుకున్నాను, అది వినాలి కదా. మందులు, ఔషధాలపై 10 శాతం నుండి 4 శాతంనకు తగ్గించినప్పటికీ వాటి ధరలు ఆ మాదిరిగా తగ్గలేదు. అంటే 6 శాతం తగ్గించాము. వ్యవసాయ ఉత్పత్తులైన వరి, బియ్యం, పప్పు దినుసులు, చింతపండు మరియు బెల్లంలపై 2004-05 ముందు నుండీ పన్ను విధిస్తుండగా వ్యాట్ పరిధిలో ఈ వస్తువులపై విధిస్తున్న పన్ను రేట్లలో పెరుగుదల లేదు. చింతపండు మరియు బెల్లంలపై పన్నును వ్యాట్‌లో మినహాయించినప్పటికీ వీటి ధరలు పెరిగాయి. వ్యాట్ వల్ల వస్తువుల ధరలు పెరగలేదు.

MR. SPEAKER : That is enough.

(INTERRUPTIONS)

you have protested on the subject. Now please take your seat.

(INTERRUPTIONS)

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, పన్ను మొత్తం తీసివేయడానికి కూడా ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి అభ్యంతరం లేదు. అదే సమయంలో ప్రతిపక్షాలను చెప్పమని చెప్పండి. ఈ పన్ను తీసివేయడం వల్ల వీకర్ సెక్షన్స్‌కు ఇచ్చే స్కాలర్‌షిప్స్‌ను రద్దు చెయ్యమంటారా? హాస్టళ్లను మూసివేయమంటారా? ఏదైనా కాలేజీలను, హాస్పిటల్స్‌ను మూసివేయమంటారా? మంత్రి ఇంత క్లియర్‌గా చెప్పడం జరిగింది. చాలా క్లియర్‌గా

చెప్పడం జరిగింది. దానికి సంబంధించిన సమస్యలు దానికి వుంటాయి. పన్ను లేని రాష్ట్రాలలో కూడా ఇంత కంటే ఎక్కువ ధరలు వున్నాయి. ఉదాహరణకు కర్నాటకనే తీసుకుందాము.

( అంతరాయం )

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : లేదు

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : ఉదాహరణకు కర్నాటకలో ధరలు కందిపప్పు ధరలు గానీ, మిగిలిన పప్పు దినుసుల ధరలు ఇంతకంటే ఎక్కువగా వున్నాయి. ఇక్కడికంటే ఎక్కువగా ఉత్పత్తి వుంది, పన్ను లేదు అయినా ధరలు ఎక్కువగా వున్నాయి అక్కడ. ఉత్పత్తి ఇక్కడ తక్కువగా వున్నా, పన్నులు వున్నా ఇక్కడ హోర్డింగ్, బ్లాక్ మార్కెటింగ్ పైనా బాగా ఎఫెక్టివ్‌గా చర్యలు తీసుకుంటున్నాము కాబట్టి అక్కడి కంటే ఇక్కడ ధరలు తక్కువగా వున్నాయి.

(అంతరాయం )

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : తప్పు సార్ ఇది.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : తప్పు అని ఆయనంటే తప్పు కాదు సార్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ప్రతి వారం వచ్చే ధరల పట్టికలు వుంటాయి. ప్రతి రోజూ వచ్చే ధరల పట్టికలు వుంటాయి. మీరు వాటిని చూసి మాట్లాడితే సరి కానీ, ఈ రన్నింగ్ కామెంటరీలలో నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. గవర్నమెంటు ఏదైనా చెప్పిందంటే అది అథెంటికేటెడ్ ఇన్‌ఫర్‌మేషన్ వుంటుంది. మీ పక్కన వున్నాయన్ని అడగండి. ఆయన తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నారు కదా. ఆయన చెప్పినప్పుడు ఎప్పుడైనా ఇట్లాగ తప్పులు వున్నాయా? ఎట్లా సార్ ఇట్లా మాట్లాడితే?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ప్రైస్ రెయిజ్ పైన డిస్కషన్ వుంది.

(అంతరాయం )

ఉ.10.10

(అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : కర్నాటకలో పన్ను లేదు. కాని అక్కడ కేజీ కందిపప్పు ధర 74 రూపాయలుంది. ఆంధ్రప్రదేశ్‌లో హోల్‌సేల్ ప్రైస్‌లో కేజీ కందిపప్పు ధర 70 రూపాయలుంది. మహారాష్ట్రలో పంట బాగా పండుతుంది. అక్కడ హోల్‌సేల్ ధరలో కేజీ కందిపప్పు ధర 80 రూపాయలుంది. అధ్యక్షా, ఈ గవర్నమెంట్ చాలా ఎఫెక్టివ్‌గా హోర్డింగ్స్‌ని, బ్లాక్‌మార్కెటింగ్‌ని ఆపగలిగింది కాబట్టి మిగిలిన రాష్ట్రాల కంటే ప్రతి దానిపై ధర తక్కువగానే ఉంది. రైస్, పప్పుదినుసులలో ఆ విధంగా తేడా ఉంది. ఉన్న పన్నులను తీసివేయడానికి మేము ఏమైనా కొత్తగా పన్నులు వేసామా? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇంకా ఎక్కువ పన్నులున్నాయి. మేము అధికారంలోకి వచ్చాకా పన్నులు తగ్గించాము. ధరలు యూనిఫార్మ్‌గా ప్రతిచోటా పెరిగాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే రోజుకు ధరలు ఏ విధంగా ఉన్నాయి, వాళ్లు దిగిపోయే నాటికి ధరలు ఏ విధంగా ఉన్నాయి? ఆ విధంగా చూసుకుంటే స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ధరలు ఏ

విధంగా ఉన్నాయి, ఇప్పుడు ఏ విధంగా ఉన్నాయి? ధరల పెరుగుదల రెగ్యులర్‌గా జరుగుతుంటుంది. ఈ పన్ను వల్ల పెద్ద తేడా ఉండదు? అల్టిమేట్‌గా రాష్ట్రప్రభుత్వానికి ఆదాయం రావాలి కాబట్టి, ఆదాయం కోసం పన్నులు వేస్తారు. ఎక్కడ పన్నులు వేస్తే రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ఉత్పత్తులకు ఇబ్బంది అవుతుందనేది ఆలోచించి, రాష్ట్రంలో ఏవైతే ప్రొడ్యూస్ చేస్తున్నామో, ఆ ప్రొడక్షన్‌కి ఇబ్బంది లేకుండా, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా రేషనల్‌గా ఆలోచించి పన్నులు వేయడం జరుగుతోంది. మంత్రి గారి ఇష్టంతో రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో పన్నులు వేయలేదు. ప్రభుత్వం చేయవలసిన సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వాన్ని నడపడానికి అవసరమైన మేరకు, ఆదాయవనరులను ఏర్పరచుకోవడానికి అవసరమైనంతవరకూ పన్నులను వసూలు చేస్తున్నాము. ఆ పన్నులు వసూలు చేసే విషయంలో మానవతా దృక్పథంతో ఆలోచించి చేస్తున్నాము. ఎక్కడైతే పన్నులు వేయాలో అక్కడే వస్తున్నాము. దాని గురించి మాట్లాడాలంటే చాలా ఉంది. అనవసరంగా మాట్లాడి రెచ్చగొట్టవద్దని మనవి చేస్తున్నాను. ఆ విధంగా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన కరెంట్ ఛార్జీల గురించి కూడా మాట్లాడవలసి వస్తుంది. అనవసరమైన మాటలు ఎందుకు?

MR. SPEAKER: We will go to the next question.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మాకు ఇష్టం ఉండి పన్నులు వేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆదాయం బాగుంటే మొత్తానికే సేల్స్ ట్యాక్స్‌ని తీసి వేసే వాళ్లము. ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టాలని మా ఉద్దేశ్యం కాదు. కొత్త పన్నులు ఎక్కడైనా వేశామా? గడచిన అయిదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా పన్నులు పెంచలేదు. ఆర్.టి.సికి పన్నులు వేయలేదు. సేల్స్‌ట్యాక్స్‌కి కూడా అంతే. ఎలక్ట్రిసిటీకి సంబంధించి ఎక్కడా పన్నులు వేయలేదు. వీలైనంతవరకూ ప్రజలకు మేలు చేసే పద్ధతిని ఆలోచిస్తున్నాము.

## ఈవ్ టీజింగ్‌ను అరికట్టుట

ప్రశ్న నెం. 53 (105)

సర్వశ్రీ భూమాశోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ), గాలి ముద్దుకృష్ణమ నాయుడు(నగరి), పల్లె రఘునాథరెడ్డి, సుమన్ రాథోడ్(ఖానాపూర్), కె. సూర్య నాగ సన్యాసి రాజు(చోడవరం), డి. అనసూయ(ములుగు), డి. వెంకట బాలవర్ధన రావు(గన్నవరం) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చాలా మంది విద్యార్థినులు వేధింపులకు గురి కావడం వల్ల తమ ప్రాణాలను కోల్పోతున్నారన్న విషయం వాస్తవమేనా,

ఆ. ప్రస్తుతమున్న చట్టాల క్రింద స్త్రీలు వేధింపులకు గురికావడాన్ని నివారించడానికి తీసుకుంటున్న కఠిన చర్యల వివరాలేమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్‌బాబు):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అధ్యక్షా, మీరు నిత్యం పేపర్లలో చూడండి. ఈవ్‌టీజింగ్‌ని అంతమొందించాము, ర్యాగింగ్ లేదు, ర్యాగింగ్‌ని నిషేధించామని ప్రభుత్వం స్టేట్‌మెంట్స్ ఇస్తుంది. కాలేజీలలో ఈవ్‌టీజింగ్ జరుగుతుంది, యాసిడ్ దాడులు విపరీతంగా ఉన్నాయి. మహిళల మీద, మహిళా విద్యార్థుల మీద ప్రేమ దాడులు జరుగుతున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల ఇవి జరుగుతున్నాయి. వరంగల్‌లో ఒక అమ్మాయిని చంపేస్తే, విద్యార్థులను ★★ చేశామని ముఖ్యమంత్రి గారు గొప్పగా చెప్పుకున్నారు. అటువంటి దాడులు విపరీతంగా పెరిగిపోయాయి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ముద్దుకృష్ణమనాయుడు గారు ఏదంటే అది మాట్లాడుతున్నారు. ఇతి పద్ధతి కాదు. ★★ చేశామని నేను చెప్పానా? ఎవరండీ చెప్పింది? ఏం మాట్లాడుతున్నారు?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

నోటికి ఏది వస్తే అది మాట్లాడతారా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Please take your seats. Let your Leader start at least. Please take your seats.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: సార్ చూడమనండి. మేము ఏమి అబద్ధం చెప్పడం లేదు. దీంట్లో మాకు వచ్చే లాభం ఏమీ లేదు. వరంగల్ జిల్లాలో ఎవరైతే ఈవ్ టీజింగ్ చేశారో వారిని ★★ చేయమని మీరు (ముఖ్యమంత్రి) సమర్థించారు. మీరు (ముఖ్యమంత్రి) సమర్థించిన మాట వాస్తవమా కాదా? ★★ జరిగిన మాట వాస్తవమా కాదా? దానిని★★ మాట వాస్తవమా కదా? ఈ రాష్ట్రంలో జరిగింది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడిన మాటలకు, నాకు ఏ విధమైన సంబంధం లేదు. ముద్దుకృష్ణమ నాయుడు గారు, ప్రభుత్వం కావాలని ★★ చేసింది, దానిని ముఖ్యమంత్రి సమర్థించారని మాట్లాడుతున్నారండీ. I totally condemn this. Nothing happened like that. ప్రభుత్వం కాని, ప్రభుత్వాధికారులు కానీ కావాలని ★★ చేయలేదు. ఆ విధంగా జరగలేదు. ఒక ముద్దాయి చట్టాన్ని తప్పించుకొని పోవడమో లేక దాడి చేయడమో లాంటివి చేస్తే, తప్పనిసరి పరిస్థితులలో.. తనేదో, నాకు సరిగ్గా గుర్తు లేదు అని అంటున్నారు. ఉన్నట్టుండి చెప్పమంటే నేను ఎట్లా చెబుతాను? అవతల వారు దౌర్జన్యం చేస్తే, ఆ దౌర్జన్యాన్ని ఎదుర్కోవడం కోసం పోలీసు వాళ్లు రిటాలియేట్ చేస్తే మనిషి చనిపోయాడు తప్ప మనుషులను ★★ చేసే పద్ధతి మా ప్రభుత్వానికి, మా ప్రభుత్వ అధికారులకు లేదండీ. ఒక వేళ ఏదైనా జరిగితే చర్యలు తీసుకుంటాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: No. No. That will no go into the records. The record stands corrected. Please sit down. The record stands corrected after the Hon'ble Chief Minister made a Statement.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: నేను ఏమైనా పొరపాటుగా మాట్లాడానా? వరంగల్‌లో జరిగిన ఇన్సిడెంట్ గురించి చెప్పాను. ముఖ్యమంత్రి గారికి గుర్తు ఉండకపోవచ్చు. వారిని గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. జరిగిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు .....

(ట్రెజరీ బెంచెస్ నుండిఏ అంతరాయం)

MR. SPEAKER: Muddu Krishnama Naidu garu one minute. Wait for a minute. Please sit down. ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడండి. The record stands corrected. మీరు మాట్లాడిన దానికి సి.యం గారు ఎటువంటి సంబంధం లేదని స్పష్టంగా సమాధానమిచ్చారు. The record stands corrected .

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: సార్, నేను తప్పు అనలేదు. వరంగల్‌లో జరిగిన ఇన్సిడెంట్‌ని ముఖ్యమంత్రి గారు మరచిపోయి ఉండొచ్చు. దానిని క్షుణ్ణంగా చూడమని చెప్పండి. ★★ చేసిన మాట, పేపర్‌లో వచ్చిన మాట, ఆ రోజు మినిస్టర్ వచ్చిన మాట వాస్తవమా కాదా? ★★ కాకపోతే మీరు పోలీసుల మీద చర్యలు తీసుకుంటారా? మీరు ★★ కాదంటున్నారు ఓ.కె. ★★ కానప్పుడు పోలీసులు ఇద్దరిని చంపినప్పుడు వారి మీద చర్య తీసుకున్నారా? దాని మీద చర్య లేదు. అంటే, ★★ జరిగిందని ప్రభుత్వం ఒప్పుకున్నట్లే కదా!

ఉ.10.20

MR.SPEAKER : Get on to the question.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, మొన్న కూడా కాకతీయ విశ్వవిద్యాలయంలో ఒక విద్యార్థిని ర్యాగింగ్‌కు భయపడి కర్ణాటకలోని కాలేజీలో చేరింది. ర్యాగింగ్ సంఘటనలు జరుగుతున్నాయి. యాసిడ్ దాడులు, మహిళల హత్యలు ఇంకా జరుగుతున్నాయి. విద్యార్థినుల గొంతులు కోస్తున్నారు. అన్ని సంఘటనలు జరిగినా కూడా ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడంలేదు. ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నది. ఇటువంటి సంఘటనల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని మేం కోరుతున్నాం . రాష్ట్రంలో జరుగుతున్న ఇటువంటి సంఘటనలపై ఏమి చర్య తీసుకుంటున్నారో తెలుసుకోవడానికి సభా సంఘాన్ని వేయండి. సభా సంఘాన్ని నియమించినచో క్షుణ్ణంగా పరిశీలించడానికి వీలుంటుంది. వరంగల్లులో యాసిడ్ దాడి నిందితులది ★★ అవునా, కాదా, పోలీసులు ★★ చేశారా, లేదా అనేది కూడా తేల్చండి. అందుకోసం తప్పకుండా సభా సంఘాన్ని నియమించాలని మరోసారి కోరుతున్నాను. ఇప్పటివరకు తీసుకున్న చర్యలను కూడా చెప్పాలని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI D.SREEDHAR BABU : First of all the House has to condemn the sweeping remarks which has been made by our senior Legislator. We are sorry to state…... విద్యార్థుల విషయం వచ్చినపుడు ప్రజాప్రతినిధులమైన మనం సభలో చాలా బాధ్యతాయుతంగా మాట్లాడవలసిన అవసరముంది. అవన్నీ మరచిపోయి విద్యార్థినీ విద్యార్థులు గాలికిపోయే మాటలు మాట్లాడితే ఎట్లా?

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయంలో చాలా స్పష్టంగా చెప్పారు. ఈరోజు నేను కూడా మరొకసారి చెబుతున్నాను. యాసిడ్ దాడుల విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

(అంతరాయం)

MR.SPEAKER : This is very important issue . We should not politicise the issue. Let us concentrate on the issue and try to get the solution to it.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు : ప్రజలు చూస్తున్నారు.

SRI D.SRIDHAR BABU : I am not commenting on any person. The issue pertains to some students. విద్యార్థుల విషయంలో మొన్న హోంమంత్రిగారు కూడా ఈ సభలో ప్రకటన చేశారు. చెప్పారు. మహిళలు, విద్యార్థినులపై యాసిడ్ దాడుల విషయంలో మేం ఒక అడ్వైజరీ బోర్డును వేసి కఠినమైన చర్యలు తీసుకోవడానికి అవసరమైన చట్ట సవరణ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. వారం రోజుల క్రితం హోంమంత్రి గారు ఈ సభలో ఒక ప్రకటన చేశారు. వారు మాట్లాడుతూ దాడులు జరుగుతున్నాయని, చర్యలు తీసుకోవడం లేదని చెబుతున్నారు. విద్యార్థినుల వేధింపుల విషయంలో యూజీసీ నియమించిన రాఘవన్ కమిటీ సిఫార్సులను అమలుచేయమని సుప్రీం కోర్టు కూడా చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా ప్రయత్నాలు చేస్తున్నది. దయచేసి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. నేను ఎవరినీ విమర్శించాలని చెప్పడంలేదు. మా ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో చర్యలు తీసుకుంటున్నదని చెబుతున్నాను. ఈరోజు క్వశ్చన్ ఏమో We have discussed with all the Stake holders of the society. ర్యాగింగ్ విషయంలో యాసిడ్ దాడుల విషయంలో మీ సలహాలను, సూచనలను అందించాల్సిందిగా కోరుతున్నాను. ఈ మధ్యనే విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల కాన్ఫరెన్స్‌లోని చర్చనీయాంశాలలో మొదటి అంశంగా గౌరవ ముఖ్యమంత్రిగారు పరిపాలన గురించి కాకుండా, నిధుల గురించి కాకుండా ర్యాగింగ్, యాసిడ్ దాడుల విషయాన్ని చేపట్టి ర్యాగింగ్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ర్యాగింగ్ అనే సోషల్ ఈవిల్‌ను చాలా సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశంలో ప్రధానంగా చెప్పారు. ప్రభుత్వం ఈ విషయం పట్ల ఎంత సీరియస్‌గా ఉందో తెలుసుకోవడానికి ఇదొక ఉదాహరణ. విశ్వవిద్యాలయాలు, విశ్వవిద్యాలయ కళాశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ విషయాలకు వచ్చేసరికి, ఆయా విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగే సంఘటనలు, సమస్యలపై పరిష్కరించడానికి, విద్యార్థుల పట్ల చర్యలు తీసుకోవడానికి కొన్ని పరిష్కార విధానాలున్నాయి. విశ్వవిద్యాలయం ఆవరణ దాటిన తర్వాత అనగా బస్ స్టాపుల్లో గానీ, ఇతర ప్రాంతాల్లో జరిగే ర్యాగింగ్, ఈవీ టీజింగ్ సంఘటనలపై ఏ విధమైన చర్యలు తీసుకోవాలో, ఏవిధంగా నివారించాలో it is only about law and order. దానితోబాటు ప్రభుత్వ బాధ్యత కూడా ఉంది. పోలీసు అధికారులకు కూడా తగు జాగ్రత్తలు తీసుకోమని ప్రభుత్వం ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కూడా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌ను నిరోధించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా ఆదేశాలివ్వడం జరిగింది. ఈ విషయాల పట్ల ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసే మార్గదర్శక సూత్రాలను తప్పకుండా అమలుచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కూడా విశ్వవిద్యాలయాలకు సందేశం పంపడం జరిగింది. మీడియా కూడా ఈ విషయంలో ప్రభుత్వానికి చాలా సహకరిస్తుంది. ఈ మధ్య హిందూ దినపత్రికవారు ర్యాగింగ్‌పై ఒక ప్రత్యేక సెమినార్‌ను ఏర్పాటుచేశారు. గతంలో యూజీసీ నియమించిన రాఘవన్ కమిటీ సిఫార్సులను అమలుచేయమని సుప్రీంకోర్టు కూడా స్పష్టంగా ఆదేశించింది. మేం కూడా రాఘవన్ కమిటీ సిఫార్సులను అమలుచేయాలని ఆదేశించడం జరిగింది. హిందూ పత్రిక నిర్వహించిన సెమినార్‌కు రాఘవన్ గారు కూడా వచ్చారు, విద్యాశాఖ ఉన్నతాధికారులు కూడా

ఆ సెమినార్‌కు వెళ్లి, ర్యాగింగ్ విషయంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఆ విధంగా కార్యక్రమాలు జరిపి ర్యాగింగ్ నిరోధానికి విద్యార్థులలో అవగాహన కల్పిస్తున్నాం. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ర్యాగింగ్ నిరోధానికి చర్యలు తీసుకోవడం జరిగింది. చట్ట రీత్యా ఏయే సెక్షన్లు అప్లై అవుతాయో, ర్యాగింగ్‌కు పాల్పడేవారిపైన ఏ ఏ చర్యలు తీసుకొంటారో తెలియజేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . యాసిడ్ దాడుల విషయంలో చాలా సీరియస్‌గా చర్యలు తీసుకోని నిరోధించాలని, చట్ట సవరణకు చర్యలు చేపట్టమని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. I will reiterate my point, our Government is serious in averting the crime involving the students. We are firm and we are committed. ఈ మధ్యన శ్రీ వెంకటేశ్వర విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాయాలలో జరిగిన సంఘటనల గురించి వివరణ కోరడం జరిగింది. We asked the Vice-chancellors. We have asked the concerned warden. We have asked the concerned Professor over there. ఈ విధమైన చర్యలు తీసుకోవడానికి, ఈ సోషల్ ఈవిల్‌ను పారద్రోలడానికి ఇంకేమైనా మంచి సూచనలు ఇస్తే, పూర్తి స్థాయిలో నియంత్రించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## కృష్ణా డెల్టా ఆధునీకరణ

ప్రశ్న నెం.106(448)

సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం), అంబటి బ్రాహ్మణయ్య(అవనిగడ్డ), చిన్నం రామకోటయ్య(నూజివీడు), టి.ప్రభాకరరావు(నందిగామ), డి.వెంకట బాలవర్ధనరావు – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్ర ప్రభుత్వం, కృష్ణా జిల్లా డెల్టా ప్రాంతంలోని కాలువలు, డ్రెయిన్లను ఆధునీకరించడానికి విడుదల చేసిన నిధుల పరిమాణమెంత; వాటి నిమిత్తం ఇంతవరకు ఖర్చు చేసిన మొత్తమెంత;

ఆ) చేపట్టి పనుల వివరాలేమిటి, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) :**

అ) 2009-10 సంవత్సరంలో ఆధునికీకరణ కోసం రూ.150 కోట్ల బడ్జెట్‌ను కేటాయించడమయింది. రూ.21.68 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

ఆ) సాగునీటి రంగం కింద ప్రారంభించిన 8 పనులు అమలుజరుగుతున్నాయి. ఆధునికీకరణ పనులను 2012-13 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య : అధ్యక్షా, కృష్ణా డెల్టాకు సంబంధించి ఎంతో ముఖ్యమైన ప్రశ్న ఇది. ఇవాళ
కృష్ణా డెల్టాకు సాగునీరు అందక ఏవిధంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారో చెప్పడానికి అలవి కానటువంటి రీతిలో ఉంది. కాలువ చివరి భూములకు నీరు అందని పరిస్థితుల్లో డెల్టాలోని పంట కాలువలు, మురుగు కాల్వల మరమ్మత్తులు జరగకపోవడంవలన, డెల్టా ఆధునికీకరణ పనులు తగిన సమయంలో జరగకపోవడంవలన రైతులు నాట్లు వేయలేక దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. గత యాభై సంవత్సరాలలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితులు లేవు. ప్రస్తుతం అటువంటి పరిస్థితి కృష్ణా డెల్టాలో ఉంది. నేనడిగిన మొదటి

ప్రశ్నకు సమాధానంగా మంత్రివర్యులు 2009-10 సంవత్సరంలో ఆధునికీకరణకోసం రూ.250 కోట్లు కేటాయించడమైందని చెప్పారు. బడ్జెట్ కేటాయించడం ఒక దశ.

ఉ.10.30

కానీ విడుదల చేసిన మొత్తం ఎంత అనేది సమాధానంలో రాలేదు. ఖర్చు చేసినది రు.21.68 కోట్లు మాత్రమే. ఆ ఖర్చు చేసింది కూడా రైవస్ కాలవ మీదా? ఏలూరు కాలవ మీదా? బందరు కాలవ మీదా? కెఇవి కెనాల్ మీదా? ఏ కాలవ మీద ఖర్చు చేసారని వివరణ లేనే లేదు. కృష్ణా జిల్లాకు సంబంధించిన ప్రశ్న మేము అడిగాం. దయచేసి మంత్రివర్యులను మీ ద్వారా వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, వారడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానం ఇస్తాను. ముఖ్యంగా 50 సంవత్సరాల నుంచి కాలువల పునరుద్ధరణ బాగాలేదని, ఈ కాలువల్లో చివరి ఆయకట్టుకి నీళ్లు రావడం లేదనే అంశాన్ని వారు ప్రస్తావించడమే కాకుండా ఈ ప్రభుత్వమే గుర్తించి పెద్దయెత్తున మొదటి సారిగా కృష్ణా డెల్టా ఆధునీకరణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని దీనికి సుమారు రు.4573 కోట్లతో ఈ పథకం ప్రారంభించబడింది. దురదృష్టం ఏమిటంటే 2008 జనవరిన ఈ కార్యక్రమం మొదలు పెట్టడానికి కృష్ణా జిల్లాలో 14 ప్యాకేజీలు, అదేవిధంగా గుంటూరు జిల్లాలో 7 పాకేజీలు, డ్రైనేజీ విషయంలో కృష్ణా జిల్లాలో 11 ప్యాకేజీలు, గుంటూరు జిల్లాలో 23 ప్యాకేజీలు ఈరకంగా టెండర్లు పిలిస్తే కేవలం కృష్ణా జిల్లాలోనే రెండుసార్ల తరువాత 8 ప్యాకేజీలకు మాత్రమే టెండర్లు రావడం జరిగింది. ఒప్పందాలు ఏర్పరచుకున్నారు. మిగతా వాటన్నింటికి 2009 జనవరిలో టెండర్లు పిలిచినప్పటికీ ఇప్పటివరకూ నిర్మాణ సంస్థలు ముందుకు రాలేదు. ఇవి ముందుకు రాని సందర్భంలో మళ్లీ వెంటనే టెండర్లు పిలవాలనే నిర్ణయం తీసుకొన్నాం. దీనికి సంబంధించి గౌరవ సభ్యులు వివరాలు అడిగారు. Modernisation of prakasam barrage and head works క్రింద రు.4 కోట్ల 21 లక్షల ఖర్చయింది. Modernisation of Krishna East Bank Canal from 7.73 to 64.5 km వరకు రు.1కోటి 48 లక్షలు ఖర్చయింది. అదేవిధంగా ఏలూరు కెనాల్‌లో రు.7 కోట్ల 81 లక్షలు ఇప్పటివరకూ ఖర్చయింది. ఏలూరు కెనాల్ 48 కి.మీ. నుంచి 65 కి.మీ. వరకు రు.3 కోట్ల 76 లక్షలు, దోసపాడు ఛానెల్‌లో రు.27 లక్షలు మేరకు, గుడివాడ కెనాల్ 39 కి.మీ. వరకు రు.90 లక్షల మేరకు, బంటుమిల్లి కెనాల్ 58 కి.మీ. నుంచి 100 కి.మీ. వరకు రు.2 కోట్ల 22 లక్షలు, పోల్‌రాజ్ కెనాల్ 75 కి.మీ. నుంచి 100 కి.మీ. వరకు రు.1 కోటి 3 లక్షలు ఇప్పటి వరకు ఖర్చయ్యాయి. ఈ క్లోజర్ పీరియడ్‌లో దాదాపు 30 నుంచి 60 రోజుల కాలంలో ఈ డబ్బును ఖర్చు పెట్టడం జరిగింది.

ముఖ్యంగా ఆధునికీకరణలో భాగంగా మొదట సెక్షనింగ్ కార్యక్రమం ఉంటుంది. మూడవ సంవత్సరం, నాలుగవ సంవత్సరాల్లో స్ట్రక్చర్స్, లైనింగ్ కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. ఇదే కాకుండా O & M క్రింద కూడా ఈ సంవత్సరం రు.14 కోట్లు కేటాయించడం జరిగింది. అందులో కాలువలకు రు.3 కోట్ల 11 లక్షలు, డ్రెయిన్‌లకు రు.56 లక్షలు ఈ జూలై మాసాంతం వరకు ఖర్చు కాబడ్డాయి.

## ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణ

ప్రశ్న నెం.107(133)

సర్వశ్రీ డి.వినయ భాస్కర్(వరంగల్-వెస్ట్), కె.ఈశ్వర్(ధర్మపురి), ఎన్.ఓదేలు(చెన్నూరు), ఇ.రవీందర్‌రెడ్డి(ఎల్లారెడ్డి), తానీరు హరీష్‌రావు, కె.విద్యాసాగర్‌రావు(కోరుట), కె.తారక రామారావు(సిరిసిల్ల) – గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడం కోసం ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఖాయిలా పడిన పరిశ్రమలుగా గుర్తించిన పరిశ్రమలు ఎన్ని? అందులో పునరుద్ధరించిన పరిశ్రమలు ఎన్ని?

ఇ) తెలంగాణా ప్రాంతంలో ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి ఏదేని సమగ్ర ప్రణాళిక ఉన్నదా? అయితే, ఆ వివరాలేమిటి?

ఈ) అనేక ప్రాంతాలలో క్రొత్త పారిశ్రామిక ఎస్టేట్లు, ప్రత్యేక ఆర్థిక మండళ్లను నెలకొల్పుతున్న విషయం కూడా వాస్తవమేనా? అయితే, ప్రస్తుతమున్న ఎస్టేట్లను పరిరక్షించకుండా ఏ ప్రాతిపదికపై వాటిని నెలకొల్పడమవుతున్నది?

**భారీ పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ):**

అ) అవునండీ.

ఆ) 19 యూనిట్లను ఖాయిలాపడిన యూనిట్లుగా గుర్తించడమయింది.

ఇ) అవునండీ. రాష్ట్ర వ్యాప్త కృషిలో భాగంగా ఖాయిలాపడిన పరిశ్రమలను పునరుద్ధరించడ మవుతుంది.

ఈ) అవునండీ. గిరాకీ సామర్థ్యం, సాధ్యాసాధ్యతలపై ఆధారపడి, క్రొత్త పారిశ్రామిక పార్కులు/ ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడమవుతున్నది. ముఖ్యంగా ఎగుమతి ప్రాధాన్యత గల పరిశ్రమల కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడమవుతున్నది.

ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణ అనేది ఒక ప్రత్యేక కార్యకలాపం. దీనిని ప్రభుత్వం ఏకకాలంలో నిర్వహిస్తుంది.

శ్రీ దాస్యం వినయ భాస్కర్ : అధ్యక్షా, ఆనాటి ప్రధానమంత్రి, పెద్దలు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఈ దేశ సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈదేశంలో ఉన్న యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నో పరిశ్రమలను నెలకొల్పితే, ఈరోజు దురదృష్టవశాత్తూ ఆ పరిశ్రమలన్నీ కూడా మూతపడి అందులో పనిచేస్తున్న కార్మికులంతా వీధినపడి వారి జీవితాలన్నీ చాలా ఘోరమైన పరిస్థితిలో ఉన్నాయి. అందులో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో నిజాం ప్రభువు నెలకొల్పిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ, ఆజంజాహి మిల్స్ వంటి పెద్ద, పెద్ద పరిశ్రమలు కూడా ఈరోజు మూతపడిన దశకు... ఆ స్థలాలన్నీ అమ్ముకోవడం చాలా విచారకరం. ఇవన్నీ చూస్తే తండ్రి ఆస్తులు కొడుకులు అమ్ముకొన్న విధంగా ఆస్థుల కోసం కొట్లాట చేసుకున్న విధంగా ఈ తీరుగా వ్యవహరిస్తున్నది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం అన్నీ రంగాలలో వివక్షతకు గురవుతున్నది. పారిశ్రామికాభివృద్ధిలో కూడా వివక్షతకు గురవుతున్నది. ఈ ప్రాంతంలో ఉన్న కరీంనగర్ జిల్లాలో ఉన్న అంతర్గాం స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్, అదేకాకుండా రామగుండంలో ఉన్న ఎఫ్‌సిఐ, సిరిసిల్లలో ఉన్న స్పిన్నింగ్ మిల్లులు, ప్రాగా టూల్స్, ఆల్విన్, హెచ్‌ఎంటి, ఐడిపిఎల్, వరంగల్ జిల్లాలోని తెలంగాణా ప్రాంతానికే తలమానికమైన ఆజంజాహి మిల్స్ ఇవన్నీ ఈరోజు ఆ ఆస్థులన్నీ......

మిస్టర్ స్పీకర్ : వినయ భాస్కర్ గారూ, ప్రశ్న అడగండి.

శ్రీ దాస్యం వినయ భాస్కర్ : అదే చెబుతున్నాను అధ్యక్షా. కొన్ని వేల మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ ఆజంజాహి మిల్స్ మూతపడ్డప్పుడు అప్పటి ప్రతిపక్ష నాయకులు, ఇప్పటి గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు పాదయాత్ర పేరిట వరంగల్‌కు వచ్చి "ఈ ఆజంజాహి మిల్స్‌కు చంద్రగ్రహణం పట్టింది, మా ప్రభుత్వం రాగానే దీనికి పునరుజ్జీవం తెస్తామని" చెప్పడం జరిగింది. అదే ఆజంజాహి మిల్స్ అడ్రస్ లేకుండా ఓజోన్ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ చాలా బాధపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న అడగండి.

శ్రీ దాస్యం వినయ భాస్కర్ : రియల్ ఎస్టేట్ పేరిట అమ్మిన ధనాన్ని ఏమి చేస్తున్నారని ప్రజలు అడుగుతున్నారు? ఇదే కాకుండా వేల సిక్ ఇండస్ట్రీస్‌ఉన్నాయి. అవన్నీ రెవైవ్ చేయడానికి ప్రభుత్వ పరంగా ఏమన్నా ప్యాకేజీ ఉందా? ఈ తెలంగాణా ప్రాంతంలో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్

కోసం అన్ని వనరులు ఉన్నాయి. ఇక్కడ ఖనిజ సంపద ఉంది. మాంగనీస్ ఉంది. దీనికి బొగ్గు గని కూడా ఉంది. ఒకప్పుడు లక్ష మంది పనిచేస్తున్న సింగరేణిలో ఈరోజు 60 వేల మందికి కుదించడం జరిగింది. ఈ ప్రాంతంలో వేల మందికి ఉపాధి కల్పించిన సర్‌సిల్కు కూడా అందులో కూడా...... ఈ ప్రాంత ప్రజల ఆవేదన చెబుతున్నాను. మూడున్నర కోట్ల తెలంగాణా ప్రజల ఆవేదన మీకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీకు ప్రభుత్వం నుంచి ఏమి కావాలో స్పష్టంగా ప్రశ్న అడగండి.

శ్రీ దాస్యం వినయ భాస్కర్ : పెద్దలు మంత్రివర్యులు నూతన ఇండస్ట్రియల్ పాలసీ వచ్చిందని చెప్పారు. సెజ్ పేరిట విలువైన భూములన్నీ అన్యాక్రాంతం అయ్యాయి. సెజ్ పేరిట కేటాయించిన ఇండస్ట్రియల్ పార్కులలో ఇప్పటి వరకు ఎన్ని ఇండస్ట్రీలు స్థాపించారు? అందులో ఎన్ని వేల మందికి ఉపాధి కల్పించారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.
ఉ. 10.40

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు "చాలు, చాలు" అని అన్నారు. )

శ్రీ డి. వినయ భాస్కర్ : చాలు అనకండీ. ఇది తెలంగాణా ప్రజల ఆవేదన. మీరు అట్లా అనకండి. కొత్త వారికి అవకాశమివ్వాలని మీరే అన్నారు. మీరు (అధికార పక్ష సభ్యులవైపు చూస్తూ) చాలు, చాలు అనకండీ.

మిస్టర్ స్పీకర్ : వినయ్ భాస్కర్ గారూ... ఇక్కడ చూసి మాట్లాడండి.

శ్రీ డి. వినయ్ భాస్కర్ : అదే అధ్యక్షా.. ఈ ప్రాంత ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కోసం కూడా అధ్యక్షా.. రోడ్డు వ్యవస్థ బాగుంది. రైల్ లింకుంది, రోడ్ లింకుంది. కాబట్టి, అన్ని వనరులున్నటువంటి, అన్ని హంగులున్నటువంటి ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఇండస్ట్రియల్‌గా డెవలప్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు హెచ్ఎంటీ, ఐడీబిఎల్ ఇవన్నీ కూడా పబ్లిక్ అండర్ టేకింగ్ ఇనిస్టిట్యూషన్స్. వీటి రివైవల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసింది. అలాగే ఇప్పుడు ఈ సిక్ ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేయడానికి ఏదైనా ప్యాకేజ్ వుందా అని అడిగారు. నేను సమాధానంలోనే చెప్పాను అధ్యక్షా. ఈ సిక్ ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేయడం కోసం 2006 లో, జి.ఓ.నెం. 203 ప్రకారం ఒక కమిటీని కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధ్యక్షతన వేయడం జరిగింది. ఈ కమిటీ సిక్ ఇండస్ట్రీస్ ఏమైనా వుంటే కమీషనర్‌కు గాని, అట్లాగే స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీకి గాని ఈ రెండింటిలో ఎవరికైనాసరే అప్రోచ్ అవ్వవచ్చు. సిక్ ఇండస్ట్రీస్ రివైవల్ ప్యాకేజీ రాష్ట్రంలో వుంది. ఈ ప్యాకేజీ క్రింద interest rebate, deferment of sales tax, current charges విషయంలో గానీ, అలాగే వీటన్నింటికీ కూడా ప్రొవిజన్స్ సిక్ ఇండస్ట్రీస్‌కి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. అలాగే ఎస్ఈజడ్‌ల పేరిట ఎన్ని ఉద్యోగాలు ఈ రోజు వరకు ఇచ్చారంటే, దగ్గర దగ్గరగా ఈ రాష్ట్రంలో 68 notified SEZs వున్నాయి. వీటి క్రింద ఇప్పటివరకైతే 61 వేల

మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. ఇక ముందు ముందు కూడా దీని క్రింద ఉద్యోగావకాశాలు ఎక్కువగా వుంటాయని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే ఎస్ఈజడ్‌ల పేరిట ప్రభుత్వం రైతుల మొత్తం భూములను లాక్కుంటుందనే ఒక దురభిప్రాయం, దుష్ప్రచారం జరుగుతూ వుంది. మనకున్నటువంటి రు. 3.9 కోట్ల అగ్రికల్చరల్ ల్యాండ్‌లో ఈ రోజు వరకూ కూడా ఈ 68 ఎస్ఈజడ్‌లకు ప్రభుత్వం సేకరించినటువంటి భూమి 27,096 ఎకరాలు మాత్రమే. ఇందులో దగ్గరదగ్గరగా అసైన్డ్ ల్యాండ్, ప్రభుత్వ భూమి రెండూ కలిపి 9,394 ఎకరాలు దాకా అసైన్డ్ ల్యాండే వుంది. రిమైనింగ్ ల్యాండ్ కూడా చాలా వరకు 99 పర్సెంట్ ఇది డ్రై ల్యాండ్. అది కూడా కాకుండా ఈ రోజున ప్రభుత్వం జలయజ్ఞంలో భాగంగా లక్ష ఎకరాల కొత్త ఇరిగేటెడ్ భూమి ఇవ్వాలనే ప్రపోజల్ కూడా చేస్తూ వుంది. అది కూడా ఎస్ఈజడ్‌ల పేరిట రైతుల యొక్క భూమి తరిగిపోతూ వుంది, వ్యవసాయం చేసే రైతులకు నష్టం జరుగుతుందనే ఆర్గ్యుమెంట్ కూడా కరెక్టు కాదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, మాకు సమాధానం రాలేదు, ప్రొటెస్ట్‌కు అవకాశమివ్వండి.

MR. SPEAKER : No, No I will allow Protest Mr. T. Harish Rao garu…

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఆన్సర్‌లో క్లారిటీ లేదు. నేను సిగ్నేటరీ కాబట్టి ఒక్క అవకాశమిస్తే అడుగుతాను.

MR. SPEAKER : No, No…. Nothing else will be allowed. You are a senior member here. You should follow the rules.. Mr. T. Harish Rao garu…

శ్రీ టి. హరీష్‌రావు : సార్, మంత్రి గారిని మేము చాలా సూటిగా అడగడం జరిగింది..

MR.SPEAKER : Harish Rao garu.. If you are on a protest, I will allow.

శ్రీ టి. హరీష్‌రావు : ప్రొటెస్టే సార్.. సమాధానం సరిగ్గా లేదు కనుక, ప్రొటెస్ట్ చెబుతున్నాను సార్. తెలంగాణా ప్రాంతంలో ఖాయిలా పడ్డ పరిశ్రమల్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటని అడిగాం. అంటే ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో ఎఫ్‌సిఐ, రామగుండం ఎరువుల కర్మాగారం, అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు, సిరిసిల్ల స్పిన్నింగ్ మిల్లు, ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్లు, ఆల్విన్, రిపబ్లిక్ ఫోర్జ్, ఏపీ స్కూటర్స్, ఐడీపీఎల్, సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, నిజాం షుగర్స్, ఆజాం జాహీ మిల్స్ ఇలా ఎన్నో ఫ్యాక్టరీలు తెలంగాణా ప్రాంతంలో మూతపడ్డాగాని, కనీసం ఈ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో తెలంగాణా ప్రాంతంలో ఖాయిలా పడ్డ ఒక్క పరిశ్రమను కూడా తిరిగి తెరిపించలేకపోయారు. అదేమరి రాయలసీమ పేపర్స్ లిమిటెడ్ విషయంలో గాని, పాణ్యాం సిమెంట్స్ విషయంలో గాని, భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెజెల్స్ విషయంలో ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం వారు చొరవ చూపి వారి ప్యాకేజీ నుంచి తిరిగి తెరిపించడం జరిగింది. కానీ, తెలంగాణా ప్రాంత పరిశ్రమల విషయంలో ఏ మాత్రం చొరవ చూపక ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ వుంది. అంతేకాదు, తెలంగాణా పరిశ్రమలు మూతపడితే బాగుండు, భూములమ్ముకుందామనే విధంగా.. ఆల్విన్ భూములమ్ముకున్నారు, రిపబ్లిక్ ఫోర్జ్ భూములమ్మారు, ఏపీ స్కూటర్స్ భూములమ్మారు. ఇప్పుడు ఐడీపీఎల్ భూములమ్మేటువంటి ప్రయత్నంలో ప్రభుత్వముంది. అంతేకాదు నిజాం షుగర్స్ భూములుంటే మొత్తం

భూములమ్ముకున్నారు. అంటే తెలంగాణా పరిశ్రమలు మూతపడితే, ఆ భూములమ్ముకునే ప్రయత్నం చేస్తూ వున్నారు. మరి ఇతర ప్రాంత పరిశ్రమల విషయంలో మాత్రం ప్రభుత్వం వారికి భూములను తిరిగి వాపసు...

మిస్టర్ స్పీకర్ : హరీష్‌రావు గారూ... కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు : ఒక్క నిమిషం సార్. భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెజెల్స్ మూతపడితే దానికున్న 386 ఎకరాల భూమి రు. 4 వేల కోట్ల విలువైన భూమిని ఆ ఫ్యాక్టరీకిచ్చి, ఆ ఫ్యాక్టరీని తెరిపించే ప్రయత్నం చేసారు. మరి తెలంగాణా ప్రాంతంలో ఎంతో విలువైన భూములుంటే, ఆ ఫ్యాక్టరీలు మూతపడితే, వాటిని మూసివేసి ఆ భూములను ప్రభుత్వం వెనక్కు తీసుకుని, ఆ భూములు అమ్ముతున్నారు. తెలంగాణా ప్రాంతంలో నిరుద్యోగం పెరిగింది, ప్రజల కష్టాలు ఎక్కువగా వున్నాయి కనుక, ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాం. ప్రభుత్వం ముందుకువచ్చి ఈ తెలంగాణా ప్రాంతంలో మూతపడ్డ పరిశ్రమలనన్నింటినీ కూడా తిరిగి తెరిపించాలని మేము కోరినా కూడా పట్టించుకోనందుకు, మా యొక్క తీవ్రమైనటువంటి ఆవేదనతో నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాము.

MR. SPEAKER : Right, Q.No. 413. Minister garu..

(ఈ సందర్భంలో తిరిగి గౌరవ సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పిన లిస్ట్ అంతా కూడా వారి పార్టీ అధ్యక్షులు, ఆ పార్టీలో వుండగా జరిగినటువంటి సంఘటనలు. కానీ 2004 లో మా ప్రభుత్వం వచ్చిన తరువాత, ఏదైతే రివైవ్ చేసారని గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు చెప్పారో, అప్పటికి మిగిలిపోయినటువంటివి మాత్రం లిస్టు చెప్పారు. అవన్నీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, మరి ఇంకా కొన్ని అమ్మకానికి సిద్ధంగా వున్నటువంటి ఆర్టీసీలాంటివి కూడా, అమ్మకానికి సిద్ధంగా బజారులోపెట్టిన ఆర్టీసీ, అదృష్టం బాగుండి మిగిలినటువంటివి కూడా ఆర్టీసీలాంటి వ్యవస్థని రివైవ్ చేయడమనేది జరిగింది...

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఇప్పుడు గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు చెప్పినవన్నీ కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వుండగా, అవన్నీ కూడా అమ్ముకున్నటువంటి పరిస్థితి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మాత్రం అన్ని సిక్ ఇండస్ట్రీస్.. మొత్తానికి రివైవల్ పాలసీ అనేది ఒక్క తెలంగాణా, ఆంధ్రా, రాయలసీమ అనేటువంటిది సపరేట్‌గా ఏమీ వుండదు. అన్ని ప్రాంతాలకూ కలిపి, రాష్ట్రం మొత్తానికి కలిపి రివైవల్ కోసమని ఒక పాలసీ వుంది. ఒక కమిటీ వుంది, ఒక బోర్డు వుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా అమ్మకానికి సిద్ధంగా వున్నటువంటి షుగర్ ఫ్యాక్టరీలు కూడా ప్రభుత్వం సపోర్టు చేసి మళ్లీ వాటిని రివైవల్ చేసి లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారికి దక్కిందని చెప్పి ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. రివైవల్ పాలసీ ఉద్దేశం చూస్తే రాష్ట్రం మొత్తానికి ఒకటే పాలసీ వుంటుంది గాని, తెలంగాణాకు ఒక పాలసీ, ఆంధ్రాకు ఒక పాలసీ, రాయలసీమకు ఒక పాలసీ అనేది వుండదు. ఆ విషయం మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Q.No. 108(413), Minister for Law and Courts….

## కోస్తా జిల్లాలలో ఓడ రేవులు

ప్రశ్న నెం. 108 (413)

శ్రీ జి. వీర శివారెడ్డి(కమలాపురం) - గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రతీ కోస్తా జిల్లాలో ఒక ఓడరేవును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఏర్పాటు చేయాలనుకుంటున్న ఓడరేవులు ఎన్ని? పూర్తయిన ఓడరేవులు ఎన్ని?

ఇ) మిగిలిన ఓడరేవుల నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది?

**ఓడరేవులు, సాంకేతిక విద్య మరియు ఐటిఐల శాఖామాత్యులు (శ్రీ మోపిదేవి వెంకట రమణారావు):**

అ) అవునండీ. ప్రభుత్వం, సాంకేతిక - ఆర్థిక, వాణిజ్య సాధ్యాసాధ్యాతలపై ఆధారపడి ప్రతీ కోస్తా జిల్లాలో ఒక ఓడరేవును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

ఆ) మూడు ఓడరేవులు అంటే కాకినాడ డీప్ వాటర్ ఓడరేవు, గంగవరం ఓడరేవు, కృష్ణపట్నం ఓడరేవులు ఇప్పటికే వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించాయి. మచిలీపట్నం ఓడరేవు, వాడరేవు-నిజాంపట్నం ఓడరేవులను అభివృద్ధి చేయడానికి ఒప్పందాలను కుదుర్చుకోవడమయింది. ఈ మూడు ఓడరేవుల నిర్మాణాన్ని ఇంకా ఆరంభించవలసి వుంది.

సాంకేతిక - ఆర్థిక వాణిజ్య సాధ్యాసాధ్యతల అధ్యయనాలు పూర్తయిన తరువాత మాత్రమే నెలకొల్పవలసిన అదనపు ఓడరేవుల సంఖ్యను తెలుసుకోవడమవుతుంది. సాంకేతిక - ఆర్థిక సాధ్యాసాధ్యాతల అధ్యయనాలు పూర్తయిన తరువాత కళింగపట్నం, భావనపాడు, నర్సాపురంలలో చిన్నతరహా ఓడరేవులను నెలకొల్పాలని ఉద్దేశించడమయింది.

ఇ) సవివరమైన ప్రాజెక్టు నివేదికను ఆమోదించిన తేదీ నుండి ఓడరేవుల వాణిజ్య కార్యకలాపాలకు మామూలుగా 36 నుండి 40 మాసాలు పడుతుంది.

కళింగపట్నం, భావనపాడు, నర్సాపురం ఓడరేవుల స్వయంభరణ శక్తిని మదింపు చేయడానికి సవివరమైన సాంకేతిక - ఆర్థిక సాధ్యాసాధ్యతల అధ్యయనాలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టడమవుతుంది.

శ్రీ జి. వీర శివారెడ్డి : స్పీకర్ సార్. పారిశ్రామికాభివృద్ధికి కోస్తా తీర ప్రాంతంలో మరిన్ని ఓడరేవులను నిర్మించాల్సిన అవసరముంది. మచిలీపట్నం, వాడరేవు-నిజాంపట్నం ఓడరేవుల అభివృద్ధి కోసం ఏ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు, ఎప్పటిలోగా వాటిని పూర్తి చేస్తారు? ఎన్ని ఓడరేవుల నిర్మాణాలకు ఆర్థికపరంగా, వాణిజ్యపరంగా సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నారు? ఎన్ని ఓడరేవుల నిర్మాణాన్ని కొత్తగా చేపట్టారు?

గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సంబంధించి ఏఏ ప్రాంతాల్లో పోర్టుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది?

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారూ...

ఉ.10.50

శ్రీ ఎం. వెంకట రమణారావు : గౌరవ సభ్యులు మచిలీపట్నం పోర్టుకు సంబంధించి వివరించారు. ఈ రాష్ట్రంలో 9 జిల్లాల్లో విస్తరించి ఉన్న సువిశాలమైన తీర ప్రాంతంలో అనువైన ప్రతి ప్రాంతంలోకూడా ఒక ఓడ రేవును ఏర్పాటు చేయాలి, ఓడ రేవుల ద్వారానే తీర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే లక్ష్యంతోటి గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు సంకల్పించి, అనువైన ప్రాంతాలలో ఓడ రేవుల నిర్మాణం చేయడానికి, ఆల్‌రెడీ బివోటీ బేసిస్ మీద రకరకాల పద్ధతులలో ప్రపోజల్స్ ఏర్పాటుచేయడం జరిగింది. అందులో భాగంగానే గడచిన అయిదు సంవత్సరాలలో గంగవరం కానివ్వండి, కృష్ణపట్నం కానివ్వండి, అలాగే ఈ పోర్టులన్నీ కూడా ఏర్పాటు చేసుకొని, ఆ వాణిజ్యపథంలో ఈరోజు ముందుకెళ్తున్న పరిస్థితులున్నాయి. దానిలో భాగంగానే గతంలో మచిలీపట్నం పోర్టును మైటాస్ కన్సార్టియం పేరుతోటి అగ్రిమెంట్ చేపించడం, ఆల్‌రెడీ మైటాస్‌కి సంబంధించి ఈ పోర్టును బీఓటీ పద్ధతిపై అభివృద్ధి పరచుటకు MAYTAS INFRA CONSORTIUM పేరుతోటి, తేదీ. 21.04.2008న సంతకాలు చేయడమైంది. ప్రభుత్వం ఆర్ఎఫ్‌బి పద్ధతిలో ప్రకటించినటువంటి 6,262 ఎకరాలలో ఇంతవరకు 412 ఎకరాలు మాత్రమే ప్రభుత్వం లీజుపై ఆ కంపెనీకి అప్పజెప్పడం జరిగింది. ప్రభుత్వం కంపెనీ వారు సమర్పించినటువంటి ప్రాజెక్ట్ అభివృద్ధి పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. పోర్టు యొక్క అంచనా వ్యయంలో మూడు బెర్తులతో కలిపి రూ.1,590 కోట్లు కాగా, దీని సామర్థ్యంపై సంవత్సరానికి 12 మెట్రిక్ టన్నులు ప్రభుత్వ పోర్టు ఖర్చులు ఆదాయం పై కన్సెషన్ ఫీజు రూపంలో ఒక శాతం నుంచి 2.7 శాతం వరకు ఆదాయం వచ్చును. ఫైనాన్షియల్ క్లోజర్ పీరియడ్‌లో తేదీ. 21.04.2009కి జరగవలసి ఉన్నది, కాని ఈ కంపెనీ విఫలమైనందున ఈ సంవత్సరం ప్రభుత్వం మరి ఈ కంపెనీకి సంబంధించిన సాధ్యాసాధ్యాలను సమీక్షించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అలాగే గౌరవ సభ్యులు ప్రకాశం, గుంటూరు జిల్లాలకు సంబంధించి కూడా అడిగారు. ఈ ప్రకాశం మరియు గుంటూరు జిల్లాల్లో ఈ వాన్‌పిక్ పోర్టుకు సంబంధించి already construction agreement తేదీ. 11.07.08న సంతకం చేయడమైనది. ఈ రెండు జిల్లాలకు సంబంధించిన ప్రాజెక్టు విషయంలో ల్యాండ్ అక్విజిషన్ సంబంధించి గానివ్వండి, తదితర విషయాలలో ఇప్పటికే ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుంది కాబట్టి, సాధ్యమైనంత త్వరలోనే ఆ పనులను కూడా ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## హంద్రీ-నీవా కాలువ నిర్వాసిత రైతులకు నష్టపరిహారం

ప్రశ్న నెం.109 (494)

Sri Palle Raghunatha Reddy, Sri B.K.Partha Sarathi(Penukonda), Sri K. Sudhakar(Madakasira) - Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that compensation has not been paid to ryots who lost their lands in the excavation of Handri Neeva Canal in Ananthapur District; and

b) If so, the time by which the compensation will be paid to them?

**Minister for Major Irrigation and Medium Irrigation (Sri Ponnala Lakshmaiah):**

a) No Sir, so far an extent of 12145.15 Acres of land has been acquired for which an amount of Rs.73.99 Crores has been paid to the ryots as compensation.

b) Does not arise.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో చెర్లోపల్లిలో 732 ఎకరాలకు సంబంధించి రైతులకు రిజర్వాయర్ నిర్మాణం సందర్భంగా ఒక్క పైసా కూడా పరిహారం చెల్లించని మాట వాస్తవమా? ఈ పరిహారాన్ని ఎప్పటిలోగా చెల్లిస్తారు? రెండవది, ఈ రిజర్వాయర్ నిర్మాణం సందర్భంగా రెండు గ్రామాలు పూర్తిగా మునిగిపోతున్నాయి, వందలాది కుటుంబాలు నిరాశ్రయులవుతున్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ప్రకారం వీరికి ఇళ్ల నిర్మాణం చేయవలసిన అవసరముంది. వీళ్లకు ఇళ్ల స్థలం కేటాయించారా? ఇళ్ల నిర్మాణం ఏ దశలో జరుగుతావుంది? అదే గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్ ఒకటి ముంపుకు గురవుతోంది, దీని వల్ల అమడగూరు మండలం మొత్తం 80 గ్రామాలకు రవాణా సౌకర్యాలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. దీనికి ఆల్టర్‌నేటివ్ బైపాస్ రోడ్ ప్రతిపాదన చేస్తామని చెప్పారు అది ఏ దశలో ఉంది? అంతేకాదు, ఈ పరిహారం చెల్లింపులో చాలా తేడాలున్నాయి. ఒకచోటేమో ఎకరానికి రెండు లక్షల ఇరవై వేలు పక్క మండలంలో ఇస్తున్నారు, అదే తనకల్లు మండలంలో రూ.1.50 వేలు ఇస్తున్నారు, ఈ చెర్లోపల్లిలో రూ.90 వేలు ఇస్తున్నారు. కాబట్టి, ఈ పరిహారాలలో తేడాలను సవరించి రైతులందరికీ న్యాయం చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికున్నదా? అంతేకాకుండా చెల్లింపుల్లో కూడా అవినీతి ఆరోపణలు చాలా కుప్పలుకుప్పలుగా ఉన్నాయి. దరఖాస్తు రిజిస్టరు మరియు అసైన్‌మెంట్ రిజిస్టర్లో పేజి నెం.4 -176 వరకు చించివేసి క్రొత్త పేజీలను అతికించిన మాట వాస్తవమా, కాదా? క్రొత్తవారికి, పట్టామీద అధికారం లేనివారికి ఇచ్చిన మాట వాస్తవమా, కాదా? మొత్తం అనంతపురం జిల్లాతో సహా, ఫేజ్-1లోగాని, ఫేజ్-2లోగాని, ఎన్ని ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ఫారెస్టు భూములు ఆక్రమించాలనే ఆలోచనతో ఉన్నారు? ఎన్ని కోట్లు కేటాయించారు, ఇంతవరకు ఎంత భూ-సేకరణ జరిగింది? తరువాత, ఈ భూ-సేకరణలో కూడా డెప్యూటీ తహసీల్దారుగాని, ఆర్ఐలనుగాని, సీనియర్ అసిస్టెంట్లు గాని, సర్వేయర్లు గాని, స్టాఫ్ కొరత చాలా తీవ్రంగా ఉండడం వల్ల ప్రిలిమినరీ వేల్యుయేషన్‌గాని, సర్వే గాని నోటిఫికేషన్ గాని, అవార్డు స్టేజ్‌గాని చాలా ఆలస్యం జరగడం వలన వేలాది మంది రైతులు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమా, కాదా? ఈ ఆలస్య నివారణకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

MR.SPEAKER: Right, that is enough అండీ. అన్ని క్వశ్చన్స్ అడిగితే ఎట్లా?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అతి ముఖ్యమైన పాయింట్ అధ్యక్షా... పుట్టపర్తిలో, అదేవిధంగా బుక్కపట్నంలో కూడా ల్యాండ్ అలైన్‌మెంటు ప్రభుత్వ నేతల యొక్క సహకారంతో రాత్రికి రాత్రే మార్చి కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన మాట వాస్తవమా, కాదా? ఆ మేరకు కాంట్రాక్టర్‌కు లాభం చేకూరింది.. ఎన్ని కోట్ల రూపాయలు చేతులు మారాయి? అక్కడ ఉన్న ఆ కాంట్రాక్టరు రైతులను పిస్టల్‌తో బెదిరించి అక్రమాలు జరిపిన మాట వాస్తవమా కాదా? ఫేజ్-1లో లక్షా .....

(ఈ దశలో మైక్ కట్ చేయబడినది )

MR. SPEAKER : Minister for Major Irrigation… **మీరు కూర్చోండి రఘునాథరెడ్డిగారు..** You have asked **enough questions, it's enough.**

(INTERUPTIONS CONTINUED.. )

**We had enough questions. Please take your seat. How many questions you want to ask? No,** you **have asked six, seven question, it's enough.**

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, చాలా డీటేల్డ్‌గా ప్రశ్నలడుగుతున్నారు. నాకైతే, అభ్యంతరం లేదు. కాని వారు ప్రస్తావించిన చెర్లపల్లి అనే గ్రామం .. చెర్లపల్లా, చెలివెందులా..

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః చెర్లోపల్లి...

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః చెర్లోపల్లి.. ఆ వివరాలు ప్రస్తుతం నాదగ్గరైతే లేవు. కాని వివరాలతో సమాధానం పంపిస్తాను. రెండవది, ఆర్ అండ్ ఆర్ విషయంలో ఎప్పటివరకు పూర్తిచేస్తారు, తరువాత ఆర్ అండ్ బి రోడ్డు మునిగే అవకాశముంది కాబట్టి, రవాణా సౌకర్యాలు అంటారు. వాటర్ ఇంపౌండ్ చేసేనాటికి ఈ కార్యక్రమాలు పూర్తిచేస్తామనే మాట. తరువాత మూడవ అంశం ప్రాంతాల వారీగా భూముల ధరలలో వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. ఇది ఆయా ప్రాంతాలలో నిర్ధారించబడి, రైతుల కన్సెంట్ మేరకే తీసుకున్న వాస్తవాన్ని గుర్తించమని కోరుతున్నాను. ఇందులో యూనిఫాంగా రేటు ఫిక్స్‌చేసే అవకాశముండదు. ఏ ప్రాంతానికి తగ్గట్టుగా ఆ ప్రాంతం, అక్కడ ఉన్న మార్కెట్ విలువలను బట్టి నిర్ణయించబడుతుంది. దీంట్లో ఏ మాత్రం పొరపాట్లు జరగలేదనే విషయాన్ని కూడా గుర్తుంచుకోమంటున్నాను. అదేవిధంగా, నాలుగవ అంశం. పట్టా లేని వాళ్లకు కూడా ప్రభుత్వ పరంగా పేమెంట్ ఇచ్చారనే వాస్తవాన్ని చెబుతున్నారు. అటువంటిదేదైనా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామనేది, అదేవిధంగా అయిదవ పాయింట్ స్పెషల్ డెప్యూటీ కలెక్టరు, స్టాఫ్ తక్కువగా ఉన్నారనే నేపథ్యంలో పని ఆలస్యంగా జరుగుతుందనే విషయాన్ని తీసుకువచ్చారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. అదేవిధంగా, పుట్టపర్తి విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఆ విషయాలను పూర్తిగా తెలియజేసినట్లయితే, దానికి సరియైన సమాధానం తెలియజేస్తాను.

MR.SPEAKER: Question No. 110(31) has been Postponed at the request of the member.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### డిఆర్‌డిఎ వారు శిక్షణా కార్యక్రమానికి చేసిన ఖర్చు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.484-ఆర్ (110-ఎ)

సర్వశ్రీ ఎం.మహీధర్ రెడ్డి(కందుకూరు), జి.రవికుమార్(అద్దంకి) - గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, ఐకెపి, పింఛనులు, ఎస్‌హెచ్‌జి, ఎన్‌ఆర్‌ఇజిపిల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రకాశం జిల్లాలోని డిఆర్‌డిఏ గత నాలుగు సంవత్సరాలలో శిక్షణా కార్యక్రమం క్రింద కేటాయించబడిన మొత్తం కంటే అధిక మొత్తాన్ని ఖర్చు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఎంత అధిక మొత్తాన్ని ఖర్చు చేసింది, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) అందుకు సంబంధించి అట్టి వ్యయం వివరాలు ఏమిటి?

గ్రామీణాభివృద్ధి, ఐకెపి, పింఛనులు, ఎస్‌హెచ్‌జి, ఎన్‌ఆర్‌ఇజిపిల శాఖ మంత్రి (శ్రీ వట్టి వసంత్‌కుమార్) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) గత నాలుగు సంవత్సరాలలో చేసిన వార్షిక వారీ వ్యయం ఈ విధంగా ఉంది.

(రూ.లక్షలలో)

| సంవత్సరం | కేటాయించిన మొత్తం | చేసిన వ్యయం | కేటాయించినదానికన్నా తక్కువ |
|---|---|---|---|
| 2005-06 | 47.02 | 47.02 | 0 |
| 2006-07 | 41.77 | 30.73 | 11.04 |
| 2007-08 | 263.44 | 250.87 | 12.57 |
| 2008-09 | 339.09 | 321.28 | 17.81 |

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఈ కేటాయింపుల వివరాలిచ్చారు, వ్యయం చేసిన వివరాలిచ్చారు. జిల్లాకిచ్చిన కేటాయింపుల వరకు మంత్రిగారి దృష్టిలో ఉండి ఉండవచ్చుగాని, ఇచ్చిన కేటాయింపులను ఖర్చుపెట్టే విధానం అక్కడ స్థానికంగా జిల్లాలో ఉండే గవర్నింగ్ బాడీల ద్వారా జరగాలి. అయితే గవర్నింగ్ బాడీలలో ఎప్పుడు కూడా అనుమతులు తీసుకోకుండా, గవర్నింగ్ బాడీ సమావేశాలు జరపకుండా, వీరు ఇంతింత మొత్తాలను వ్యయం చేసే దాంట్లో ఉన్న ఉద్దేశమేమిటి అన్నది మొదటి ప్రశ్న.

ఉ. 11.00

రెండవది, గవర్నింగ్ బాడీ సమావేశం ఇటీవల ఇరవై రోజుల క్రితం పెట్టినప్పుడు వారిచ్చిన వివరాల ప్రకారం అలోకేటెడ్ అమౌంట్‌లో ట్రైనింగ్ ప్రోగ్రాముల నిమిత్తం పది శాతం మాత్రమే ఖర్చు పెట్టాలని జిల్లా స్థాయి అధికారులు మాకిచ్చిన పత్రాలలో వుంది. మంత్రి గారు తాము ఇంత మొత్తాలను కేటాయించి, అందులో ఇంత మొత్తం ఖర్చు పెట్టుకోవచ్చునని చెబుతున్నారు మరి ఈ రకమైన వ్యత్యాసమేమిటన్నది తెలియపర్చవలసిందిగా నేను వారిని కోరుతున్నాను.

ట్రైనింగ్ ప్రోగ్రాములకు సంబంధించి, గత సంవత్సరం జిల్లాలో రూ. 321 లక్షలు ఖర్చు పెట్టినట్లుగా చెప్పారు. దీని వలన ఎంత మంది లబ్ది పొందారు? ఈ ట్రైనింగ్ ప్రోగ్రాములను డి.ఆర్.డి.ఏ ద్వారా, ట్రైనింగ్ ప్రోగ్రాంలను వివిధ సంస్థల ద్వారా ఏయే క్యాటగిరీల క్రింద తీసుకున్నారో, వారిచ్చిన కౌంటర్ గ్యారంటీ ప్రకారం ఎంత మంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించినది, ఉద్యోగాలలో చేరిన వారిలో ఎమ్.ఓ.యు ని ఉల్లంఘించిన వారున్నారని మరి అటువంటి వారిపై ఏ రకమైన చర్య మీరు తీసుకున్నది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అంతే గాక, వారికి ఎంత పేమెంటును ఇచ్చినది తెలియజేయవలసిందిగా మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే 2004 సంవత్సరానికి ముందు, ఆనాటి ప్రభుత్వం గ్రామాలలో మహిళా బ్యాంకులను ఏర్పాటు చేశారు. అయితే, 2004 సంవత్సరం ఎన్నికల తర్వాత గ్రామాలలో అవి ఎక్కడా కనిపించకుండా పోయాయి. వీటిలో ఉండే జమా ఖర్చుల వివరాలను మీరు ఎప్పుడైనా పరిశీలించారా? ఎంతో మంది ఈ రకమైన బ్యాంకుల ద్వారా నష్టపోయామని, దాదాపు మూడు నాలుగు సంవత్సరాల నుంచి అర్జీలు దాఖలు పర్చుకున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకున్న విధానం కనబడటం లేదు. అంతే కాకుండా, ఈ విషయమై, హైదరాబాద్ వాళ్లను తీసుకొచ్చి వివిధ జిల్లాలలో కంప్యూటర్ కోర్సులలో ట్రైనింగ్‌లు ఇస్తున్నారు. దానికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఒక్కొక్క లబ్దిదారుల కోసం అధిక మొత్తాలను వసూలు చేస్తున్నారు. అదే విధంగా జిల్లా ప్రాంతంలో కూడా ఒకే రకమైన వసతులుంటే వారికి మాత్రం అక్కడ అనుమతులివ్వకుండా అక్కడ వెయ్యి రూపాయలకు ఒక్కొక్క లబ్దిదారునికి లభించే శిక్షణ హైదరాబాదు కంపెనీల పేరిట పెట్టి రూ.10, 000 ఒక్కొక్క లబ్దిదారునికి ఖర్చు పెట్టి ట్రైనింగ్ ఇప్పిస్తున్నారు. ఎందుకు ఈ రకమైన వ్యత్యాసం, పార్షాలిటీ చూపిస్తున్నారనే దానికి సమాధానం చెప్పాలని మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ గొట్టిపాటి రవి కుమార్‌ః - అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో దాదాపు పది శాతానికి మించి ట్రైనింగ్‌కు ఖర్చు పెట్టకూడదని చెప్పిన మాట వాస్తవమేనా? అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు డెబ్బై అయిదు లక్షల

రూపాయలు ఇప్పటి వరకు మంజూరైతే వాటిల్లో యాభై నాలుగు లక్షల రూపాయలు కేవలం ట్రైనింగ్ కోసం మాత్రమే ఖర్చు పెట్టిన విషయం వాస్తవమా కాదా ? ఈ ట్రైనింగ్ ద్వారా లబ్ధి పొందిన ఉద్యోగస్థులు ఎంత మంది ఉన్నారు? అలాగే ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఒక్కొక్క లబ్దిదారుని మీద ఎంత ఖర్చు పెడుతున్నారు? కొన్ని రకాల ట్రైనింగులకు సంబంధించి ఎక్కువ మొత్తం ఖర్చు పెడుతున్న మాట వాస్తవమేనా ?

శ్రీ ఎ. సురేష్ (ఎర్రగొండపాలెం): - అధ్యక్షా, ప్రకాశం జిల్లా డి.ఆర్.డి.ఏ వారి ఆధ్వర్యంలో ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతోంది. ఇది చాలా మంచి కార్యక్రమం. ఇది చాలా మందికి ఉపాధిని కల్పిస్తోంది. దీని వలన మేస్త్రీలకు హైదరాబాద్ నేషనల్ అకాడమీ ఆఫ్ బిల్డింగ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ ఇస్తున్నారు. అలాగే చాలా మందికి కంప్యూటర్ కోర్సులలో కూడా శిక్షణ ఇస్తున్నారు కాని ఈ శిక్షణ ఇవ్వడంలో అవుట్ - పుట్ మాత్రమే చూస్తున్నారు కాని అవుట్ - కమ్ మాత్రం చూడటం లేదు. వీటి క్వాలిటేటివ్ రిజల్ట్ ఏమిటో తెలియడం లేదు. కేవలం క్వాంటిటేటివ్‌గా మాత్రమే ఇంత మందికి ట్రైనింగ్ ఇస్తున్నామని చెబుతున్నారు.

ముఖ్యంగా కంప్యూటర్ కోర్సుల గురించి హైదరాబాద్ నగరానికి వారిని తీసుకొచ్చి ఒకటే కంపెనీకి లక్షల రూపాయలు వెచ్చించి ట్రైనింగ్ ప్రోగ్రాం ఇప్పిస్తున్నారు. కాబట్టి జిల్లా స్థాయిలో ఒక ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వుండగా ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ జిల్లా స్థాయిలోనే చేస్తే బాగుంటందని నా అభిప్రాయం. అలాగే ఇయర్ మార్క్ చేసిన మొత్తం పది శాతం ఏదైతే వుందో దానికి మించి ఖర్చు పెడుతున్నారు. మరి ఇంత డబ్బును ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం కొరకు ఖర్చు పెడుతున్నప్పుడు దీని ద్వారా ఎంత మందికి ఉపాధి కలిగింది? ఎంత మంది వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి ఉద్యోగాలు చేసుకుంటున్నారనే వివరాలు మీ ద్వారా మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్: - అధ్యక్షా, సభ్యులు చాలా అనుబంధ ప్రశ్నలు అడిగారు. ప్రత్యేకించి జిల్లా స్థాయిలో డి.ఆర్.డి.ఎ. స్కీంలను అమలు చేయడానికి ఒక జిల్లా స్థాయి గవర్నింగ్ బాడీ అన్నది as per the Act provide చేయడం జరిగింది. As per the 73rd Constitutional Amendment జిల్లా స్థాయిలో ఛైర్మన్ జిల్లా స్థాయి గవర్నింగ్ బాడీగా వుంటారు. District Collector would be the Executive Chairman of the governing body. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఏవైతే టేకప్ చేస్తారో the Executive Chairman will be responsible for sanction of the Schemes as per the guidelines of Government of India. ప్రత్యేకించి వీరికి పది శాతం అలొకేటెడ్ ఫండ్‌ను ట్రైనింగ్ నిమిత్తం కేటాయించబడిందని ఒక అపోహ వుండేది. Prior to 2005 10% of the SGS fund allotted used to be allotted towards the training. 2005 సంవత్సరం తర్వాత స్కిల్ అప్‌గ్రేడేషన్ నిమిత్తం the training is being undertaken under three Schemes. one is SGS i.e Centrally sponsored Scheme. Then APRPRP this is World Bank Funded Scheme. Rajiv Yuvashakti State Government Funded Programme. ఈ మూడింటిలో SGS Fund Training నుంచి పది శాతం అలొకేషన్ , SGSY ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి ఇరవై శాతం అలొకేషన్, Provision of Revolving Fund to SSG లో పది శాతం అలొకేషన్, Subsidy for Economic activities is from balance amount of requirement అన్నది దీని నుంచి మీట్ అవుతున్నాం. Changes of guidelines have transpired during 2005-2006 vide G.O.Ms.No.83 dt.21.03.2005. తర్వాత సబ్‌సీక్వెంట్‌గా ఈ సంవత్సరం 2009-2010 ఆర్థిక సంవత్సరంలో Government Memo.No.8307 ప్రకారం further changes in the guidelines take-up చేయడం జరిగింది. దీంట్లో 40% of total SGS Out-lay shall be deployed for capacity building

అని ఇంక్లూడ్ చేయడం జరిగింది. సభ్యులు బెనిఫిషియరీస్ లిస్టు అడిగారు. Beneficiaries list already sent to the Hon'ble Members, it appears. Otherwise, ఈ రోజు సాయంత్రం లోపల నేను బెనిఫిషియరీస్ లిస్టును మెంబర్లకు అందజేయడానికి సిద్ధంగా ఉన్నాను.

MR.SPEAKER:- Question No.110-B(485) Minister for Home.

## రాష్ట్రంలో ప్రముఖ వ్యక్తులకు భద్రత

స్వల్ప వ్యావధి ప్రశ్న నెం.110-బి(485-ఎక్స్)

సర్వశ్రీ పి. అశోక్ గజపతిరాజు(విజయనగరం), ఎం . వెంకటేశ్వరరావు(నిజామాబాద్-రూరల్), బి. దుర్గాప్రసాదరావు(గూడూరు), పయ్యావుల కేశవ్(ఉరవకొండ), ఎం. లింగారెడ్డి(ప్రొద్దుటూరు), డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) భద్రత కల్పించబడిన వ్యక్తులు వారి పేర్లు, వయస్సు, హోదా, వృత్తి, వారు అనుబంధంగా ఉన్న రాజకీయ పార్టీ. దానిని ఎప్పటి నుండి కల్పించారో ఆ సమయం జిల్లా వారీగా వివరాలు ఏమిటి ?

ఆ) భద్రత కల్పించిన కారణాలు, భద్రత వ్యక్తుల కేటగిరీ, వారికి కల్పించిన ఆయుధాల వివరాలు ఏమిటి?

ఇ) అట్టి భద్రతను కల్పించబడిన వ్యక్తులకు గల క్రిమినల్ బ్యాక్ గ్రౌండు వివరాలు ఏమిటి?

ఈ) భద్రతను కల్పించడంలో ఏ నిర్ణయం తీసుకున్నారు?

**హోం శాఖ మంత్రి సమాధానం (శ్రీమతి పి. సబిత ):**

అ ) జిల్లాల వారీగా ప్రభుత్వం భద్రత కల్పించిన వ్యక్తుల సంఖ్య ఏ రాజకీయ పక్షాలకు చెందిన వ్యక్తులు మొదలైన వివరాలు అనుబంధంలో చూపించడం జరిగింది.

ఆ ) జి.ఓ.ఆర్.టి.నం. 655 తేది.13.3.1997 ప్రకారం భద్రతకు అర్హులైన వివిధ వ్యక్తులకు భద్రత కల్పించడం జరుగుతుంది.

1 ) రాజ్యాంగబద్ధమైన పదవులలో వున్నవారు, చట్ట బద్ధమైన పదవులలో వున్న వారికి ప్రభుత్వ వ్యయంతో

వారి భద్రతకున్న ప్రమాదానుగుణంగా భద్రత కల్పించడం జరుగుతుంది.

2 ) ప్రభుత్వానికి ఏదైనా సమాచారం ఇవ్వడం ద్వారా తోడ్పడి, ఉగ్రవాదుల ఆగ్రహానికి గురై, వారికి లక్ష్యంగా మారిన ఏ వ్యక్తికైనా ప్రభుత్వ వ్యయంతో పి. ఎస్.ఓలను ఇవ్వడం జరుగుతుంది.

3 ) ఏ ప్రైవేట్ వ్యక్తికైనా అతని భద్రతకు ముప్పు వుందని భావించినప్పుడు వ్యక్తిగత భద్రతను కల్పించడం జరుగుతుంది.

<u>పి.ఎస్.ఓల ఆయుధాల వివరాలు: -</u>

ఏ సమయంలోనైనా ఒక్క పి.ఎస్.ఓను మాత్రమే ఇచ్చినప్పుడు అతనికి ఒక పిస్టల్, రివాల్వర్ ఇవ్వబడుతుంది.

ఒకేసారి ఇద్దరు పి.ఎస్.ఓలను ఇచ్చినప్పుడు వారిలో ఒకరి పిస్టల్‌ను మరొకరు యూనిఫాంలో వుండే ఆటోమేటిక్ ఆయుధాన్ని కలిగి వుంటారు.

ఇ ) నేర నేపథ్యం వున్న ఏ వ్యక్తికైనా భద్రత ఇచ్చినప్పుడు అతనిపై క్రిమినల్ కేసులు ఎత్తివేసినప్పుడు లేదా నేరం చేయలేదని విడిచిపెట్టినప్పుడు మాత్రమే అతనికి ప్రాణహాని ప్రమాణిదం ఉన్నట్లైతే భద్రత ఇచ్చే విషయం పరిశీలింపబడుతుంది. ఇక మావోయిస్టులు, నక్సలైట్ల నుంచి నిజమైన ప్రమాదం ఉన్నప్పుడు లేదా ఆ వ్యక్తి ప్రభుత్వ పదవిలో ఉన్నప్పుడు ముందుగా నోడల్ అధికారి అయిన అదనపు డి.జి.పి (ఇంటలిజెన్స్ ) అనుమతి తీసుకోవలసి వుంటుంది. భద్రత కల్పించిన నేర చరిత్ర కలిగిన వ్యక్తుల వివరాల విషయంలో ఆ కేసులు ఎటువంటివి, అవి నిర్ధారిత సమయం దాటిన తర్వాత సభలో మాట్లాడటం, రాజకీయ ధర్నాలు, ఘెరావుల వంటి అల్ప నేరాలా లేక హత్యా ప్రయత్నం వంటి తీవ్రమైన ఐ.పి.సి కేసులా అన్నది నిర్ణయించడం జరుగుతుంది. ప్రజా ప్రతినిధులకు భద్రత కల్పించే విషయంలో జి.ఓ.ఆర్.టి.నం. 655 మార్గదర్శకాల ప్రకారం ఇవ్వడం జరుగుతుంది.

ఈ) ప్రాణహాని స్థాయి ఆధారంగా భద్రత కల్పించడం లేదా భద్రతను ఉపసంహరించడమన్నది నిర్ణయించే అధికారం యూనిట్ స్థాయి అధికారి అంటే యస్.పి గాని కమీషనర్ గాని, రాష్ట్ర స్థాయిలో అయితే అదనపు డి.జి.పి (ఇంటలిజెన్స్) భద్రతా సమీక్ష సంఘం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలకు వుంటుంది. జి.ఓ.ఆర్.టి.నం.655 మార్గదర్శకాలను అనుసరించి వివిధ ప్రొటెక్టీలకున్న ప్రాణ భయం స్థాయిని సమీక్షించడానికి, కొత్త దరఖాస్తులను పరిశీలించడానికి భద్రతా సమీక్ష సంఘం సంవత్సరానికి రెండు సార్లు సమావేశమవుతుంది.

## అనుబంధం

| క్ర. సం. | జిల్లా | కాంగ్రేసు | టి.డి.పి. | పి.ఆర్.పి. | బి.జె.పి. | ఎ.ఐ.ఎం. ఐ.ఎం. | టి.ఆర్.ఎస్. | ఇతరులు | కోర్టు కేసులు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆదిలాబాద్ | 8 | 6 | 1 | 0 | 0 | 4 | 1 | 2 | 22 |
| 2. | అనంతపురం | 22 | 7 | 0 | 1 | 0 | 0 | 1 | 2 | 33 |
| 3. | సైబరాబాద్ | 9 | 3 | 0 | 0 | 0 | 0 | 6 | 1 | 19 |
| 4. | చిత్తూరు | 19 | 6 | 1 | 0 | 0 | 0 | 1 | 1 | 28 |
| 5. | తూర్పుగోదావరి | 22 | 6 | 4 | 0 | 0 | 0 | 1 | 0 | 33 |
| 6. | గుంటూరు | 22 | 9 | 0 | 0 | 0 | 0 | 1 | 0 | 32 |
| 7. | హైదరాబాద్ | 21 | 4 | 0 | 8 | 7 | 1 | 23 | 3 | 67 |
| 8. | కడప | 33 | 3 | 0 | 1 | 0 | 0 | 3 | 6 | 46 |
| 9. | కరీంనగర్ | 13 | 6 | 0 | 3 | 0 | 6 | 3 | 0 | 31 |
| 10. | ఖమ్మం | 15 | 6 | 0 | 0 | 0 | 0 | 3 | 0 | 24 |
| 11. | క్రిష్ణా | 16 | 10 | 2 | 0 | 0 | 0 | 0 | 1 | 29 |
| 12. | కర్నూల్ | 25 | 7 | 2 | 0 | 0 | 0 | 1 | 5 | 40 |
| 13. | మహబూబ్‌నగర్ | 13 | 9 | 0 | 1 | 0 | 1 | 1 | 0 | 25 |
| 14. | మెదక్ | 13 | 1 | 0 | 0 | 0 | 2 | 1 | 0 | 17 |
| 15. | నల్గొండ | 16 | 3 | 0 | 0 | 0 | 1 | 4 | 0 | 24 |
| 16. | ఎస్.పి.ఎస్.నెల్లూరు | 10 | 5 | 1 | 1 | 0 | 0 | 1 | 0 | 18 |
| 17. | నిజామాబాద్ | 7 | 7 | 1 | 1 | 0 | 1 | 1 | 0 | 18 |
| 18. | రంగారెడ్డి | 3 | 4 | 0 | 0 | 0 | 0 | 1 | 0 | 8 |
| 19. | ప్రకాశం | 15 | 2 | 1 | 0 | 0 | 0 | 2 | 0 | 20 |
| 20. | శ్రీకాకుళం | 10 | 3 | 1 | 0 | 0 | 0 | 2 | 0 | 16 |
| 21. | విశాఖపట్నం | 15 | 7 | 4 | 0 | 0 | 0 | 1 | 0 | 27 |
| 22. | విజయనగరం | 11 | 2 | 0 | 0 | 0 | 0 | 1 | 0 | 14 |
| 23. | వరంగల్ | 16 | 6 | 0 | 0 | 0 | 1 | 0 | 0 | 23 |
| 24. | పశ్చిమగోదావరి | 15 | 7 | 2 | 0 | 0 | 0 | 0 | 0 | 24 |
| | మొత్తం | 369 | 129 | 20 | 16 | 7 | 17 | 59 | 21 | 638 |

ఉ.11.10

MR. SPEAKER: Keshav garu,

SRI PAYYAVULA KESHAV: Speaker Sir, I would like to go into the detail. స్పీకర్ సార్, తమరిని ముందే అడిగాను. మేము అడిగినటువంటి ప్రశ్న ఏమిటి? ఆ ప్రశ్నకు అనుగుణంగా గౌరవ హోం శాఖ మంత్రిగారి నుండి వచ్చిన సమాధానం ఏమిటనేటటువంటిది తమరి దృష్టికి తీసుకురావాలనుకు

న్నాను. ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. డెలిబరేట్‌గా హౌజ్‌లో ఈ ప్రశ్న రెండవ సారి చర్చకు వచ్చింది. మేము అడిగినటువంటి (అ) ప్రశ్న ఏమిటి? సార్. ''భద్రత కల్పించబడిన వ్యక్తులు వారి పేర్లు, వయస్సు, హోదా, వృత్తి వారు అనుబంధంగా ఉన్న రాజకీయ పార్టీ, దానిని ఎప్పటి నుండి కల్పించారో ఆ సమయం జిల్లా వారీగా వివరాలు ఏమిటి?'' అని మొదటి ప్రశ్న అడిగాం. Yes, written question is also the same. And it also says, ''(ఆ) ఏ కారణముల చేత భద్రత కల్పించబడింది, ఏ రకమైన భద్రత, అంటే, ఎంత మంది, ఎన్ని ఆయుధాలు, ఏరకమైన ఆయుధాలు కల్పించబడినవి, తదితర వివరాలు తెలుపగలరు.'' (ఇ) ప్రశ్నకు సంబంధించి, ''పై భద్రత కల్పించినటువంటి వ్యక్తులలో నేర చరిత్ర గల వారి వివరములు తెలుపగలరు, ఏ ప్రాతి పధిక పైన ఈ సౌకర్యం కల్పించబడుతోంది. అందుకు గల మార్గదర్శక నిబంధనలను తెలుపగలరు''. చివరగా (ఈ) ప్రశ్నకు సంబంధించి, ''భద్రతను కల్పించు విషయంలో నిర్ణయం తీసుకునే వ్యక్తులు లేదా కమిటి ఎవరు? వారి వివరములు తెలుపగలరు''.

సార్, వాళ్లు ఎంత ఇన్‌ఫర్మేషన్ ఎలాబరేట్‌గా ఇస్తే, అంత తక్కువగా ఉప ప్రశ్నలు వస్తాయి. అడిగిన ప్రశ్నలకే సమాధానం రాకుండా, ఇది ఎట్లా వుందంటే సార్, అడిగిన ప్రశ్నకు సమాధానం రాదు. మేము చాలా నిర్ధిష్టమైన ప్రశ్నడిగాం. దానికి మంత్రి గారు అస్పష్టమైన, అసమగ్రమైనటువంటి సమాధానం ఇవ్వడం ద్వారా, దాన్ని మరింత అయోమయంలోకి నెట్టడం. గౌరవ మంత్రులు సభ్యులు హౌజ్‌లో అడిగినటువంటి ప్రశ్నలను వెరిఫై చేసుకుంటున్నారో, లేదోకూడా తెలియనటువంటి పరిస్థితుల్లో మేం వున్నాం. ఈరోజు సమాచారం సామాన్యుడికి సైతం హక్కుగా మారితే, శాసనసభలో మీద్వారా, పయ్యావుల కేశవ్ ఒక వ్యక్తి కాదు ఇక్కడ. వ్యక్తిగా సమాచార హక్కు చట్టం క్రింద మేము అడిగితే, సమాచారం మాకు ఇవ్వడానికి ఇంకా నిరాకరణ చేస్తున్నారనేటటువంటిది చెప్పారు. శాసన సభ ద్వారా, అంటే ఈ సభ మీద్వారా ప్రభుత్వానికి పంపిస్తే కూడ, ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోందా? లేక ఉద్దేశపూర్వకంగానా? మాకు అనిపించేదేమిటంటే, It's a deliberate suppression of information to this House, which amounts to contempt of this House. So, మీరు మంత్రులను ప్రిపేర్ అయి సభకు రమ్మంటారా? సభ్యులు అడిగిన సమాచారాన్ని సభలో ఉంచుతారా? లేకపోతే మేమడిగిన ఈ ప్రశ్నను మరో రోజుకు పోస్ట్‌ఫోన్ చేస్తారా? చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను. I

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: To all the questions since morning you see and even day before yesterday – I have pinpointed that if the answer is proper, why we ask supplementary questions? There is no seriousness in their answer.

MR. SPEAKER: Please take your seat. About this Question, we are.........Let the Minister

SRI AKBARUDDIN OWAISI: It is the same question we are asking. It is the property of the House. I am a Member of the House. I have a right to say this.

MR. SPEAKER: Let the Minister give her reply. If she wants to add something, let her add. Then I will come to you. Please take your seat.

SRI AKBARUDDIN OWAISI: What does the rule book say?

MR. SPEAKER: We will go through the rule book later. Please take your seat.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir,

MR. SPEAKER: Let the Minister say. Then you react.

SMT. P. SABITHA :Sir,

(INTERRUPTIONS)

అధ్యక్షా, వాళ్లు అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే జరిగింది. వాళ్లు అడిగిన మొదటి ప్రశ్న, ''భద్రత కల్పించబడిన వ్యక్తులు, వారి పేర్లు, వయస్సు, హోదా, వృత్తి వారు అనుబంధంగా ఉన్న రాజకీయ పార్టీ. దానిని ఎప్పటి నుండి కల్పించారో ఆ సమయం జిల్లా వారీగా వివరాలు ఏమిటి''.

అధ్యక్షా, భద్రత ఎందుకు కల్పిస్తాం? ప్రాణహాని ఎవరికి ఉంటుందో, అలాంటి వ్యక్తులకు భద్రతను ప్రభుత్వం కల్పిస్తోంది. దానికి సంబంధించి, ఏ వ్యక్తికి, ఎంత భద్రత ప్రభుత్వం కల్పించిందనేటటువంటి వివరాలను, సమాచారాన్ని సభలో పెట్టడం వల్ల, ఆ వ్యకికి ప్రాణహానికొరకు భద్రతను కల్పిస్తున్నామా, ప్రాణహానిని పెంచుతున్నామా? ఒకసారి తమరే చెప్పండి.

(అంతరాయం)

ఒక నిమిషం నన్ను చెప్పనీయండి.

(అంతరాయం)

MR. SPEAKER: Let us say. I have given an opportunity. After she finishes it, I will give you an opportunity. Please take your seat.

శ్రీమతి పి. సబిత: అధ్యక్షా, జిల్లాల వారీగా, పార్టీల వారీగా, ఎవరికి ఎంత భద్రతను ప్రభుత్వం కల్పించిందనేటటువంటి వివరాలను సమాధానంలో ఇవ్వడం జరిగింది. జిల్లాల వారీగా వున్నటువంటి సంఖ్యను చదవమంటే నేను చదువుతాను. 732 మందికి వివిధ పార్టీల వారీగా భద్రతను ప్రభుత్వం కల్పించిందనే విషయాన్ని మీద్వారా సభకు సమాచారాన్ని తెలియజేశాను. మేము వాళ్లు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పి, అధికారులతో మాట్లాడి, ఏ విధంగా ప్రస్తుతం జరుగుతోంది, గతంలో భద్రత విషయంలో ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకున్నదనే విషయాలను సభకు తెలియజేసే ముందుగానే ప్రిపేర్ అయి, స్టడీ చేసే సభకు వస్తాం. దయచేసి, వేగ్‌గా ప్రభుత్వంపై అబాండాలు వేయ్యాలనేటటువంటి ప్రయత్నాన్ని చేయెద్దని చెబుతూ, నేను సభాముఖంగా ప్రతిపక్షసభ్యులను మీద్వారా కోరుతున్నాను. అది మొదటి ప్రశ్నకు సంబంధించి.

రెండవ ప్రశ్నకు సంబంధించి, '' ఏ కారణాల వల్ల, ఎటువంటి వర్గీకరణలో భద్రత కల్పించారు, వాళ్లకు సమకూర్చినటువంటి ఆయుధాల వివరాలేమటి'' అని వారడిగారు. అందుకు సంబంధించిన సమాధానం ఏమిటంటే, ఒక్కొక్క వ్యక్తికి ఇన్ని ఆయుధాలు సమకూర్చాం, ఈ విధంగా ఇచ్చాం అనేటటువంటి వివరాలను చెప్పలేకపోతాం కాబట్టి, 1+1 ఇచ్చినవాళ్లకు ఎలాంటి రకం ఆయుధాలు ఇస్తున్నామో, 2+2 వాళ్లకు ఎలాంటి ఆయుధం ఇస్తున్నామనేది రెండవ ప్రశ్నకు సమాధానంగా చెప్పడం జరిగింది. ఒక్కొక్క వ్యక్తికి ఆ విధంగా చెప్పలేకపోతాం. మూడవది, ''భద్రత కల్పించినటువంటి వ్యక్తుల్లో నేరచరిత్ర కల్గిన వ్యక్తులు ఉన్నారా'' అని వాళ్లు అడిగారు. నేను చాలా క్లియర్‌గా, సమాధానం చెప్పాను. నేర చరిత్ర, కేసులు ఎత్తివేసినప్పుడు, లేదా నేరం చేయలేదని జైల్ నుండి వాళ్లను విడిచిపెట్టినప్పుడు, తరువాత వాళ్లకు ప్రత్యర్థుల నుండి ప్రాణహాని వుందనప్పుడు మాత్రమే, వారికి కమిటీ రెకమెండేషన్‌తో భద్రత కల్పించబడుతుంద, చాలా క్లియర్‌గా సమాధానం చెబితే,

వాళ్లు ఇంకా అర్థం కాలేదని అంటే, వాళ్లకు ఇంకేమి చెబుతాం. తరువాత నాల్గవ ప్రశ్నకు సంబంధించి, "భద్రత కల్పించే వ్యక్తులు లేదా కమిటీ వివరాలను గురించి" వాళ్లు ప్రశ్న అడిగారు. ఈ వ్యక్తులను, కమిటీలను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రొత్తగా ఏమైనా వేశామా? గతంలో వున్న కమిటీలనే, ఆరోజున ఏ ఆఫీసర్స్ కమిటీలో వున్నారో, వాళ్లే ఇప్పుడు వుంటారు. గతంలో మాదిరిగానే, ఇప్పుడు కూడా, ఆఫీసర్స్‌తో కూడిన కమిటీ రెకమెండేషన్‌పైననే వ్యక్తులకు భద్రత కల్పించబడుతుంది. కమిటీ నిర్ణయం మేరకే భద్రత కల్పించబడుతుంది. అందుకు సంబంధించిన జి.ఓ. కావాలంటే, హౌజ్‌లో వుంచడం జరుగుతుంది. జి.ఓ.లో కూడా కమిటీలో వున్నటువంటి అధికారులే వుంటారు. ఇంత క్లియర్‌గా సమాధానం చెప్పినప్పటికీ కూడా, మళ్లీ కరెక్టుగా సమాధానం రాలేదంటే, వారు ఆశిస్తున్న సమాధానం ఏమిటో వారు చెబితే, మేము సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా వుంటామని నేను మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: కేశవ్‌గారు,

SRI P. KESHAV: Speaker Sir, I only gave a small advice to the Minister. I have not made any personal remarks against her. I only said that the officials concerned have not given her answer in toto.

(అంతరాయం)

సార్, మైక్ ఇవ్వండి. మంత్రి గారికి ఏదో బాధ వుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: కేశవ్ గారు, ప్లీజ్.........

శ్రీ పయ్యావుల కేశవ్: అధ్యక్షా, భారత రాజ్యాంగం ఏమి చెబుతుందో, నేను మంత్రి గారికి చెబుతాను. దయచేసి మంత్రి గారికి మైక్ ఇవ్వ ండి సార్.

(అంతరాయం)

MR. SPEAKER: Keshav garu, look this side please.

శ్రీ పయ్యావుల కేశవ్: సార్, ఇక్కడ నేను ఒకే ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏమి టంటే, ........

MR. SPEAKER: Keshav garu, one single thing, one minute. ఇప్పుడు, నేమ్స్, వెపన్స్, వాటిని డిస్‌క్లోజ్ చేస్తే, వాటి వల్ల ప్రొబ్లమ్ వుండవచ్చు, అందుకని హౌజ్ ముందు వుంచలేదని మంత్రి గారు అంటున్నారు.

శ్రీ పయ్యావుల కేశవ్: సార్, ఆన్సర్‌లోకి వస్తున్నాను. భారత రాజ్యాంగంలోని - Article 102 says that a person who is elected to a Parliament or a State Legislature should be free to carry on his duties fearlessly without being subjected to any kind of Governmental pressure.

No. 2 Sir, భారత రాజ్యాంగంలోనే మళ్లీ ఏమిచెబుతుందంటే, - The object of enacting Article 191(1)(a) is clear that person elected to a Legislature should be free to carry on his duties fearlessly without being subjected to any kind of Governmental pressure. Broadly speaking, it signifies that the Government must not be in a position to seduce a Member by placing him in position where he can exercise his authority where he thinks that somebody is important even if there is no pecuniary, it amounts to seducing a Member and then Sir, I am quoting Kaul and Shakdhar Page No. 171. It says, the underline object of the Constitutional provision is to secure independence of the Member of Parliament or a State Legislature does not contain persons who have received favours or benefits from the Executive Government who consequently being under obligation to the Executive might be amenable to influence.

సార్, ఈ ప్రభుత్వం స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా శాసనసభ్యులు తమ విధి విధానాలు చేసుకోవాలంటే, ప్రతిపక్షపార్టీ శాసన సభ్యులకు, 4+4, ఉదాహరణకు, స్వయాన నాకే ఇచ్చారు. 4+4 రక్షణను ఇదే అధికారులు, ఇదే ప్రభుత్వం కల్పించి, ఈరోజున మీకు రక్షణ అవసరం లేదని ఉపసంహరించుకుంటున్నారు? ఎందుకు? ఎందుకంటే, ప్రతిపక్షంలో మేం గళం ఎక్కువగా వినిపిస్తున్నాం అనేటటువంటి కారణం, నెపంతో. Is it not a fearer Sir.

(సభలో ప్రతపక్షపార్టీ సభ్యులచే చప్పట్లు మరియు అధికార పార్టీ సభ్యులచే అభ్యంతరాలు)

(అంతరాయం)

సార్, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఇది మొదటిది. రెండవదేమిటంటే, ఇందుకు సంబంధించి, I am going back to the question again. నేను వారిని పూర్తి వివరాలు అడిగాను. మీకు ఒకవేళ వాళ్లకు భద్రత కల్పించాలనుకుంటే, స్పీకర్ గారి రూమ్‌లో ప్రభుత్వాన్ని ఆ సమాచారాన్ని వుంచమనండి. లేదా, సార్, సీక్రెట్ సెషన్ ఆఫ్ ది హౌజ్‌ను పెట్టమనండి. ఆ ప్రొవిజెన్స్ కూడా మనకు వున్నాయి. ఏ రకంగా అంటే, ఈరోజున జిల్లాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్నారు. ఎవరికి గన్‌మెన్లు వున్నారు, లేదనేది, ఈరోజున అది ఏ రకంగా సీక్రెటో, ఏ రకంగా వాళ్లకు ప్రాణహానీ కల్పిస్తుంది. ఇది కేవలం సభను తప్పుద్రోవ పట్టించేందుకే, ఈ సభకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం దాటవేసే ధోరణిని ప్రదర్శిస్తోంది. ఇది సభను, మిమ్మల్ని కూడా అవమానించడం అవుతుంది. దయచేసి ఈ ప్రశ్నను పోస్ట్‌ఫోన్ చేసి, ఈవిధమైనటువంటి ధోరణి, ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి ప్రబలితే, రేపు శాసన సభకు ఈపాటి గౌరవం కూడా వుండదన్న విషయాన్ని మీరు గుర్తు చేసుకోండి సార్. దయచేసి పూర్తి సమాచారంతో, ఈ ప్రశ్నను మరోసారి సభలో ప్రవేశపెట్టవలసిందిగా మిమ్మల్ని నేను కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Keshav garu has been very clear. Any Member is entitled to information. The rules say that any information should not be less than what he has asked and should not be more than what he has asked. Denying the information sought for, to a Member is incorrect. You may kindly accept the suggestion and see that Democracy is alive in our State.

ఉ.11.20

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి(కొడంగల్)ః అధ్యక్షా, నేను గతంలో ఎంఎల్‌సి గా వున్నాను. నాకు 2 +1 సెక్యూరిటీ వుండేది. 14, ఏప్రిల్ సాయంత్రం 1+1 సెక్యూరిటీ చేసి నాకు గన్‌మెన్లను తగ్గించారు. 15, ఏప్రిల్ రోజు నా మీద మేజర్ ఎటాక్ జరిగింది. మీరు ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేస్తే that is better. నేను స్పష్టంగా రెండే రెండు క్వశ్చన్స్ అడుగుతున్నాను. 14, ఎప్రిల్ నాడు నాకు గన్‌మెన్‌ను విత్‌డ్రా చేస్తే, 15, ఏప్రిల్ నాడు నా మీద

దాడి జరిగింది. మీరు ఇచ్చిన గన్‌మెన్‌లు 30 రౌండ్లు కాల్పులు జరిపారు. దాని తర్వాత నాకు 3+2 గన్‌మెన్లను ప్రొవైడ్ చేయడం జరిగింది. ఈ రోజు మా జిల్లాలో కొంత మంది ఓడిపోయిన మెంబర్‌లకు కూడా గన్‌మెన్లను ఇచ్చారు. 3+2 గన్‌మెన్‌ను వున్న నాకు, 1+1 చేసి నాకు గన్‌మెన్‌ను తగ్గించాల్సిన అవసరం ఏమి వచ్చింది? రెండవది నా మీద దాడి చేసిన వారి మీద 307 సెక్షన్ మీద కేస్ పెడితే ఇప్పటి వరకు A1 నుంచి A5 వరకు ఈ రోజు వరకు అరెస్ట్ చేయలేదు. ఈ రకముగా నాకు ప్రమాధం వున్నప్పుడు 1+1 చేసి నాకు గన్‌మెన్‌ను తగ్గించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? కాబట్టి దీని మీద ఫుల్‌ప్లెడ్జ్ డిస్కషన్ కొరకు ఈ ప్రశ్నను ప్రోస్ట్‌పోన్ చేయండి.

శ్రీమతి పి. సబిత: అధ్యక్షా, నేను ఇంతకు ముందు సభ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. వ్యక్తులను దృష్టిలో పెట్టుకొని సెక్యూరిటీ ప్రోవైడ్ చేయాలి. వ్యక్తులకు వున్న ప్రాణహాని, వ్యక్తులకు వున్న పదవులను దృష్టిలో పెట్టుకొని సెక్యూరిటీని ప్రోవైడ్ చేస్తామని చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, సభలో సమాచారం పెట్టమనండి.

శ్రీ జి. జైపాల్ యాదవ్: అధ్యక్షా, నా మీద అటాక్ జరిగింది.

శ్రీమతి పి. సబిత: అధ్యక్షా, రెండవది పదవులను బట్టి ఎంఎల్‌సి కి గాని, ఎంఎల్‌ఏ కి గాని సెక్యూరిటీని ఇచ్చేందుకు అక్కడ వున్న కమిటీ నిర్ణయం తీసుకుంటుంది ఒకటి. కొంత మందికి Z+, Z క్యాటగిరి, Y క్యాటగిరి, X క్యాటగిరిగా భద్రత కల్పించడం జరుగుతుంది. గౌరవ శాసనసభ్యులు కేశవ్ గారు చెప్పినట్లు వారికి గతంలో సెక్యూరిటీ తగ్గించారని చెప్పారు. అది కమిటీ డిసైడ్ చేస్తుంది. అక్కడ వున్న జిల్లా ఎస్పీ రిపోర్టు పంపిస్తారు. ఫలాన వారికి సెక్యూరిటీ ఇవ్వవచ్చు. ఫలాన వారికి సెక్యూరిటీ తగ్గించవచ్చునేది రిపోర్టు ఆధారంగా జరుగుతుంది. మొన్న జరిగిన సమీక్షా సమావేశంలో వివిధ సభలకు ఎన్నికైన 12 మంది ప్రజాప్రతినిధులతో పాటు, 23 మంది మాజీ మంత్రులకు, మాజీ పార్లమెంట్ సభ్యులకు, మాజీ శాసనసభ్యులకు, మాజీ శాసన మండలి సభ్యులకు మరియు ఇతరులకు భద్రత కుదించడం జరిగింది. గతంలో సెక్యూరిటీ కలిగిన 118 మంది సభ్యులకు పూర్తిగా భద్రత కుదించడం జరిగింది. 118 మంది సభ్యులలో 81 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారే వున్నారని సభ దృష్టికి తెస్తున్నాను. దీనిలో 10 మంది సభ్యులు మాత్రమే తెలుగు దేశం పార్టీ సభ్యులు వున్నారు. ఇది మాజీ శాసన సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ లకు సంబంధించినది.

(అంతరాయం)

ఇదే కాకుండా కోర్టు ఆదేశాల ప్రకారం కూడా సెక్యూరిటీ కొంత మందికి ఇవ్వడం జరుగుతుంది. మొన్న జూన్ వరకు జరిగిన సమీక్ష సమావేశాల పక్రారం 732 మందికి భద్రత కలిపించడం జరుగుతుంది. ఇంతకు ముందు చెప్పిన ప్రకారం భద్రత అవసరం వున్న వ్యక్తి ఎవరైనా వుంటే జిల్లా ఎస్పీ గారికి దరఖాస్తు చేసుకోవాలనే విషయం మనందరకు తెలుసు. అక్కడ వాళ్ల రిపోర్టును బట్టే ఇక్కడ ఈ కమిటీ డిసైడ్ చేయడం జరుగుతుంది. ఒకసారి సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. 2003వ సంవత్సరంలో రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో వుంది. తెలుగు దేశం పార్టీ వారికి 504 మందికి సెక్యూరిటీ ప్రోవైడ్ చేస్తే, కాంగ్రెస్ పార్టీ వారికి 149 మందికి మాత్రమే సెక్యూరిటీ ప్రోవైడ్ చేశారు, తేడా గమనించమని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. 2004వ సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. ఇక్కడ 293 మంది కాంగ్రెస్ పార్టీ వారికి

సెక్యూరిటీ ప్రొవైడ్ చేస్తే, 200 మంది తెలుగు దేశం పార్టీ వారికి సెక్యూరిటీ ప్రొవైడ్ చేశాం. దయచేసి తేడా గమనించమని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం అయితే 10 మంది తెలుగు దేశం పార్టీ వారికి సెక్యూరిటీ ఎక్కువ కావాలంటే, 210 మంది తెలుగు దేశం పార్టీ వారికి సెక్యూరిటీ ప్రొవైడ్ చేయడం జరుగుతుంది. దయచేసి ఎవరికి సెక్యూరిటీ ఇవ్వాలనేది అక్కడ వున్న ప్రాణహానిని బట్టి ఇవ్వడం జరుగుతుంది. కమిటీ డిసైడ్ చేస్తుందనేది మరొకసారి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ప్రస్తుత వివరాలలోకి నేను పోవడం లేదు. మంత్రి గారు సుదీర్ఘమైన సమస్య చెప్పారు. నేను తమరిని పదే పదే అడగడం ఒకటే, మేము అడిగిన ప్రశ్నకు పూర్తి స్థాయిలో సమాచారం రాలేదు. ఇది ఉద్దేశ పూర్వకంగా ఈ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టిస్తుంది. ఇది సభకు, తమకు కూడా శోభను ఇవ్వదు. గౌరవాన్ని ఇవ్వదు, ఈ రకమైనటువంటి బాధ్యతారాహిత్యాన్ని మనం ప్రోత్సహించినట్లైతే, ఈ రోజున్న పాలకులు కావచ్చు, రేపు వచ్చే పాలకులు కావచ్చు వారి దాష్టీకాలు సామాన్యుల మీద పెరిగిపోతాయి. కాబట్టి సభకు సమాచారాన్ని పూర్తి స్థాయిలో ఇప్పించమని మాత్రమే నేను మీ ద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER: If you want some specific information, please sit with the Minister. I will ask the Minister to give information to you. Minister is extremely concerned about security of the persons concerned. That is the reason why she is not giving.

SRI AKBARUDDIN OWAISI: It is a open secret. My only submission is that if any individual is provided with security, it is open. It is not a hidden security which is being provided to anybody. Every District Headquarters has the information of all the Leaders who have been given security. Where is it hidden?

According to the rules, when a question is submitted, whether it is admitted or rejected, it is a prerogative of the Speaker. When a question is admitted, a proper reply is a must. When security has been provided to any individual, it is widely published. Everybody knows that so and so person has the security. Without a proper answer being given, how we ask the supplementary questions? That's why we are asking for postponement of the question.

(INTERRUPTIONS)

You see the question and then call the person who has given the question and it could be decided whether the question could be admitted or not or the form of the question needs to be changed.

MR. SPEAKER: That is enough. I will go through the rules. Minister is telling that it is for the security reason, she can't ……

(INTERRUPTIONS)

One minute. Let me go through in Tea Break. I will get back.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, సభలో వివిధ రాజకీయ పక్షాల వారు వున్నారు. వాళ్లందరి మూడ్ తీసుకోండి. దేశ సమగ్రతకు భంగం వాటిల్లేదైతే భారతీయుడిగా నేనే ముందు అడగను. కాని, ఆంధ్ర రాష్ట్రములో ఎంత మంది అల్లుళ్లకు, బావ మరదులకు, తమ్ముళ్లకు వున్నటువంటి సెక్యూరిటీకి సంబంధించి పేపర్లలో పాతాక

శీర్షికలు వున్నాయి. కాని ఎన్నికైన ప్రజాప్రతినిధులను ప్రభుత్వం భయపెట్టే దిశగా ఈ రోజు చేస్తుంటే, తమరు సభాపతిగా ఈ రోజు ఇంటర్‌వీన్ కావాల్సినటువంటి అంశం.

ఉ.11.30

ఇటువంటి దురదృష్టకరమైన ట్రెండ్ ప్రివేల్ అయితే శాసనసభకు ఎన్నిక కావడం కూడా అనవసరం అని ప్రజల్లోకి వెళుతుంది. అధ్యక్షా, తమరు అనుమతిస్తే, సభలోకి రాకముందు నాకొచ్చిన సమాచారాన్ని చెబుతాను.

(అంతరాయం)

MR.SPEAKER: You help me to take a decision. You have given your information. Please take your seat.

(అంతరాయం)

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా సమాధానం చెప్పాను. కమిటి ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమావేశమవుతుందని, కమిటి నిర్ణయం ప్రకారం సెక్యూరిటీ ప్రొవైడ్ చేస్తామని చాలా క్లియర్‌గా చెప్పాను. సభలోని వ్యక్తులకు ఎవరికి ఎంత సెక్యూరిటీ ఇవ్వాలి అనే అంశాన్ని ఖచ్చితంగా తెలపలేమని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

SRI P. KESHAV: A submission to the Chair Sir. I am asking about the procedure. Take the opinion of the House.

MR. SPEAKER: Let me go into the aspects of it and then I will take a decision.

(అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, సభలోని సభ్యులందరి అభిప్రాయం తీసుకొని మూడ్ ఆఫ్ ద హౌజ్‌ని నిర్ణయించండి.

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: He is the Chief Whip Sir. How can he say such a thing?

SRI P.KESHAV: It is a question of prerogative of the House. It is a contempt of the House.

MR.SPEAKER: Keshav garu let me see the rule position also. Please sit down. The Minister is saying with concern that if she gives the information to the House, it could be a threat to the persons. I will go through the rules and get back to the House after the tea break.

SRI AKBARUDDIN OWAISI: You give a ruling that the question is postponed till you give a ruling.

MR.SPEAKER: Yes, the question is postponed till I give a ruling. Yes now, zero hour.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను శాసనసభలో పొరపాటున కూడా వాడనటువంటి, ఒక అభ్యంతరకరమైన మాటను సభలో వాడినట్లుగా ఒక దినపత్రికలో ప్రచురించబడింది. ఒక దిన పత్రికలో చాలా ప్రముఖంగా నా ఫోటో వేసి, చాలా చక్కగా ప్రచురించారు. దానిపై నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్: మీరు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ నా దగ్గర ఉంది. It is under my active consideration. I will take appropriate action.

## జీరో అవర్

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, కృష్ణా జిల్లాకు చెందిన శ్రీ షేకు తాజబాబు అనే వ్యక్తి, స్కూల్ అసిస్టెంట్‌గా, రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్నాడు. జి.ఓ.నెం. 610 ని అనుసరించి అతని సొంత జిల్లా అయిన కృష్ణా జిల్లాకు తేది.21.07.2009 న రిలీవ్ చేసి, అతన్ని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. తిరిగి రెండవ రోజే అనగా తేది: 22.07.2009 న ట్రిబ్యునల్ ఉత్తర్వులు ఓ.ఎ.నెం. 830/2009, తేది: 22.07.2009 ప్రకారం, పాఠశాల విద్యాశాఖ కమీషనర్ గారు, ప్రభుత్వం తరపున కోర్టుకు సమాధానం చెప్పకుండా, ఆర్.సి.నెం. 4325/డి. 2-3-2009, తేది: 04.08.2009 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసి, రంగారెడ్డి జిల్లా, హిమాయత్ నగర్‌లో అతని వృత్తిని కొనసాగించుటకు అవకాశం కల్పించారు. ఆ విధంగా చేయడం జి.ఓ.నెం.610 కి పూర్తి విరుద్ధం. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. వారు తీసుకున్న నిర్ణయం, రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న 500 మంది ఉపాధ్యాయులకు ఎఫెక్ట్ అవుతున్నందు వల్ల, ఎఫెక్ట్ అయిన 500 మంది ఉపాధ్యాయులు చాలా బాధ పడుతున్నారు. కమీషనర్ గారు ఈరోజే ఉత్తర్వులు ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. కాబట్టి, మంత్రిగారు జోక్యం చేసుకొని, కమీషనర్‌గారు ఉత్తర్వులు ఇవ్వకుండా 610 జి.ఓ ప్రకారం, రాష్ట్రపతిగారి ఉత్తర్వులను అనుసరించి, తగు చర్యలు తీసుకొని 500 మంది ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా చూడాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు తక్షణమే జోక్యం చేసుకొని, ఉత్తర్వులు ఇవ్వకుండా ఆపాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాలను నోట్ చేసుకున్నాను. తిరిగి వారికి జవాబు పంపించడం జరుగుతుంది.

డా. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, దేశంలో చాలా ప్రాంత్రాల్లో స్వైన్ - ఫ్లూ క్రమ, క్రమంగా వ్యాప్తి చెందుతోంది. ఇప్పటికే దేశంలో నల్గురు ఈ వ్యాధితో మరణించారు. మన రాష్ట్రంలో కూడా కొంతమంది స్వైన్-ఫ్లూ తో బాధపడుతున్నారు. మనకు సమీపంలో ఉన్న ముంబాయి, పూనే రాష్ట్రాల్లో కూడా కొంతమంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లుగా నమోదయ్యింది. ఈ నేపథ్యంలో వ్యాధి నివారణకు తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ప్రభుత్వంపై ఉంది.

మిస్టర్ స్పీకర్ ః జయప్రకాష్ నారాయణగారూ, స్టేట్‌మెంట్ ఈజ్ రెడీ. I think MIM has raised the issue and the BJP has also raised the issue. The Statement is ready. Today or tomorrow, the Government will make a Statement on that.

డా.జయప్రకాష్ నారాయణ్ ః అధ్యక్షా, హెల్ప్‌లైన్ ను ప్రారంభించమనండి. ప్రతి జబ్బు కూడా స్వైన్-ఫ్లూ అనుకోవలసిన అవసరం లేదు. ఏ జబ్బు వచ్చినా అది స్వైన్-ఫ్లూ ఏమో అనే సందేహాలు వస్తున్నాయి. మన రాష్ట్రంలో ఉన్న ఐ.పి.ఎమ్ లో టెస్టింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయండి. ప్రతి చిన్న విషయానికి ఇతర రాష్ట్రాలలోని ఇనిస్టిట్యూట్స్‌కు టెస్టింగ్‌కు వెళ్లడం కష్టం అవుతోంది. కాబట్టి, మన రాష్ట్రంలో టెస్టింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయండి. ట్యాబ్లెట్, క్యాప్సిల్స్‌ను తగిన సంఖ్యలో మన రాష్ట్రంలో సేకరించి సిద్ధంగా ఉంచమనండి. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను, నగరంలో మరియు పట్టణ ప్రాంతాలలో పందుల పెంపకాన్ని వెంటనే ఆపి, పందులను రాష్ట్రంలో తొలగించే ఏర్పాటు చేయండి. వెంటనే తగు చర్యలను చేపట్టమని, తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు జయప్రకాష్ నారాయణ్ గారు చెప్పిన స్వైన్-ఫ్లూకు సంబంధించి స్టేట్‌మెంట్‌ను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారు చేసిన సూచనలన్నింటినీ కూడా దృష్టిలో పెట్టుకొని, సమగ్రమైన సమాధానం వారికి పంపడం జరుగుతుంది.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (సూర్యాపేట)ః అధ్యక్షా, మన రాష్ట్రమంతా కరవులో వుంది. కరవు కాలంలో ప్రత్యేకంగా మంచినీరు కూడా లేదు. నేను, జానారెడ్డిగారు, మా జిల్లాకు సంబంధించిన మంత్రి వెంకట్‌రెడ్డిగారు ముగ్గురం కలిసి కనీసం వారం రోజులకైనా మంచినీటిని నాగార్జున సాగర్ నుండి మరియు ఎ.ఎమ్.ఆర్ ప్రాజక్టు నుండి చెరువులకు సరఫరా చేయమని ముఖ్యమంత్రి గార్కి రిప్రజెంట్ చేశాం. ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించారు. నేను తమరి ద్వారా మంత్రిగారిని అడిగేదేమిటంటే, త్వరగా నీటిని సరఫరా చేస్తే, పశుగ్రాసం పెంచుకొనే ప్రయత్నం అయినా మేము చేస్తాం. కరవుతోబాటు మంచినీటి ఎద్దడి చాలా ఉంది. కాబట్టి, కాల్వలకు నీటి సరఫరా చేయాలని కోరుతూ, ఎప్పటిలోపుగా నీటి సరఫరా చేస్తారో తెలుపవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.11.40

SRI PONNALA LAKSHMAIAH: This matter has already been noted sir. This is under active consideration and shortly a decision will be taken.

శ్రీ కె. శ్రీనివాసులు (కోడూరు): అధ్యక్షా, ఈ రోజు తిరుపతి పట్టణం రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఒక ప్రసిద్ధమైన ప్రాంతము. అందులో తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ సంస్థలైన ఎస్‌విఎస్ ఆర్ట్స్ కాలేజి గాని, శ్రీ పద్మావతీ జూనియర్ కాలేజీ గాని, డిగ్రీ కాలేజీ గాని వాటిల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మొదటి సంవత్సరం ప్రవేశం అయినాక ఎగ్జామ్ అయినాక, ఫెయిల్ అయ్యాక హాస్టల్సులో పర్మిషన్ ఇవ్వడం లేదు. దీని వల్ల జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం చదవలేక హాస్టలు వసతి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి, ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్సులో పునరావాసం కల్పించాలని మీ ద్వారా సంబంధిత మంత్రి గారికి మనవి చేస్తున్నాను. అలాగే తిరుపతి పట్టణంలో హాతీరామ్‌జీ మఠానికి చెందిన భూములు చాలా అన్యాక్రాంతం అయ్యాయి.

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్లో ఒక్క సమస్య గురించే ప్రస్తావించాలి. దానికి ఆన్సర్ వస్తుంది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. వారికి తప్పని సరిగా ప్రభుత్వం నుంచి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ పి. విష్ణువర్ధన్‌రెడ్డి (జూబిలీహిల్స్): అధ్యక్షా, ట్విన్ సిటీస్‌లో లా అండ్ ఆర్డర్ ఎంతఘోరంగా అయి పోయిందంటే ఒక ఎమ్మెల్యే సమక్షంలో అంటే నా సమక్షంలోనే చిన్న శ్రీశైలం యాదవ్ అనే రౌడీషీటర్ మా కార్య కర్త భవానీశంకర్ అనే ఆయన మీద చెయ్యి చేసుకున్నాడు. మేము పోయి ఆపితే కూడా మమ్మల్ని వల్గర్‌గా మాట్లాడటం జరిగింది. అక్కడ స్థానికంగా పోలీసులు వుండి కూడా ఏమీ చెయ్యలేకపోయారు. అతని మీద ఒక సెక్షనులో కేసు బుక్ చేసి, దెబ్బలు తిన్న వ్యక్తి మీద కూడా అనే సెక్షనుపై కేసు బుక్ చేశారు. ఆల్‌రెడీ ఈ రౌడీ షీటరును ఆర్మ్స్ యాక్టు కింద అరెస్టు చేయడం జరిగింది. ఇదే భవానీశంకర్, సోషల్ వర్కర్ గారి మీద నాలుగు సార్లు ఎటాక్ చేయడం జరిగింది. ఇంతకు ముందు జానా రెడ్డి గారు హోం మినిస్టరుగా వున్నపుడు వీరి భద్రత గురించి అడగటం జరిగింది. కాని గవర్నమెంటు ఏ మాత్రం చర్య తీసుకోలేదు. ఇప్పుడైనా ఆ యొక్క రౌడీషీటరు మీద కేసు బుక్ చేసి, రాబోయే రోజులలో ఇటువంటివి కాకుండా చూడాలని హోం మినిస్టరు గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత : గౌరవ శాసన సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా. తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. గోవర్ధన్ (కామారెడ్డి): అధ్యక్షా, కామారెడ్డి నియోజకవర్గం తిమ్మప్పల్లి గ్రామంలో తిమ్మప్పల్లి నారాగౌడ్ అనే 45 సంవత్సరాల వ్యక్తి జూన్ 11వ తేదీన కంపెనీ వీసా మీద సౌదీ అరేబియా వెళ్లాడు. జూన్ 17వ తేదీన అక్కడ అతడు చనిపోవడం జరిగింది. ఈ రోజు వరకూ ఆ డెడ్ బాడీ రాలేదు. డెడ్ బాడీ కోసం అక్కడున్న కంపెనీ వాళ్లతో ఎన్నిసార్లు సంప్రదించినా పంపిస్తామని చెబుతున్నారు గానీ, ఇంతవరకూ పంపలేదు. ఈ నెల 21, 22 తేదీలలో రంజాన్ మాసం ప్రారంభమవుతుంది అధ్యక్షా. అలా రంజాన్ మాసం ప్రారంభమైతే అక్కడ నుండి డెడ్‌బాడీలను పంపించే పరిస్థితి ఉండదు. ఇంకో రెండు మాసాలు ఆలస్యం అయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి దయచేసి మంత్రి గారు జోక్యం చేసుకుని, 20వ తేదీలోగా ఆ డెడ్‌బాడీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : గౌరవ సభ్యులు గోవర్ధన్ గారు చెప్పినది నోట్ చేసుకున్నాము. వారు పూర్తి వివ రాలు మాకు తెలియజేస్తే, వెంటనే చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. తిరిగి వారికి జవాబు పంపించడం జరుగుతుంది.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి (వనపర్తి): సార్. మన రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టేడి యాలు ఉన్నాయి సార్. ప్రత్యేకించి హైదరాబాదులో గత ప్రభుత్వ హయాంలో ఇంటర్నేషనల్ స్థాయిలో స్టేడి యాలు కట్టడం జరిగింది. దురదృష్టవశాత్తూ అవి ఉపయోగంలో లేవు. పార్టీ సమావేశాలు, పెళ్లిళ్లు వంటివి అందులో జరుగుతున్నాయి. లేక లేక ఒక ఇంటర్నేషనల్ స్థాయి క్రీడ ప్రపంచ బాడ్మింటన్ పోటీలు వస్తే చాలా

బాగా జరుగుతాయని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈవేళ న్యూస్ పేపరు చూస్తే ఇంగ్లండుకు చెందిన టీమ్ 10 మంది టీము, ఇద్దరు కోచ్‌లు కూడా వాపస్ వెళ్లిపోయారంటున్నారు సార్.

(ఇంటరప్షన్)

మధ్యలో మంత్రులు మాట్లాడుతున్నారు. మంత్రి గారు స్ట్రెయిట్ ఫార్వార్డ్‌గా మాట్లాడమంటున్నారు. అంత టాలెంటెడ్ కాదు సార్ నేను. అమ్మా, నేను స్ట్రెయిట్ గా అడుగుతున్నాను, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టేడియాలు మనకు ఉన్నాయి. అనేక ఏళ్లుగా అక్కడ ఈవెంట్స్ ఏమీ జరగడం లేదు. లేక లేక ఒక ప్రపంచ స్థాయి ఈవెంట్ వచ్చింది. 10 మంది క్రీడాకారులు వెళ్లిపోయారు. ఇద్దరు కోచ్‌లు వెళ్లిపోయారు. ఏం జరిగింది? ప్రభుత్వం వారికి ఏమైనా నమ్మకం కలిగించిందా? కలిగించలేదా? ఒకవేళ కలిగిస్తే ఏం చేశారు? ఎందుకు వాళ్లు వెళ్లిపోయారు? చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనిని కూడా మంత్రులు జీర్ణం చేసుకోలేకపోతే, we must pity them.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, పెద్దలు రావుల చంద్రశేఖర రెడ్డి గారు చెప్పినట్లు రాష్ట్రంలో అనేక క్రీడా ప్రాంగణాలున్నాయి. ప్రపంచ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమవుతున్నాయి. దీనికి సంబంధించి దాదాపు 40 దేశాల నుంచి క్రీడాకారులు రావడం జరిగింది. వారందరికీ కూడా అవసరమైన భద్రతా చర్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా ఒక దేశం టీమ్ వెనక్కి వెళ్లిపోవడం పూర్తిగా అది వారి స్వవిషయం. దానిలో మన రాష్ట్రానికి గాని, భారతదేశానికి గాని సంబంధం లేదు. పూర్తి భద్ర తను, పూర్తి రక్షణను అన్ని దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులకి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఇవ్వడానికి సిద్ధంగా వుంది. అన్ని ఏర్పాట్లూ కూడా పూర్తి అయ్యాయి అధ్యక్షా. మిగిలిన సమాచారం ఏదైనా సభ్యులకు అవసరమైతే తప్పకుండా వారికి అందజేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. శ్రీనివాసరావు(భీమిలీ): అధ్యక్షా, విశాఖ జిల్లాలో 4 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ప్రత్యేకించి అనకాపల్లిలో 13 వేల మంది సభ్యులతో దాదాపు 10 వేల హెక్టార్ల సాగు విస్తీర్ణంలో 1939లో కోఆపరేటివ్ సెక్టా రులో షుగర్ ఫ్యాక్టరీ పెట్టారు. 2002-03, అలాగే 2003-04 సంవత్సరాలలో ప్రభుత్వ క్రషింగ్ ఆపివేయడంతో అక్కడి విస్తీర్ణం తగ్గడం దానితో క్రషింగ్ చేసే కెపాసిటీ తగ్గిపోవడం జరిగింది. 2008-09కి సంబంధించి దాదాపు 40 వేల టన్నుల క్రషింగ్ అయ్యింది. రూ.60 లక్షలు పేమెంట్ ఇంకా రైతులకు రాలేదు. ఇందాకనే ఇండస్ట్రీస్ మినిస్టరు గారు మాట్లాడుతూ ఖాయిలా పడ్డ పరిశ్రమలను ఆదుకుంటామని చెప్పారు. మరో పక్క రాష్ట్రంలో కరువు కూడా చాలా తీవ్రంగా వుంది. రైతులు కూడా చాలా బాధ పడుతున్నారు. కాబట్టి ఆ రూ.60 లక్షల పేమెంటు వెంటనే ఇప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా ఈ సంవత్సరం క్రషింగ్ గురించి ప్రభుత్వం వద్ద ఫైలు పెండింగ్ ఉంది. పాజిటివ్‌గా డెసిషన్ తీసుకుని ఆ ఫ్యాక్టరీని రక్షించాలని కోరుతు న్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : నోట్ చేసుకున్నాం అధ్యక్షా. త్వరలోనే సమాధానం పంపించడం జరుగు తుంది.

శ్రీ టి. హరీష్‌రావు : ఇది ఒక గ్రామానికి సంబంధించిన సమస్య. ఒక్కరిదే అనుకోకూడదు. వరంగల్ జిల్లాకు చెందిన లక్ష్మయ్య గారు, సురేఖ గారు మంత్రులుగా వున్నారు. కొద్దిగా వారు నోట్ చేసుకుని పరిష్కారం చెయ్యాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

మొన్న ఈ సహకార వ్యవసాయం మీద రఘునాథ్‌పల్లి మండలం, ఇబ్రహీంపూర్ గ్రామస్థులు ఒప్పుకున్నారని తెలిసి, అది వాస్తవమా కాదా అని తెలుసుకోడానికి 8వ తేదీ టిఆర్ఎస్ పార్టీ తరపున శాసన సభ్యులం ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది. ఆ గ్రామస్థులంతా సహకార సేద్యం మాకు వద్దు గాని, మీ క్రింది సహకారం మాత్రం మాకు అందించండి అని వారి ఆవేదనను తెలిపారు. ఆ విషయాలను వారి దృష్టికి తెస్తున్నాను, దయ చేసి పరిశీలించాలని కోరుతున్నాను.

ముఖ్యంగా అక్కడి పంట పొలాలకు వెళ్లి చూస్తే కరెంటు సమస్య చాలా తీవ్రంగా వుండి, లో వోల్టేజి వుండి, సరఫరాలో అంతరాయాలుండటం వల్ల పంట పొలాలు ఎండిపోయి వున్నాయి. మాకు సరైన కరెంటు ఇవ్వండి, లో వోల్టేజిని నివారించండి అని కోరారు. అదే విధంగా ఆ గ్రామానికి అడాప్షన్ బ్యాంకుగా వైశ్యాబ్యాంకు, రఘునాధ్‌పల్లి వుంది. వారు ఏ మాత్రం క్రాప్‌లోన్సు ఇవ్వడం లేదు. చాలా ఇబ్బందిగా వుంది, క్రాప్ లోన్స్ ఇప్పించమని కోరారు. అదే విధంగా ఆ గ్రామంలో గత వేసవిలో వడగళ్ల వాన వచ్చి పంటలు నష్టపోవడం జరిగింది.

ఉ.11.50

ఒక్క రూపాయి కూడా నష్టపరిహారము రాలేదు. కావున వెంటనే నష్టపరిహారము ఇప్పించాల్సిందిగా వారు కోరారు. గ్రామానికి సింగల్‌ఫేజ్ కరెంటు ఎన్నికల ముందు 24 గంటల సేపు వచ్చింది. ఎన్నికలు అయిపోయిన తరువాత ఈ సింగ్ ఫేజ్ కరెంటు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు రావడం లేదు. ఎన్నికల ముందు సరఫరా చేసినట్లుగానే ఇప్పుడు కూడా సింగల్ ఫేజ్ కరెంటు ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే మాకు సహకార వ్యవసాయం వద్దు అని చెపుతున్నారు. ఈ నాలుగు సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామస్తులు కోరారు. దయచేసి మంత్రి గారు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్ష, ఈ సహకార వ్యవసాయం గురించి పత్రికల్లో వచ్చిన వార్తలకు అనుగుణంగా ఆ గ్రామస్థులు ముఖ్యమంత్రి గారిని కలిసిన నేపథ్యంలో చాలా రాజకీయ పార్టీలు....

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు: మీరు చేస్తారా చేయరా చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : చేస్తాము. చెపుతాము. మీరు ఆ గ్రామానికి వెళ్లివచ్చి ఈ ఈ సమస్యలు ఉన్నాయని చెపితే మేము చేస్తామని, లేకపోతే చేయమని చెప్పాలా? దానికి ఎందుకు వెళ్ల వద్దో మీరు చెప్పారు. ఎందుకు వెళ్లాలో నేను చెపుతున్నాను. చెప్పిన తరువాత ప్రభుత్వం ఏమి చేస్తుందో చెపుతుంది. వారు, ఆ గ్రామంలో ఈ సమస్య ఉందని చెపితే, ఖచ్చితంగా నోట్ చేసుకొని తప్పని సరిగా దానిపైన చర్య తీసుకొంటాము. సహకార వ్యవసాయం పై వెళితే ఇవి అన్నారు. సహకార వ్యవసాయంపై అసలు ఎందుకు వెళ్లాల్సి వచ్చింది. సహకార వ్యవసాయంపై ప్రభుత్వం ఏమి చెప్పింది అవన్నీ ప్రక్కన పెడదామంటే, కేవలం ఈ నాలుగు సమస్యల

పైనే వారు అడగాల్సి ఉండేది. పవర్, అడాప్షన్ ఆఫ్ బ్యాంక్, హెయిల్ స్టార్మ్ గానీ, సింగల్ ఫేజ్ ఈ నాలిగింటి వీటి గురించి ఖచ్చితంగా అడిగితే, ప్రభుత్వం పరిశీలిస్తుందని, తరువాత సమాధానం పంపిస్తామని చెపుతాము. కానీ పోయింది ఒక ప్రశ్న వచ్చింది మరో ప్రశ్న.. ప్రమత్వం ఏదో తప్పులు చేస్తోందన్న విధంగా చిత్రీకరించే కార్యక్రమం సరైంది కాదు. ఇది స్వచ్ఛందం. ఇది ప్రయోగాత్మకము, నిర్బంధం అన్నది లేనే లేదు. దీన్ని ఆసరాగా తీసుకొని రెచ్చగొడితే ఎట్లా?

MR. SPEAKER: Ministers should help me to run the House and not to disturb the House. Now please take your seat. Please, please.....

جناب محمد مقتدا خاں: جناب اسپیکر صاحب ! میں مصنوعی دودھ کی تیاری کے مسئلہ کے بارے میں کہنا چاہتا ہوں کہ تمام ٹی وی چینلوں پر یہ بتایا گیا ہے کہ ممبئی اور دہلی میں لاکھوں لیٹر یوریا، دودھ کے نام پر پاکٹوں کے ذریعہ فروخت کیا گیا، اور لاکھوں لیٹر 'دودھ' ضبط بھی کیا گیا، اور ان لوگوں پر کئی کیس بک کئے گئے ۔ مصنوعی دودھ کی تیاری سے چھوٹے چھوٹے معصوم بچوں کی صحت متاثر ہو رہی ہے، اور اس کی وجہ سے آنے والے دنوں میں کئی لوگوں کی موت واقع ہونے کا اندیشہ ہے ۔ اس مصنوعی دودھ کے استعمال کی وجہ سے بچوں اور ضعیف لوگوں کی ہڈیاں بھی متاثر ہو رہی ہیں، اور کئی لوگ بیماریوں میں مبتلا ہو رہے ہیں۔ میری آپ کے ذریعہ حکومت سے درخواست ہے کہ پاکٹوں کے ذریعہ دودھ فروخت کرنے والے ڈائریز کے پاکٹوں کو فوڈ کنٹرول کے ذریعہ چیک کیا جائے، اور بغیر فوڈ کنٹرول کے ان کو پاکٹوں کے ذریعہ دودھ بیچنے کی اجازت نہ دی جائے ۔ عنقریب رمضان اور دیوالی کی عیدیں آنے والی ہیں ،جن میں لاکھوں لیٹر دودھ استعمال ہوتا ہے ۔ اگر ان موقعوں پر مصنوعی دودھ فروخت کیا گیا تو ہمارے معصوم بچوں اور ضعیف لوگوں کی صحت متاثر ہو سکتی ہے، اور ان کی موت بھی واقع ہو سکتی ہے ۔ لہذا میری آپ سے درخواست ہے کہ جتنے بھی ڈائریز پاکٹوں کے ذریعہ دودھ فروخت کرتے ہیں، ان کی جانچ کروائی جائے، اور اس کے بعد ہی ان کو وہ دودھ فروخت کرنے کی اجازت دی جائے ۔ شکریہ۔

శ్రీ కె. పార్థసారధి :అధ్యక్షా, నోట్ చేసుకొన్నాను. తప్పకుండా సమాధానం పంపిస్తాను. చర్యలు కూడా తీసుకొంటాను.

SRI MOHD.MUQTADA KHAN: Sir, the issue raised by me is very important.

MR.SPEAKER: That is very important. That is why I have asked the Minister to take immediate action.

శ్రీ జీ. మల్లేష్ : అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలోని అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలో సింగరేణీ బొగ్గు గనులు ఉన్నాయి. సింగరేణీ యాజమాన్యం 'ఓపెన్ క్యాస్ట్ బొగ్గు గనుల' పేరుతో అనేకమైన పట్టణాలను 'బొందల గడ్డలుగా' మార్చే ఒక ప్రణాళికను తయారుచేసి అమలు చేస్తున్నది. దీంట్లో భాగంగా బెల్లంపల్లి, ముత్యంపల్లి, కాశీపేట, శ్రావణపెల్లి, జెండ్లవెంకటాపురం, కళ్యాణ ఖని, ఉందారం లాంటి ప్రాంతాల్లో దీన్ని అమలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఓపెన్ క్యాస్ట్ బొగ్గు గనుల త్రవ్వకాల పేరుతో, వ్యవసాయ భూములను, గృహాలను నేలమట్టం చేయకుండా నిలుపు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. బొగ్గు కావాల్సిందే. అయితే, అండర్ గ్రౌండ్ మైన్స్ నుండే బొగ్గుని త్రవ్వాల్సి ఉంది. ప్రజలు లేని చోట, అడవుల్లో ఎక్కడైన ఓపెన్ కాస్ట్ మైనింగ్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. ప్రజలు నివాసం ఉండే చోట్ల ఈ త్రవ్వకాలు

చేయడం వల్ల గ్రామాలకు గ్రామలు బొందలగడ్డ మాదిరిగా తయారౌతాయి. కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. చాలా తీవ్రమైన ఆందోళన ఈ నాలుగు జిల్లాల్లో ఉంది.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. ఓపెన్‌క్యాస్ట్ మైనింగ్ విషయమై వారు ప్రస్తావించారు. దీని పైన ప్రభుత్వం నుండి సమగ్రమైన సమాచారాన్ని వారికి పంపించే ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ(నిజామాబాద్-అర్బన్): అధ్యక్షా, నిజామాబాద్ సరిహద్దులో, మహారాష్ట్రలోని ధర్మాబాద్ తాలుకాలోని నాయాగామ్ దగ్గర పెద్ద ఆల్కహాల్ ఫ్యాక్టరీ ఉంది. దాని నుండి వచ్చే వ్యర్థాలను, కాలుష్య పదార్థాలను గోదావరి నదిలో వదలడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిజామాబాద్‌లో ఉన్న ఎస్.ఆర్.ఎస్.పి. రిజర్వాయర్ లో ఉన్నటువంటి 'ఎమ్‌సా' ఫ్లోరైడ్ రహిత నీటికి సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, అదే విధంగా, అలీసాగర్ ద్వారా సాగునీటితోబాటు త్రాగునీటిని కూడా నిజామాబాద్‌కి ఇచ్చే లిఫ్టింగ్ పాయింట్ దగ్గరకు, ఈ కాలుష్య జలాలు రావడం వల్ల అక్కడ ప్రమాదకరమైన పరిస్థితి ఉంది. ఇది ప్రభుత్వ దృ ష్టికి వచ్చిందా? వీటి విషయంలో ఎటువంటి నివారణ చర్యలు తీసుకొంటున్నారో చెప్పాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలించి, వారం రోజుల్లో వారికి రిప్లై ఇవ్వడం జరుగుతుంది.

మిస్టర్‌స్పీకర్: పిటీషన్. We will be accepting petitions also restricting to two or three petitions a day. కాబట్టి, పిటీషన్స్ ఇచ్చే వారు ఇవ్వండి.

## అర్జీల సమర్పణ

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి :అధ్యక్షా,ఈ 13వ శాసనసభలో ఇది మొదటి పిటీషన్. నా నియోజకవర్గమైన వనపర్తిలో 429 మంది 'రాజీవ్ స్వగృహ' పథకం క్రింద ఇళ్లు కావాలని మూడు వేల రూపాయల చొప్పున ఒక్కొక్కరు రెండు సంవత్సరాల క్రితం చెల్లించారు. ధరఖాస్తు ఫీజు క్రింద రూ.250లు చెల్లించారు. ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వాన్ని ఆదేశించాలని తమరిని కోరుతున్నాను.

(పిటీషన్‌ను గౌరవ సభాపతికి పంపించడం జరిగింది.)

మ. 12.00

శ్రీ జి. జయపాల్ యాదవ్ (కల్వకుర్తి): అధ్యక్షా, నా నియోజక వర్గంలో కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు, మాడుగుల , నల్గొండపల్లి రామన్ పాడు రిజర్వాయరు నుంచి మంచి నీటి పథకం

2003 లో ప్రారంభమైంది. కృష్ణా వాటర్ సాగర్ నుంచి ఒక ఫేజ్ మంజూరు అయింది. ఫస్ట్ ఫేజ్ కంప్లీట్ అయింది. రెండు ఫేజ్‌లను శాంక్షన్ చేయడం జరిగింది. ఒక ఫేజ్ శాంక్షన్ కావడమే కాదు. పనులు కూడా పూర్తయ్యాయి. రెండవది మా నియోజక వర్గానికి సంబంధించింది.

(పిటీషన్‌ను గౌరవ సభాపతికి పంపించడం జరిగింది.)

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, ఇది గౌరవ హోం మినిస్టరు గారికి సంబంధించింది. నేను వారికి దీనిని పాసాన్ చేస్తాను. 24.7.2009 నాడు ప్రభుత్వం మానవతా కోణంలో జీవిత ఖైదీలను విడుదల చేయడం కోసం జీవో.338 ని జారీ చేసింది. ఆ జీవోలో పేజ్ నెం . 3 లో మంత్రి గారికి చెప్పడం జరిగింది. Prisoners convicted on murder of public servants on duty అనేది ఏదైతే రాసుందో దానికింద గౌరవ సర్పంచులను, గౌరవ ఎమ్‌పిటిసి లను , వార్డు మెంబర్లును కూడా తీసుకుని సర్పంచుల కేసులలో కూడా దీనిని వర్తింపజేస్తాము అన్నారు కాబట్టి, వారికి యిది వర్తింపదనే మాట చెప్పడానికి ఈ విషయం చెబుతున్నాను. గౌరవ ఎమ్మెల్యేలు, గౌరవ పార్ల మెంటు సభ్యులు మాత్రమే వుంటారు కాబట్టి , 15 ఆగస్టుకు రిలీజ్ చేయబోతున్నారు కాబట్టి, దయచేసి కరీంనగర్ జిల్లాకు చెందిన తిమ్మాపూరు మండలం ఇది ఒక ఉదాహరణ కాబట్టి అక్కడ కూడా దీనిని వర్తింప జేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

MR. SPEAKER : You send me the petition.

Now Tea Break for 10 minutes.

(The House then adjourned for Tea Break at 12.02 pm for 10 minutes )

## (The House Re-assembled at 12-22 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)

MR.DEPUTY SPEAKER: We are going to the Demands first.

SRI AKBARUDDIN OWAISI: I just want to make one submission. The Hon'ble Legislative Affairs Minister has moved the Privilege Motion in this House. I would like to have a clarification. In what capacity has he moved the Privilege Motion? I want to get the clarification, whether he moved the said motion in the capacity of a Member or a Minister? As a Member he is not supposed to move the motion because he is not a Member of this House. Whether he moved the Privilege Motion as Minister, this needs to be clarified.

MR.DEPUTY SPEAKER: I will just get back to you on that. Now, we will move the demands. Now the Minister for Roads and Buildings will move the Demand.

2009-2010 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై – (నాల్గవ రోజు ఓటింగు)

అభ్యర్థన నెం. XI (11) – రోడ్లు, భవనాలు, ఓడరేవులు

అభ్యర్థన నెం. XXXIII (33) – పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల

అభ్యర్థన నెం. XXXIV (34) – చిన్న తరహా నీటి పారుదల

అభ్యర్థన నెం. XXXV (35) – ఇంధనం

SMT.GALLA ARUNA KUMARI: (MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 3428,97,10,000/- under Demand No. XI (11) - Roads, Buildings and Ports".

SRI PONNALA LAKSHMAIAH (MAJOR AND MEDIUM IRRIGATION) : Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 20641,25,36,000/- under Demand No. XXXIII (33) Major and Medium Irrigation".

SMT. SUNITHA LAXMA REDDY(MINISTER FOR MINOR IRRIGATION): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1693,37,12,000/- under Demand No. XXXIV (34) - Minor Irrigation".

SRI ANAM RAMA NARAYANA REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): On behalf of Hon'ble Chief Minister Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 6258, 40, 43,000/- under Demand No. XXXV (35) - Energy".

MR.DEPUTY SPEAKER: All the demands moved. Cut Motions No.94 to 162(అనుబంధము -1) are deemed to have been moved. I will just get back to you on that. It is further to what our friend has mentioned.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Yes Sir. My submission is very simple. Any Member from which House they may come from, he/she has to give a notice in the concerned House. The Chairman or the Speaker of the House may refer the same to the other House for further elaboration on that. But the Member can't directly give the same in the other House. That is not the procedure. Otherwise inter- House problems may start.

MR.DEPUTY SPEAKER: What the Hon'ble Speaker has decided that he will go through the petition directly and then come back to the House. I will certainly get back to you. I will clarify you on that. We will go to the short discussion on the price rice do. You want to clarify on the issue Rosaiah garu.

SRI K. ROSAIAH: It is under consideration. కాని నా సబ్‌మిషన్ ఏమంటే నేను ఆ హౌస్‌లో ఉన్నప్పటికీ కూడా మంత్రిగా నేను ఇక్కడ మాట్లాడిన మాటలను వక్రీకరించి అనని మాటలను ప్రచురించటం జరిగింది. నేను ఈ సభలో మంత్రిగా యాక్ట్ చేయటానికి నిబంధనలు అనుమతించాయి. లేకపోతే నేను ఇక్కడ మాట్లాడటానికే అవకాశం లేదు. ఎమ్.ఎల్.సి. అంటే అక్కడే మంత్రి ఇక్కడ మంత్రి కాదని కాదు. అందువల్ల నేను మూవ్‌చేసిన ప్రివిలేజ్ మోషన్ it is very much in order. దానిని తమరు పరిశీలనచేసి తగు చర్యలు తీసుకోవలసినదగా, నాకు రక్షణ కల్పించవలసినదిగా కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: Raju garu why should we go deep into the subject? When the matter is under active consideration of the Hon'ble Speaker?

SRI P.ASHOK GAJAPATHI RAJU: A Minister is part of the Executive sir. The privileges are given to the House to protect his rights, to preserve its dignity, to see that Members can work without fear Sir, Executive is different sir. Here it is a peculiar case, because he is a part of the Executive . He represents the Executive in this House and he is the Member of the other House. We cannot interfere with the other House sir.

MR.DEPUTY SPEAKER : I certainly think that there has to be some time spent on this issue. Our opinion will certainly be taken by the Speaker garu. We will go to the Short discussion on the price rice.

(At this juncture, Chandrababu Naidu, Leader of the Opposition, has entered the House. He started pleading with the Chair to give him an opportunity to speak on the subject)

MR.DEPUTY SPEAKER:. You have come late Mr. Chandrababu Naidu garu. I have said the same thing on that.

## లఘు చర్చ

## నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి(కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI: The Hon'ble Minster for Food and Civil Supplies, Legal Metrology and Consumer Affairs has circulated a detailed note on rising price rice of essential commodities in the state sir. Sir, it is true that price situation mainly pertains to these four portfolios. Though the role of other departments is also some what crucial. Sir at the outset, the Hon'ble Minister admits that the price of certain essential commodities such as Super fine rice, red gram dal, had shown an upward trend in the recent past . He also claims that the price for the ground net oil, sunflower oil , Palmolive oil has registered a decrease compared to the corresponding period for the last year. The statement is totally at a variant with what has been admitted by the Hon'ble Finance Minister in the socio economic survey 2008-2009 . I quote from the survey page No. 2 sir.

మ.12-30

I quote from the Survey (Page 2) wherein the Government admits “the average daily retail price of six essential commodities viz. rice, red gram, dal, groundnut, oil, tamarind, red chillies and onions have shown increasing trend during April, 2008 to March, 2009 when compared to the corresponding period of last year”.

Further the Economic Survey points out that ” during the year 2008 and 2009, consumer price indices for industrial workers as well as urban non-manual employees and agricultural labour have been higher than the all-India indices, thereby indicating that inflation rate has been higher in the state than elsewhere in the country.

According to the statement of the Civil Supplies Minister, the price variations for various commodities are quite high. Super fine rice prices are shown to range between Rs. 26 to Rs.2.60 per kg. redgram dal Rs.77 to Rs.90, ground nut oil Rs. 63 and 70, onions Rs. 10.50 to 12, tamarind R. 25 to 43.75, chillies Rs. 52.50 to Rs.66.50 and sugar Rs. 25 to Rs.27 per kg. The Directorate of Economics and Statistics collects the prices of these essential commodities from 102 centres (cities and town) across the State and thus the prices differ from pace to place.

But it is a fact that not only the wholesale prices but also the retail prices of these essential commodities vary drastically from shop to shop, market to market and place to place in the state capital. Even among the various super markets and retail chains such as More, Reliance Fresh, Fresh @ etc. the price variation ns are quite significant. There is, thus no way for the Government or any of its agencies to really pinpoint the prevailing retail prices of essential commodities in Hyderabad or elsewhere in the State.

There are large scale variations in the prices of vegetables since the retailers, hawkers and traders have very less super vision over their activity. The prices are somewhat lower in the vegetable markets and rythu bazaars but they are much higher in the neighbourhood areas since local vendors and hawkers tend to sell at huge margins. Hence, he claims of the Civil Supplies Minister that there is not much increase in the prices of certain vegetable such as brinjal, bhendi, green chillies, bitter gourd , cauliflower, carrot, French beans, beet root kanda etc. sound very hollow.

Even the so called whole sale prices of rice, pulses, edible oils red chillies, onions, sugar and vegetables quoted by the agricultural market committees do not reflect the real prices wince there is lot of corruption in these market committees and the lesser prices are quoted for evading market fees after the staff take bribes from the shop keepers and middlemen. While farmers do not get remunerative prices and are forced to resort to distress sale of their produce, the consumers are made to play through their nose.

Since partial food security is provided to the poorest of the poor and the poorer sections through Rs. Two a kg rice scheme, employment guarantee scheme and Indiramma pensions, it is the middle class which is hit the hardest by the spiraling prices of essential commodities. Even the poor (that is, while ration card holders) as also affected because they have to buy all other commodities (except rice) from the open market at high prices. What they save on rice price is taken away by the high prices of other commodities such as pulses, edible oils, chillies, onions and vegetables.

The State and Central Government employees as well as the state and central public sector employees are insulated from the price rice to some extent as they are given periodic increases in dearness allowances to offset the impact of the rise in consumer price indices. Bu her private sector employees, mostly those working in shops and establishments and smaller firms, do not have the cushion of dearness allowance hikes in their fixed salaries. They suffer a lot due to the inflation sweeping through the markets.

جناب اکبرالدین اویسی: ڈپٹی اسپیکر صاحب! میں یہ بات آپ کے علم میں لانا ضروری سمجھتا ہوں کہ آج جس حساب سے ضروری چیزوں کی قیمتیں آسمان کو چھورہی ہیں، اس کی وجہ سے ایک غریب آدمی کا جینا نہ صرف مشکل و دشوار بلکہ ناممکن ہو چکا ہے، اوراس کو چیک کرنے کے لئے حکومت مکمل طور پرنا کام ہوچکی ہے۔

The Hon'ble Minister has cited several factors for the price rise, such as huge gap between supply and demand this year, kike in the purchasing power of the daily wage earners and labour due to employment guarantee scheme, increase in the minimum wages, insufficient production of commodities vis-à-vis the demand and the higher cost of cultivation of vegetables and food crops due to increase in labour cost and input costs.

It is true that all these factors do play a role in pushing up the prices but it is the responsibility of the government and the regulating agencies and departments to ensure that the prices are kept under check so that the middlemen do not exploit the situation to make extra profits. However, I do not agree with the various reasons cited by the Hon'ble Minister for the increase in the prices of price, pulses, groundnut oil, sugar and other essential commodities. The Minister only seems to justify the rising prices by coming out these reasons that appear so unconvincing.

Never in the past, the government has come out with the breakup of rice output in terms of varieties such as superfine and common rice. Now, going by his reasoning, e can never expect the prices of superfine rice to come down in the future as there would always be a huge gap between the actual availability of the superfine variety and the demand for this variety of rice due to the produce mix of rice produced and the mismatch between demand and supply. Similarly, the factors cited for high prices of pulses, edible oils and sugar do not look convincing.

It stands to reason that if the prices of particular varieties of paddy, pulses, oilseeds and other crops are higher, the farmers would tend to go in for cultivation of these high yielding varieties for better returns. Why would they chose to cultivate low yield varieties that do not fetch them remunerative returns? The present government attaches lot of importance to the agriculture sector and ensures that the farmers get free power, subsidized seeds, adequate supply of fertilisers and pesticides as well as expert advice from the agricultural extension workers and farm scientists on inter cropping, better farm practices to bring down costs and fetch better returns. Yet there is a growing mismatch between demand and supply of various essential commodities.

The Minister has explained the measures taken to control the rising prices of essential commodities. A committee was constituted by the government to monitor the daily retail price of six essential commodities commonly consumed by majority sections of the society. A group of ministers has also been constituted with Ministers of Finance, Agriculture, Home and Food and Civil Supplies to review the price situation. The GOM is supposed to meet regularly and take decisions on the measures to be taken to contain the price rise in the open market.

The measures taken so far do not seem to be adequate or stern enough to induce fear among the hoarders, profiteers, black-marketeers and other black-sheep among businessmen, traders and other middlemen, Rice millers and traders seems to have a free run to fleece other consumers with impunity. The so called checks on them are few and far between. I would like the Civil Supplies Minister to cite all the details of the raids and inspections conducted by various agencies and departments concerned to check hoarding and profiteering by the erring traders and millers.

The so called measures cited by the Minister are only of a general nature and do not give any indication that the government wants to act tough against the traders and middlemen who have a vested interest in pushing up the prices of essential commodities so as to take in higher profits.

I would like to sound a word of caution for the government and more particularly the Civil Supplies Minister who has the onerous responsibility of checking the price of essential commodities. The south west monsoon this year has been plying truant and there is a huge deficit in rainfall across the state. Due to prolonged dry spells, the sowing operations of various crops had been severely affected an with the specter of drought looming large with no prospects of a revival of monsoon the agricultural scenario may turn out to be grim in the current crop season. Both the Kharif land Rabi crops are likely to be badly affected.

In this backdrop, the prices of essential commodities in the open market are likely to shoot up further in the coming days land weeks. The financial year 2009-10 is thus going to be the toughest ever for the Congress regime because during the previous five years of its rule, the State had been bountiful rains and bumper crop production. The emerging crisis threatens top spiral out of control with galloping inflation creating untold hardships for the common man and the middle classes. If the government fails to rise to the occasion and check the runaway inflation, it will have to face popular discontent.

I only hope and pray that there is a revival of monsoon in the coming days. The government will have to remain on its toes to see that the people are not put to further hardships even as the impact of global meltdown, the slowdown in the national economic growth and the impending drought seem to combine to pose the toughest challenge to the government and the people of the state.

Suggestions:-The Hon'ble Chief Minister has been convening meetings with officials to review the price rise and the measures taken to check it. I would suggest that the Chief Minister should convene more such meetings with the officials and ministers concerned to lee that more effective measures are initiated. There is also need for more closer coordination between different departments and agencies, such as the Civil Supplies Department, Marketing Department, Agriculture Market Committees, Vigilance Cell of Civil Supplies Department, State Vigilance and Enforcement Directorate, the District Collector and officials to intensify the raids on the hoarders and black marketers to strictly enforce the provisions of the Essential Commodities Act, and to hook cases against the erring traders and middlemen. There is need to plug the loopholes in the rules and regulations and to check the widespread corruption in marketing committees and other agencies and cells concerned.

Moreover, the erring traders should be booked under more stringent provisions of Essential Commodities Act so that it acts as a deterrent to others. Unless there is closer coordination among officials of various departments and wings, the whole exercise of checking the price rise would not succeed.

Thank you for the opportunity given to me.
మ.12.40

శ్రీ జి. మల్లేష్‌: అధ్యక్షా, ఈరోజు ఆర్థిక మాంద్యము ప్రభావం ఒకవైపు, వర్షాభావం మరోవైపు ఉంది. ఈ పరిస్థితులలో ప్రభుత్వం వహించే నిర్లక్ష్యం నేరపూరితంగా, నిర్లక్ష్యంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు నిత్యం వాడే బియ్యం, ఉప్పు, పప్పులు, నూనెలు మొదలైన వాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కందిపప్పు రు.100లకు అమ్ముతున్నారు. కొంతమంది మంత్రులు కందిపప్పు లేనే లేదని అంటున్నారు. లేకపోతే రు.100లకు ఎలా దొరుకుతుంది? బ్లాక్‌మార్కెట్ చేయడం వల్ల రు.100లకు దొరుకుతుంది. కేజి బియ్యం రు.100లకు కొనే సంపన్నులుండవచ్చు. కాని కడుపుకాలే కష్ట జీవుల తరపున, అసంఖ్యాకమైన పేద మద్యతరగతి ప్రజల జీవన పరిస్థితుల గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ధరలు 30 శాతం నుండి 60 శాతం

వరకు పెరిగాయి. గత సంవత్సరం కంటే ఇప్పుడు మూడు రెట్లు పెరిగాయి. సామాన్యమానవుడు బ్రతికే పరిస్థితి లేదు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం ధరల పెరుగుదల వల్ల పడుతున్న ఇబ్బందుల విషయంలో ప్రభుత్వం స్పందించాలి. కొంతమంది పార్లమెంట్ సభ్యులు మన ప్రధానమంత్రికి మెమోరాండం ఇచ్చారు. మంత్రులు వినాలి. రైస్ మిల్లర్స్ లాబీయింగ్‌కులోనై బియ్యం విదేశాలకు పంపించడానికి, ఆఫ్రికా దేశాలకు బియ్యం పంపడానికి పార్లమెంట్ సభ్యులు ప్రధానమంత్రిగారి వద్ద రిప్రజెంట్ చేశారు. వారికి మన పేదల పట్ల, రాష్ట్ర అవసరాల పట్ల ఎంత విజ్ఞానం ఉందో అర్థం చేసుకోవాలి. పార్లమెంటులో కూడా చర్చ జరిగింది. అక్కడున్న అద్వానీ మొదలైన వారు ఆంధ్రలాబీయింగ్‌ల మీద చర్చ జరిపారు. ఈ ధరల పెరుగుదల విషయంలో ప్రభుత్వానికి బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. వారి మీద చర్యలు తీసుకోవాలి.

సిపిఐ కార్యకర్తలు దొంగ నిల్వలు చేసే గోదాముల మీద దాడి జరిపారు. ప్రభుత్వానికి హ్యాండోవర్ చేయాలనుకుంటే దొంగనిల్వలు చేసే వర్తకుల మనుష్యులు మా కార్యకర్తల మీద దాడులు జరుపుతున్నారు. పోలీసులు వారిని పట్టుకొని కొట్టారు. ప్రభుత్వం అప్పుడు నిద్ర నుండి లేచి కొన్ని యాక్షన్స్ చేస్తుంది. ప్రభుత్వం చేసే చర్యలు ముమ్మరం చేయాలి. ఈ ధరలను అరికట్టాలంటే బ్లాక్‌మార్కెటర్స్ మీద చర్య తీసుకోవాలి. రైస్ మిల్లర్స్ మీద , దొంగ నిల్వలు చేసే వారి మీద చర్య తీసుకోవాలి. నివేదికలో కూడా ఒక మాట చెప్పారు. ఉపాధి హామీ పథకం కనీస వేతనాలలో గణనీయమైన పెరుగుదల, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారా నిత్యావసర వస్తువుల గిరాకీ పెరిగిందని చెబుతున్నారు. ఉపాధి పథకాలు లేనప్పుడు ప్రజలు బియ్యం తినలేదా? మీ గొప్పలు చెప్పకండి. ఇంకో రకంగా చెప్పుకోండి. ప్రజలకు సన్న బియ్యం తినాలనే కోరిక పుట్టింది, దొడ్డు బియ్యం వాడడం లేదని అంటున్నారు. మీరు సామాన్య ప్రజలు సన్న బియ్యం తినకండి, దొడ్డు బియ్యం తినండనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. మన మంత్రులు, ముఖ్యమంత్రిగారు కాని దొడ్డు బియ్యం తింటున్నారా? వారు దొడ్డుబియ్యం తినడం లేదనే మాట ముమ్మాటికి నిజం . అన్నపూర్ణలాంటి మనం రాష్ట్రంలో మంచి బియ్యం తినాలనే కోరిక పేద ప్రజలకు ఉండకూడదా? సన్నబియ్యం ప్రజలకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

కూరగాయలకు సంబంధించి రు.100లకు చాలా తక్కువ కూరగాయలు వస్తున్నాయి. పాతరోజులలో జేబుల నిండా డబ్బులు తీసుకుపోతే సంచుల నుండి ధాన్యం తెచ్చే పరిస్థితి ఉంది. ఇప్పుడు సంచుల నుండి డబ్బులు తీసుకుపోతే జేబుల నిండా సరుకులు వచ్చే పరిస్థితి ఉంది. ఇటువంటి దుర్భరమైన పరిస్థితులను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం 2002లో ఫ్రీట్రేడ్ చట్టం చేసింది. అది దొంగవర్తకులకు సహకరించేదిగా ఉంది. దానిని ఇప్పుడు మార్చాలి. అందువల్ల ప్రభుత్వం మిల్లర్స్‌తో, దొంగవర్తకులతో కుమ్మక్కవడం వల్ల ఈ రేట్లు పెరుగుతున్నాయి. కృత్రిమ కొరత అనేది ఒక భాగమే. ముఖ్యంగా ఈ చర్యలను అరికట్టాలంటే దొంగ నిల్వదారులపై చర్యలు తీసుకోవాలి. ఆ చర్య తీసుకోండి. లేదంటే ధరలను అరికట్టడం అసాధ్యం . సామాన్యమానవుడు వాడే అరటి పండు ఒక్కింటికి రు.3లు డజను పండ్లు కొనాలంటే రు.30లు అవుతుంది. ఎవరైనా ఆసుపత్రిలో ఉంటే ఒక యాపిల్ తీసుకువెళ్లాలంటే దాని ఖరీదు రు.20లు ఉంది.

ఈ ధరలను అరికట్టకపోతే ఆకలిచావులు జరుగుతాయి. కరువుదాడులు ప్రారంభం అవుతాయి. ప్రజలలో అన్‌రెస్ట్, అశాంతి ప్రబలితే ఆందోళనలు తీవ్రం అవుతాయి. దానిని ప్రభుత్వం గుర్తించాలి. నాకేమి ఫర్వాలేదనుకుంటే ప్రజలు అశాంతికి గురి అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఈ ధరలను అదుపు చేసే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. ధరలను నియంత్రించే విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో అవాస్తవాలు పేర్కొన్నారు. ధాన్యానికి క్వింటాల్‌కు రు.930 నుండి రు.1400 వరకు ధర ఇచ్చామన్నారు. ఇది పూర్తిగా అవాస్తవము. నూటికి ఐదు శాతం రైతులకు వచ్చాయేమో. క్వింటాల్‌కు మద్దతు ధర కంటే రు.100లు నుండి రు.150లు తక్కువకు అమ్మడం జరిగింది.

ము 12.50

మద్దతు ధర ఇచ్చింది అనే దానిలో మాత్రం వాస్తవం లేదు. సివిల్ సప్లయిస్, ఎఫ్‌సిఐ వాళ్లు ఖరీదు చేసింది కొద్దిపాటి ధాన్యం. వారు ఖరీదు చేసిందానికి మద్దతు ధర వచ్చింది తప్ప ట్రేడర్స్ కొన్న దానికి మాత్రం రాలేదు. మీరు ఇచ్చినటువంటి నోట్‌లో వాస్తవం లేదని చెప్పదలచుకున్నాను. ఇవాళ ఉత్పత్తిని చూస్తే 2008-09 సంవత్సరంలో 215.13 టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. మీరు ఎకనామిక్ సర్వేలో 142.10 లక్షల టన్నులు వచ్చినట్లుగా చూపించడం జరిగింది. అది కొంచెం అర్థం కానటువంటి పరిస్థితి. ఏటా బియ్యం వినియోగం 65 లక్షల టన్నులు మనకు అవసరంగా వుంది. మనకు సరిపోతుంది. ఇందులో దాదాపు 22 లక్షల టన్నులు కేంద్రం సబ్సిడీ రూపంగా ఇవ్వడం అనేది జరుగుతా వుంది. మనకు ఏటా 60,70 లక్షల టన్నులు ఎఫ్ సిఐకి ఇవ్వడం అనేది జరుగుతా వుంది. మన రాష్ట్రం ధాన్యంలో మనకు సరిపోయే పంట కాకుండా అదనంగా ధాన్యం పండిస్తున్న విషయం కూడా అందరికీ తెలుసు. పప్పు ధాన్యాల విషయానికి వస్తే 2008-09 సంవత్స రంలో 3 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. పప్పు కూడా తక్కువ ఏమీ పండలేదు. గతంలో కంటే ఎక్కువగా పంటలు పండాయి. పెసర్లు 2008-09 సంవత్సరంలో 1.49 లక్షల టన్నుల దిగుబడి రావడం జరిగింది. గుంటూరు కలెక్టరు గారిని ముఖ్యమంత్రి గారు అభినందించినట్లుగా ఇవాళ పత్రికలలో చూశాము. గుంటూరు కలెక్టరు గారు ఆ జిల్లాలో 40,50 రూపాయలకు కంది పప్పు అక్కడ అమ్మించే ఏర్పాట్లు చేస్తున్నారని, బియ్యం కూడా 18,20 రూపాయలకు అమ్మించే ఏర్పాట్లు చేస్తున్నారని చెబుతున్నారు. మరి ఎట్లా సాధ్యమవుతుంది? మిగతా జిల్లాలలో ఎందుకు ఆ ప్రయత్నం చెయ్యడం లేదు. అధికారులు ఎందుకు ఆ రకమైనటువంటి శ్రద్ధ తీసుకోవడం లేదు, ప్రభుత్వం ఎందుకు ఆ రకమైనటువంటి శ్రద్ధ తీసుకోవడం లేదు, అనేది ఇవాళ ఆలో చించాలి. ఇవాళ కూరగాయలు చూస్తే రిలయన్స్ వాళ్లు. రిలయన్స్ వాళ్లు గ్యాసే కాదు, కూరగాయల వ్యాపారం చేసి రైతుల దగ్గర నామమాత్రపు రేట్లకు తీసుకొని వాటికి మూడు రెట్లు ధర పెంచి కూరగాయలు అమ్మడం అనేది ఇవాళ జరుగుతుంది. కూరగాయల ధరలు ఈ రోజు అడ్డూ,అదుపూ లేకుండా పెరిగిపోయినటువంటి పరిస్థితి మనం చూస్తున్నాము. పరిశ్రమలలో తయారైనటువంటి వస్తువుల ధరలు ఏ విధంగా అయితే నిర్ణయి స్తారో, ఈరోజు ఈ ధరలను కూడా నిర్ణయించవలసినటువంటి అవసరం వుంది. అరకేజీ నుండి కెజీ వరకు కూరగాయలు గానీ, పప్పు దినుసులు గానీ, బియ్యం గానీ అన్ని రకాల వస్తువులు ప్యాకేజీ సిస్టంలో దానిమీద రేటు స్టిక్కర్ అతికించి వుంటుంది. అరకేజీకి ఇంత, కేజీకి ఇంత అని స్టిక్కర్ అతికించి వుంటుంది. ఆ రకంగా అమ్మే విధంగా చూడాలి. ఇవాళ కూరగాయల మార్కెట్‌లలో గానీ, కిరాణా మర్చంట్స్ దగ్గర గానీ రేట్ల పట్టికలు లేవు. ఆ రేట్ల పట్టికలు లేకపోవడం వల్ల చదువు రానటువంటి వాళ్లు, సామాన్య,మధ్య తరగతి ప్రజల వాళ్లు ఏ రేటు అంటే ఆ రేటు ఇచ్చి కొనవలసినటువంటి పరిస్థితి రావడం జరుగుతా వుంది. అందుకని ప్రత్యేకంగా ధరలు అనేవి చాలా ఇంపార్టెంట్. అందరికీ అవసరం సార్ ఇది. ధరలను నియంత్రించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు రివ్యూ సమావేశాలు జరిపి, ఆ ధరల పట్టిక ప్రతి దుకాణంలో కూడా పెట్టే విధంగా, ఎవరైతే పట్టికలు పెట్టరో, వెంటనే వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలి, వాళ్ల లైసె

న్సులు రద్దు చేసే విధంగా చూడాలి. ఈ రోజు అన్ని వస్తువుల ధరలు కూడా ఎప్పటికప్పుడు వారం రోజులకొక సారి ఈ ధర ఇంత వుండాలి, ఈ ధర ఇంత వుండాలి అని చెప్పి ఫారిన్ కంట్రీస్‌కు వెళితే మనం అక్కడ చూస్తు న్నాము. అక్కడ కేజీ ఎంత అని అడగము మనం. అక్కడ ధర ఎంతని అడగం. మనకు అవసరం వున్నటు వంటి వస్తువులు తీసుకొని దాని మీద ఏ రేటు వుందో ఆ రేటు ఇచ్చి రావడం జరుగుతుంది. మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. 5 రూపాయల వస్తువు 10 రూపాయలకు అమ్ముతాడు. మందులు గానీ, నిత్యావసర వస్తువుల గానీ ఇదే విధంగా అమ్మడం జరుగుతుంది. ఇంకొకటేమిటంటే ఈ రోజున పెద్దయెత్తున పంట కూడా వచ్చింది. కందులు గానీ, పెసర్లు గానీ, బియ్యం గానీ ఇవన్నీ పెద్ద పెద్ద గోడౌన్‌లలో స్టాక్ పెట్టుకున్నారు బ్లాక్ మార్కెట్ చేసి నటువంటి వాళ్లు. ఇతర రాష్ట్రాలలో కూడా గోదాములలో స్టాకులు పెట్టి అవసరం వున్నప్పుడల్లా తీసుకురావడం జరుగుతా వుంది. ఎవరెవరైతే ఈ రకంగా నిల్వలు పెట్టి, ఈ రకంగా ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారో వాట న్నింటినీ గుర్తించి, వాటి మీద దాడులు చేసి కేసులు పెట్టి తరువాత వాటన్నింటినీ బయటకు తీస్తే మనకు, మన రాష్ట్రానికి సరిపోయేంత బియ్యం, ఇవన్నీ కూడా వున్నాయి, పప్పుధాన్యాలు వున్నాయి. తరువాత ఇవన్నీ దిగుబడి కావడం జరుగుతా వుంది. కాబట్టి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన దృష్టితో ఒక ప్రత్యేకమైన నిఘా విభాగాన్ని, ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారం రోజులకొకసారి ఈ ధరలపై రివ్యూ చేస్తూ వుండాలి. ధర లను నియంత్రించే యంత్రాంగం లేకపోతే పంట పండించిన రైతుకు ఏమీ గిట్టడం లేదు, కొనేవాళ్లు నష్టపోతు న్నారు, పండించిన వాళ్లు నష్టపోతున్నారు. మధ్యలో వున్నటువంటి బ్రోకర్లు, మధ్యలో వున్నటువంటి వ్యాపార స్తులు లక్షల రూపాయలు, కోట్ల రూపాయలు సంపాదించడం జరుగుతుంది. పండించి ఉత్పత్తి చేసే వాళ్లకు ఏమీ లేకుండా, ఎవరైతే వాడుకుంటున్నారో వాళ్లకు ఏమీ లాభం లేకుండా మధ్య దళారీలను బాగు చేసేటటు వంటి పరిస్థితి వున్నది. దీని విషయంలో ఒక ప్రత్యేకమైనటువంటి నిఘా ఏర్పాటు చేసి ఆ రకంగా ధరలను అదుపు చేయాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా గ్రామ స్థాయిలో దీని పైన కమిటీలు వేయాలి. గ్రామ స్థాయిలో ఈ రోజు సివిల్ సప్లయిస్ వాళ్లు ఫుడ్ కమిటీ సమావేశాలు అని ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఫుడ్ కమిటీ సమావేశాలు మండల స్థాయిలో కూడా జరగడం లేదు. ఎప్పటికప్పుడు మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ఫుడ్ కమిటీ సమావేశాలు జరిపి, ఢంకా మ్రోగించి ప్రజలందరినీ కూడా పిలిచి ఏ రకంగా రేట్లు వున్నాయి మీ గ్రామంలో ఉప్పు, పప్పు, బియ్యం ఏ రకంగా అమ్ముతున్నారు అని ఒక చర్చ పెడితే భయపడే దానికి, కాస్త ఆ వ్యాపారం చేసే వాళ్లు ఒళ్లు దగ్గర పెట్టుకొని ఆ వస్తువులు అమ్మడానికి అవ కాశం వుంటుంది. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ ఫుడ్ కమిటీ సమావేశాలు రెగ్యులర్‌గా జరగాలి, చిత్తశుద్ధితో జరగాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : వాళ్లకు ఒక భయం వుండాలంటే ఎవరైతే తప్పు చేస్తున్నారో, ఎవరైతే అట్లాగ అమ్మకం చేస్తున్నారో వాళ్ల మీద చర్యలు తీసుకోవాలి, వాళ్ల మీద కేసులు పెట్టాలి. ఎక్కడైతే అక్రమంగా దాచి పెట్టారో, లక్షల టన్నుల నిల్వలు ఇప్పటికీ వున్నాయి సర్. అవన్నీ మీరు విజిలెన్స్ అధికారుల ద్వారా ఒక ప్రత్యేక మైనటువంటి ఆలోచన ద్వారా అవన్నీ కనిపెట్టండి. వాటిని బయటకు తియ్యండి. ఆ రకమైన చర్యలు తీసుకో వడం ద్వారా ఈ ధరలను అదుపు చెయ్యడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం ఇచ్చినటువంటి నోట్‌లో, మీరు చూపించినటువంటి దానిలో వాస్తవం లేదు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇస్తున్నారు అని అన్నారు గానీ రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. కాబట్టి అవాస్తవాలు మీరు చూపించడం కాకుండా వాస్తవంగా, చిత్త శుద్ధితో మీరు ఈ ధరలను నియంత్రించే విషయంలో తగు చర్యలు చేపట్టి ప్రజలకు వస్తువులు మామూలుగా

కొనుక్కోడానికి వీలుండేటటువంటి పద్ధతిలో మీరు ఆ రకంగా తీసుకొని రావాలని చెప్పి తమ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

•డా. ఎన్.జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, ఆహారం ధరలు అనేవి చరిత్రలో ఎప్పుడూ కూడా చాలా కీలకమైనవి. ఎన్నో మౌలికమైనటువంటి మార్పులకు దారితీశాయి. ఫ్రెంచి విప్లవానికి మూలం రొట్టె ముక్కలు దొరక్కపోవడం. తూర్పు యూరప్ పతనం కావడానికి కారణం 80వ దశకంలో పోలెండ్‌లో ఆహారం ధరలు పెరగడం. అక్కడి నుండి ఉద్యమం వచ్చింది. జనతా ప్రభుత్వం ఓటమి పాలై మళ్లీ కాంగ్రెస్ రావడానికి కారణం 80లో ఆనాడు ఉల్లిపాయల ధరలు. 1998-99లో వివిధ రాష్ట్రాలలో మళ్లీ కాంగ్రెస్ నెగ్గడానికి కారణం అప్పటి ఉల్లిపాయల ధరలు. ఇవాళ మళ్లీ ఆ పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయి. అయితే పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రపంచ మొత్తం మీద ఆర్థిక మాంద్యం వుంది. కానీ వ్యవసాయంలో మాత్రం కొన్ని ఉత్పత్తుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి, కారణం ఏమిటి? ఆంగ్లంలో ఒక సామెత వుంది. past sins cast long shadows. గతంలో చేసిన పాపాలు, గత వైఫల్యాలు చాలా పొడుగాటి నీడను ఇస్తున్నాయి. దశాబ్దాల పర్యంతం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం, ఆర్థిక సంస్కరణలు చేపట్టినా కూడా వ్యవసాయ రంగంలో క్యాపిటల్ ఫార్మేషన్ – పెట్టుబడులు గానీ, ఉత్పాదకత గానీ ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో ఉత్పాదకత గానీ ఈ విషయాలలో పూర్తిగా విఫలం కావడం, హరిత విప్లవం కేవలం పల్లపు ప్రాంతాలకే పరిమితం కావడం – ఇవన్నీ 30,40 ఏళ్లుగా మనం ఈ దేశంలో చేసిన పాపాలు. దాని పర్యవసానాన్ని ఈ రోజు చూస్తున్నాం. అందుకే పెద్దలు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ వారు బిజెపికి చెందిన వారు అయినా కూడా శ్రీశ్రీ గారిని ఉటంకించారు. 50 ఏళ్ల క్రితం ఏమి చెప్పుకున్నామో మళ్లీ ఇవాళ అదే చెప్పుకుంటున్నాము. ఈ ఆహారం, ధరల గురించి మనకు బహుశా ప్రపంచంలో చాలా కొద్ది దేశాలలో వున్న బలమైన చట్టం ఒకటి వున్నది. నిత్యావసర వస్తువుల చట్టం. ఆ చట్టాన్ని నేను స్వయంగా అమలుచేసిన వాడిని అధికారిగా. కోట్ల రూపాయల ఆస్తులు జప్తు చేసినవాడిని. చాలా బలమైన చట్టం. స్వేచ్ఛాయుత సమాజంలో అంత బలమైన చట్టం మరొకటి లేదు. మీకు కావాలంటే వంద కోట్ల రూపాయల ఆస్తులను ఒక్క క్షణంలో ఒక కలెక్టరు, జాయింట్ కలెక్టరు, ఆర్‌డిఓ వాళ్లు స్వాధీనం చేసుకోవచ్చు.

మ.1.00

మొత్తం కాన్ఫిస్కేట్ చేయవచ్చు. జైల్‌లో పెట్టడానికి అవకాశం లేదు కాని కాన్ఫిస్కేట్ చేసుకోవచ్చు. బ్లాక్‌మార్కెటింగ్‌ని ఆపగలిగే చట్టం క్రింద ప్రివెంటివ్ డిటెన్షన్ చేయవచ్చు. ఇది చాలా బలమైన చట్టం. దానిని సద్వినియోగం చేసుకోవడం చాలా అవసరం. దాని దుర్వినియోగాన్ని ఆపడం చాలా అవసరం. నేను ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణలు చేయడం లేదు. ఇవ్వాళ ఇది కొత్తగా వచ్చింది కాదు. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ముప్పై ఏళ్ల నుండి సివిల్ సప్లైస్ అధికారులను మీరు ఒక జిల్లాకు బదిలీ చేస్తే, లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి.

(అంతరాయం)

ఇవి వ్యక్తిగత ఆరోపణలు కావు. ఇవ్వాల్టి గురించి నేను మాట్లాడడం లేదు. ఇది సాంప్రదాయంగా కొనసాగుతుంది. ఇవ్వాళ కూడా నడుస్తుంది. దీంట్లో అనుమానం లేదు. సివిల్ సప్లైస్ విజిలెన్స్‌లో

•An asterisk before the name indicates confirmation by the Member

కానిస్టేబుల్స్‌ని బదలీ చేయాలంటే ఎంతో మంది పైరవీలు చేస్తున్నారు, లక్షలు చేతులు మారుతున్నాయి. ఎందుకని? కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎందుకంత మమకారం? నిత్యావసర వస్తువుల చట్టాన్ని అమలు చేయడంలో లంచాలు లేవని మనల్ని మనం మోసం చేసుకుంటే అది ఆత్మవంచన అవుతుంది. ఇది పార్టీల విషయం కాదు. ఈ రాష్ట్రంలో ఎప్పుడో ముప్పై ఏళ్ల క్రితం రాబర్ట్ వేడ్ అనే ఆయన దీనిని లోతుగా అధ్యయనం చేసి ఒక మాట అన్నారు. There is a well developed market for public office in India. ఈ దేశంలో ప్రభుత్వోద్యోగాలకు బోలెడంత గిరాకీ ఉంది, వాటిని అమ్ముకుంటున్నారు, వాటిని కొనుక్కుంటున్నారని అన్నారు. ఇవ్వాళ కొన్ని శాఖలలో ఇదే నడుస్తుంది. వాటిలో పౌరసరఫరాల శాఖ జాతీయ స్థాయిలో కాని, రాష్ట్ర స్థాయిలో కాని కొంత కీలకమైనది. దానిని మనం ఊరికే పార్టీ వ్యవహారంగా చేయవద్దు. నిజయితీగా పరిశీలిద్దాము. ఈ చట్టాన్ని ఎంత గట్టిగా ఉపయోగించాలి అన్న దానికి కొన్ని పరిమితులున్నాయి. ప్రపంచ చరిత్రలో ఇలాంటి చట్టాలను చాలా కఠినంగా అమలు చేసింది. 1942-43 సంవత్సర కాలంలో స్టాలిన్ గ్రాడ్ ఈనాటి ఓల్వో గ్రాడ్‌లో . జర్మన్ సిక్స్త్ ఆర్మీ దానిని ఎటాక్ చేసినప్పుడు, చాలా భయంకరంగా, కఠినంగా చట్టాన్ని అమలు చేశారు. బయట నుండి లోపలికి ఆహారం వచ్చేది కాదు. లోపల నుండి బయటకి మనుషులు వెళ్లేవారు కారు. ఆ పరిస్థితులలో ఒక సంఘటన జరిగింది. కుటుంబంలో స్టార్‌వేషన్ రేషన్ ఇస్తున్నారు అందరికీ. పరిమితమైన ఆహారం, సైన్యానికి ఎక్కువ ఇవ్వాలి కాబట్టి. ఒక ముసలాయన చనిపోతే, పాపం ఆ పేరుతో రేషన్లు ఆశించి మిగతా వారికి కాస్త భోజనం ఎక్కువ దక్కుతుందని, ఆ వ్యక్తి చనిపోయిన సంగతిని ఆ కుటుంబ సభ్యులు ఆకలికి తాళలేక దాచిపెట్టారు. మార్షల్ జుకోవ్ ఆ కుటుంబాన్ని గోడ పక్కన నుంచోబెట్టి అందరినీ కాల్చి చంపారు. అంత కఠినంగా ప్రజాస్వామ్య సమాజంలో చట్టాలను అమలుచేయడం అసాధ్యం. సప్లై తక్కువ ఉన్నప్పుడు, గిరాకి ఉన్నప్పుడు మీరు చట్టాలను ఎంత కఠినంగా అమలు చేసినా కూడా ధరలు పెరుగుతాయి, బ్లాక్‌మార్కెటింగ్ ఎంతో కొంత ఉండి తీరుతుంది. కాబట్టి చట్టానికి పరిమితులున్నాయి. అందులో ఆహారానికి, మిగతా వాటికి తేడా మనందరికీ తెలుసు. ఇన్ ఎలాస్టిక్ డిమాండ్. ధరలు పెరిగినా కూడా విధిగా కొనుక్కోవలసిందే. తప్పదు. ఒకటి ప్రత్యామ్నాయాలు-సబ్‌స్టిట్యూట్స్. ఎక్కడ ప్రత్యామ్నాయ పంటలు ఉంటే, ఆ ప్రత్యామ్నాయాల గురించి రాజకీయాలకు అతీతంగా చర్చ జరగాలి, ప్రజలలో ఆలోచన పెరగాలి. సోయాపప్పు పదిరూపాయలు తక్కువగా ఉంటే దానిని కొనుక్కోమని మనం చెప్పాలి. దానికి సిగ్గుపడక్కరలేదు. కందిపప్పే కొనుక్కోనక్కర లేదు. శెనగపప్పు పది రూపాయలు తక్కువ ఉంటే దానిని కొనుక్కోమని మనం చెప్పాలి. నిజానికి సోయాపప్పు కందిపప్పు కంటే మంచిది. ఒక్క దాని మీదే డిమాండ్ పెంచి, స్పెక్యులేషన్ పెంచి, ధరలు పెరిగి గందరగోళం చేసే బదులు, సప్లై తక్కువ ఉన్నప్పుడు మనం ప్రత్యామ్నాయం ఆలోచించాలి. రెండవది, విదేశాల నుండి అవసరమైతే దిగుమతి చేసుకోవాలి. ఇతర రాష్ట్రాలలో కూడా ఈ పంట లేదు. ఉదాహరణకు కంది తీసుకోండి. దిగుమతుల గురించి ఆలోచించాలి. అది చేయాలంటే, ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. వచ్చే కొద్ది మాసాలలో దేశంలో, రాష్ట్రంలో మరింత గడ్డు పరిస్థితి రాబోతుంది. వర్షపాతం తగ్గడం వల్ల, దుర్భిక్ష పరిస్థితి వల్ల ఇంకా ఉత్పత్తి పడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి ధరలు ఇంకా పెరిగే ప్రమాదం ఉంది. ఇవ్వాళ మనం చూస్తున్నది చాలా తక్కువ. కమోడిటీస్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఒక దానిని భారతప్రభుత్వం రాష్ట్రాల వాటాతో ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. కేవలం ప్రైవేట్ రంగంలో దిగుమతుల మీద ఆధారపడకుండా వాళ్లు మళ్లీ దీనిని కబ్జా చేసి, ధరలు పెంచే అవకాశం లేకుండా, జాతీయ స్థాయిలో కమోడిటేస్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ని వెంటనే కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మనకు అవసరమైన కీలకమైన ఆహారపదార్థాలను ఇప్పటి నుండే పెద్దఎత్తున దిగుమతి చేసుకొని, దేశంలో నిలవ వుంచి, పి.డి.ఎస్‌లో కాని ఓపెన్ మార్కెట్‌లో కాని తగిన రేట్లను బట్టి రిలీజ్ చేయడం కోసం ఈ కార్పొరేషన్‌ని పెట్టడం చాలా అవసరం. దానికి ఇప్పుడే మన ముఖ్యమంత్రి గారు కేంద్రప్రభుత్వంతో

చర్చించి, చొరవ తీసుకున్నట్లయితే వచ్చే గడ్డుకాలం నుండి మనం బయటపడ్డవాళ్లమవుతాము. లేకపోతే మళ్లీ రెండు నెలల తరువాత దీనిగురించి అరుపులు, కేకలు, ఆందోళనలు తప్పవని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. ధరలు పెరగడం తప్పదు. ఇది ఎవరి చేతుల్లోనూ లేదు.

అధ్యక్షా, డిమాండ్ కంటే సప్లై తక్కువ ఉన్నప్పుడు,ఉత్పత్తి లేనప్పుడు, వర్షం లేనప్పుడు ఆహారధాన్యాల విషయంలో మనకు తాత్కాలికమైన పరిష్కారాలు, చిట్కాలు, మ్యాజిక్‌లు లేవు. ఈ మధ్య కాలంలో ఈచర్చలో ప్రైస్ సిగ్నల్స్ మర్చిపోతున్నాం. మనం ఎంతసేపు చర్చ చేసినా కూడా వ్యవసాయం సంక్షోభం లేదనుకుని లేదని మాట్లాడుకుంటున్నాము. ధరలు పెరిగిన రోజు ధరలు తగ్గించాలని అంటున్నాము, మరునాడు రైతు నష్టపోతున్నాడు, రైతుకు ధరలు పెంచాలని అంటున్నాము. రైతుల ప్రయోజనాలని విస్మరించి ఉత్పత్తిదారుల ప్రయోజనాలని, వినియోగదారుల ప్రయోజనాలను మాత్రమే కాపాడడం కాదు. టమోట, ఆనియన్ ధరలు విపరీతంగా పెరిగాయి. మళ్లీ వెంటనే తగ్గాయి. మూడు నెలల తరువాత ఎవరు పట్టించుకోరు. కాబట్టి ప్రైస్ సిగ్నల్స్ ప్రకారం రైతు ఆ పంటలకు వెళ్లే అవకాశాన్ని మనం కల్పించాలి. రైతుకు ప్రత్యక్షంగా మార్కెట్‌లో ఏక్సెస్ కల్పించాలి. మధ్యలో దళారీలను తగ్గించినట్లయితే, మార్కెట్ చెయిన్‌ని కంప్రెస్ చేసినట్లయితే వినియోగదారుడికి చెల్లించే రేటు, రైతుకు వచ్చే రేటు రెండింటికీ వ్యత్యాసం తగ్గుతుంది. ఇవ్వాళ రెండింటికీ మధ్య పెద్ద వ్యత్యాసం ఉంది. ఇద్దరూ నష్టపోతున్నారు. ప్రత్యక్ష ఏక్సెస్ కావాలి. మార్కెట్లను ప్రత్యక్షంగా రైతుల చేతుల్లో పెట్టాలి. ఇక్కడ సభలో ఎం.ఎల్.ఏలున్నారు. మనం చెప్పిన వాళ్లను మార్కెట్ ఛైర్మన్లుగా నియమించక్కరలేదు. రైతులనే పెట్టుకోమనండి. value addition చేయించమనండి. స్టోరేజ్‌కి, ప్రాసెసింగ్‌కి అవకాశం కల్పించండి. ఇక ప్రభుత్వం వెంటనే చేయగలిగింది. రైతులకు ఏమవుతుందంటే, ఈ సంవత్సరం ఒక పంటకి గిరాకి బాగా ఉందంటే అందరూ దానినే వేలంవెర్రిగా వేస్తారు. వచ్చే ఏడాది ధర తగ్గిందంటే అందరూ పారిపోతారు. చెరుకు సంగతి మనం చూశాము. అకస్మాత్తుగా చెరుకు ఉత్పత్తి తగ్గిపోయి షుగర్ ప్రైస్ పెరిగిపోయింది. ఇది పూర్తిగా స్వయంకృతాపరాధమే. ఇలా కాకుండా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతి గ్రామానికో లేక మూడు, నాలుగు గ్రామాలకు ఒక కంప్యూటర్ రిజిస్ట్రేషన్ సెంటర్‌ని పెట్టి, ఏ రైతు ఏ పంటని ఎంత విస్తీర్ణంలో వేస్తున్నాడో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ని స్వచ్ఛందంగా ఏర్పాటు చేస్తే రైతులు ప్రైస్ సిగ్నల్స్‌ని బట్టి, ఎంత పంట విస్తీర్ణం వస్తుందో తెలుసుకొని దానిని బట్టి వారు ఆలోచించుకొని పంట వేసుకునే అవకాశం ఉంటుంది. ఇవ్వాళ అందాజ్‌గా అనుకోవడం తప్ప ఏ రైతు ఎంత పంట వేస్తున్నాడో తెలియడం లేదు. ప్రతిసారి మనం యాభై ఏళ్ల నుండి ఇదే మాట అనుకుంటున్నాము. రైతు అన్యాయం అయిపోతున్నాడని ఒక రోజు, ధరలు పెరిగిపోతున్నాయని మరొక రోజు అనుకుంటున్నాము. కాబట్టి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం దయచేసి ఏర్పాటు చేయండి. చివరిగా ఏమిటంటే, దీర్ఘకాలంలో మన దేశం కాని, ప్రపంచం కాని ఆహారం విషయంలో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోబోతుంది. మన చరిత్రలో తొలిసారిగా భూమి మీద ఒత్తిడి ఎప్పుడూ లేనంత పెరుగుతోంది. కేవలం ఆహారం కోసమే భూమి కాదు. మొట్టమొదటిసారిగా బయోఫ్యూయెల్స్ కోసం , ఇంధనం కోసం భూమిని పెద్ద ఎత్తున వాడేది ఈ ప్రపంచం మొత్తంలో పెరుగుతోంది. వచ్చే ముప్పై ఏళ్లలో మరింత పెరుగుతుంది. ఇవ్వాళ గోదావరి ద్వారా గ్యాస్ రావొచ్చు, మరొకటి రావొచ్చు. మరో ప్రాంతంలో ఆయిల్ రావచ్చు. ముప్పై ఏళ్లలో ఆయిల్ ఎకానమీ అంతరించిపోతుంది. కాబట్టి వచ్చే రెండు తరాల కాలంలో ఖచ్చితంగా వ్యవసాయ యోగ్యమైన భూమి పరిమితం అవుతుంది. ఆహారాన్ని పండించే భూమి పరిమితం అవుతుంది. ఆహారేతరోత్పత్తులు సాధించే వ్యవసాయం పెరుగుతుంది. అది తప్పదు. మానవాళికి అవసరం. కాబట్టి, దీర్ఘకాలిక దృక్పథంతో ఇవ్వాళ మెట్ట వ్యవసాయంలో హరితవిప్లవం కోసం మౌలికమైన ప్రయత్నం చేయకపోతే, కేవలం హరితవిప్లవం పేరుతో ఈ దేశంలో పల్లపు భూములలో, మనకు వరి, గోధుమ పంట

పెరిగింది తప్ప మిగతావి పెరగలేదు. ఇప్పటికి కూడా the Green Revolution has not touched the dry land farming. దానిని మౌలికంగా మార్చకపోతే, వేలాది కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టి, శక్తిని వెలికితీసి, దానికి కావలసిన వంగడాలు, దానికి కావలసిన కొత్త సాంకేతిక పరికరాలు, పరిశోధనలు చేయకపోతే దీర్ఘకాలంలో జాతి నష్టపోతుంది. ఇవ్వాళ ఈ పూట ఏమి అవుతుందో అనేది కాదు. వచ్చే ముప్పై ఏళ్లకి ఈ పథకం వేయాలి. అందుకోసం కేవలం ఈ పూట ధర గురించి ఆలోచించకుండా, ఇవ్వాళ సమస్యను చూస్తూ, రైతు ప్రయోజనాలను కాపాడుతూ, వచ్చే సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ దుర్భిక్షాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సరైన చర్యలు చేపడుతుందని ఆశిస్తున్నాను. నమస్కారం!

మ.1.10

MR. DEPUTY SPEAKER : We will take clarifications.

(Interruptions)

ఒక్క నిమిషం వినండి. ఆరోజు మీకు కేటాయించిన సమయం ఇరవై నిమిషాలు. గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు కోరడంతో దానిని కొంచెం పొడిగించడానికి స్పీకర్‌గారు ఒప్పుకున్నారు.

(శ్రీ ఇ.దయాకరరావునుంచి అంతరాయం)

దయాకరరావుగారూ, మీరు వినండి. The time allotted to you is 20 minutes, ……..

శ్రీ ఇ.దయాకరరావు : ఏ రేషియో ప్రకారం ముప్పై నిమిషాలు కేటాయించారు?

MR.DEPUTY SPEAKER : You have already utilised 32 minutes. We are going as per the ratio. I will give you time again in clarifications. క్లారిఫికేషన్‌లో మొదట మీకే అవకాశమిస్తాను.

(అంతరాయం)

రేషియో ప్రకారమే ఇస్తున్నాం . రేషియో ప్రకారం మీకు కేటాయించిన టైం ఆల్‌రెడీ మీ పార్టీ సభ్యులు ఉపయోగించుకున్నారు. ఏవిధంగా చూసినా కూడా ఉపయోగించుకున్నారు. I will give you time again. Just because I have given a few more minutes does not mean that all should be given accordingly. You should not say like this.

(Interruptions from Dr.Nagam Janardhan Reddy )

One minute Janardhan Reddy garu, Just because.............

డా.నాగం జనార్థనరెడ్డి : ఒక్క నిమిషం కంక్లూడ్ చేయడానికి ఇవ్వలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అది ఎప్పుడు జరిగింది? మీకు ఇరవై నిమిషాలు కేటాయిస్తే మీరు 32 నిమిషాలు తీసుకున్నారు. అందుకనే నేను ఆ రోజు కట్ చేయాల్సి వచ్చింది. దయచేసి మీరు కూర్చోండి.

(అంతరాయం)

మీరు అట్లా అనుకోకండి. Please sit down. I will give you again clarification.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : వైండింగ్ అప్ చేయడం ప్రతిపక్షాల రైట్.

(డా. నాగం జనార్ధనరెడ్డిచే అంతరాయం)

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మీద చర్చ జరుగుతున్నది. ఒకటైతే వాస్తవం .

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకరరావు : అధ్యక్షా, మా పార్టీకి ఇరవై నిమిషాలు కేటాయించారు. ఒక్క సభ్యులున్న పార్టీకి పది నిమిషాలు కేటాయిస్తే మేం ప్రధాన ప్రతిపక్షం కాబట్టి మా పార్టీకి ఎంత సమయం వస్తుంది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : రేషియో ప్రకారం మీ పార్టీకి కేటాయించింది ఇరవై నిమిషాలు. మూడవ సారి చెబుతున్నాను. మీ పార్టీకి కేటాయించినది ఇరవై నిమిషాలైనా, మీ పార్టీ సభ్యులు 32 నిమిషాలు మాట్లాడారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : మేం వైండింగ్ అప్ చేయాలి.

MR. DEPUTY SPEAKER : There is no winding up in short discussion. Muddukrishnama Naidu garu, you are a senior Member. మీరు దయచేసి అలా అనకండి. కూర్చోండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ధరలకు సంబంధించి ఒకటైతే వాస్తవం . నిత్యావసర వస్తువుల ధరలకు సంబంధించి...............

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు కూర్చోండి. ఆయన అడుగుతారు కదా! ఆయన కోసం మీరు ఎందుకు అడుగుతారు? He will ask. మీరు కూర్చోండి.

(అంతరాయం)

చంద్రబాబు నాయుడుగారు మాట్లాడాలనుకుంటే I will give him mike. మీరు ఆయన గురించి ఎందుకు అడుగుతారు? ఆయన అడుగుతారు, నేను ఇస్తాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు పంపించిన టైం కేటాయింపును నేను ఇపుడు ఇక్కడ చదవి వినిపించడం మంచిది కాదు. కొలీగ్స్ హర్ట్ అవుతారు. అందుకే చదివి వినిపించలేదు. ఇది చూసిన తరువాత కేటాయించిన టైం మీరు న్యాయం అనుకుంటున్నారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీ పార్టీకి ఇరవై నిమిషాలు కేటాయిస్తే మీ పార్టీ సభ్యులు 32 నిమిషాలు మాట్లాడారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఒకరిద్దరు సభ్యులున్న పార్టీకి పది, పన్నెండు, పదమూడు నిమిషాలు ఇచ్చి మాకు ఇరవై నిమిషాల్విడం న్యాయం అనుకున్నరా? కరెక్టా? ఇది మీరు పంపించిందే, నాది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వారికి అయిదు నిమిషాలు కేటాయించాం .

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అందుకనే మేం మరికొంత టైం ఇవ్వమన్నాం .

MR. DEPUTY SPEAKER : Repeatedly you are pressing the Chair like this. This is not correct.

SRI NARA CHANDRABABU NAIDU : Hundred Percent మెన్షన్ చేస్తాం . It is our right.

(Interruptions)

MR.DEPTY SPEAKER : The time was divided in the right manner.

(Interruptions)

It is not correct.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరు క్లియర్‌గా చేయండి. మేం కూడా ఒప్పుకుంటాం . మాకు ఆ హక్కు ఉంది.

MR. DEPTUTY SPEAKER : You can't do that.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్ల నుంచి లేచారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సభను హుందాగా, గౌరవంగా నడుపుకోవాలని మీరంటారు. ఛైర్‌ను మీరు అలా కొశ్చన్ చేస్తే ఎట్లా?

శ్రీ నారా చందబ్రాబు నాయుడు :మీరు నిష్పక్షపాతంగా సభను రన్ చేయండి.

MR. DEPUTY SPEAKER: Please do not question my impartiality..............

SRI GALI MUDDUKRISHNAMA NAIDU : It is not your property. We are not asking your property.

MR.DEPUTY SPEAKER : Do not question the impartiality. It is not correct.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, సభను ఇలా నడపుకోవడం సాధ్యం కాదు. సభను, సభాపతిని గౌరవించి ప్రతిపక్ష నాయకులకు ఏదైనా ఆలోచన ఉంటే చెప్పవచ్చు. సభాపతిగారు టైం ఇచ్చారు. ఓకె. వారు చూసిన తరువాత సబబుగా లేదని భావన కలిగితే, వారు కానీ, వారి తరఫున వారి సభ్యులు గానీ మీ ఛాంబర్స్‌లో కలిసి మాట్లాడవచ్చు. కానీ సభలో స్పీకర్‌ను గద్దించి వారు ఏమి మాట్లాడుతున్నారు? అనుభవం కలిగినవారు మాట్లాడవలసిన మాటలు కాదు. అందుకు నేను తీవ్రమైన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాను. సభాపతి గౌరవాన్ని

కాపాడితేనే సభ సజావుగా జరుగుతుంది. సభాపతిని, వారి నిర్ణయాలను నిర్లక్ష్యం చేసి చులకన చేసి ఈ విధంగా మాట్లాడడం ఏమాత్రం భావ్యం కాదు.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఒక్క నిమిషం మీరు కూర్చోండి. ఇందాక నేను ఏమి చెప్పాను. చంద్రబాబు నాయుడుగారూ......

(అంతరాయం)

What I told you is that as a Leader of Opposition if he asks, I will be happy to give him mike. మీరు మధ్యలో లేచి మాట్లాడుతుంటే అవకాశాలు పోగొట్టుకుంటారు. No, that is not correct. We have allocated time as per the time available. మీ పార్టీకి ఇచ్చిన టైంలో మీరు 30 నిమిషాలకు పైగా ఉపయోగించుకున్నారు. ఇతర పార్టీలకు ఇచ్చినది అయిదు నిమిషాలో, ఎనిమిది నిమిషాలో జరిగింది. దానిని మీరు తప్పు పడితే ఎట్లా? దానిని మీరు తప్పు పట్టకండి. మీరు మాట్లాడాలనుకుంటే ఆయనకు టైం ఇస్తానని చెబుతున్నాను కదా. Now, I told very clearly........

డా. నాగం జనార్ధనరెడ్డి : ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రిగారు రెండు గంటలు మాట్లాడతారు.

MR. DEPUTY SPEAKER: You are lowering the dignity of the House. You are also questioning the Chair. When the Chair is acting in impartial manner, what is this? You always comment like this. అంతేగానీ, మీరు అక్కడనుంచి ఎట్లా దబాయిస్తారు? You should not act like this.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : మీరు కూడా ఈ సభా గౌరవాన్ని................

MR. DEPUTY SPEAKER : That is the language you using. You are a senior legislator..........

(Interruptions from Sri G.Muddu Krishnama Naidu)

Muddukrishnama Naidu garu, I am naming you. Please sit down. మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : రూల్స్ అందరికీ ఒకటే ఉండాలి సార్.

డా. నాగం జనార్ధనరెడ్డి : ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రిగారు రెండు గంటలు మాట్లాడితే, ఇంత అత్యవసరమైన నిత్యావసర వస్తువుల ధరలపైన పది నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారేమో రెండు గంటలు మాట్లాడతారు.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Are you entering into a debate? ముఖ్యమంత్రిగారు చెప్పినది సమాధానం. మీకు ఈ చర్చా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి. సమయాన్నిబట్టి అందరం నడుచుకోవాలి. అందరికీ, అన్ని పార్టీలకు సమయం కేటాయిస్తాం . లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు ఇంకా టైం కావాలంటే ఇస్తాను. You cannot demand like that. It should only be a request.

(Interruptions)

You make request. Janardhan Reddy garu, Please be within your limits. You cannot demand like that.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః మా హక్కులు మాకు కావాలి.

డా. నాగం జనార్ధనరెడ్డి ః ఇది సీఎల్పీ కాదు.

MR. DEPUTY SPEAKER : That is very unfortunate. I will not accept if you talk in such a manner. చాలా తప్పు. దయచేసి మీరు కూర్చోండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి ః సార్, మరీ అబ్జెక్షనబుల్‌గా ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన సభ్యులు మాట్లాడుతున్న భాష మరీ అబ్జెక్షనబుల్‌గా ఉంది. ఇది సీఎల్పీ కాదు అని వారు డిప్యూటీ స్పీకర్‌గారిని అంటారా? ఇలా మాట్లాడడం మీకు పద్ధతిగా ఉందా? ఇంతకు ముందు చంద్రబాబు నాయుడుగారు ఏమంటారు..........

(అంతరాయం)

మీరు వినాలి.

మ.1.20

అంతకు ముందు చంద్రబాబునాయుడు గారు ఏమంటారు? చంద్రబాబునాయుడు గారు అంటారూ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మీరు వినాలి. వాళ్లు చెప్పినట్టల్లా సభ జరిపితే, జరపాలి. లేకపోతే సభ నడవటానికి వీలు లేదు. ముద్దుకృష్ణమ నాయుడు గారేమంటారు? మీరు (మిస్టర్ డిప్యూటీ స్పీకర్) కూడా ఇంపార్షియల్‌గా వ్యవహరించటం లేదని అన్నారు. He gives a judgment on you. అధ్యక్షా మాకేమీ అభ్యంతరం లేదు. వారికి 32 నిమిషాలు సమయం ఇస్తే, అది వారికి చాలదని అంటే వారు ఇంకొక గంట సేపు మాట్లాడమనండి. మాకు అభ్యంతరం లేదు. వారికి 1 గంటా 32 నిమిషాలు సమయమిస్తే అదే ప్రపోర్షన్ ప్రకారం మాకూ సమయమివ్వండి, మాకేమీ అభ్యంతరం లేదు. మా పార్టీకిచ్చిన సమయం అయిన తరువాత గవర్నమెంటు మళ్లీ చర్చకు జవాబు చెబుతుంది. మాకేవిధమైన అభ్యంతరం లేదు.

(శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడుచే అంతరాయం)

నాయుడు గారూ మీరట్లా మాట్లాడకండి. చిన్న పార్టీలకు 5 నిమిషాలు సమయం ఎలాట్ అయితే 8 నిమిషాల సమయమిచ్చారు. మీరు తప్పు చేశారు అనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. అంటే ఒకే మెంబరు ఉన్న జయప్రకాష్‌నారాయణ్ గారికో లేకపోతే ఇద్దరు మెంబర్లు ఉన్న బిజెపికి చెందిన మన కిషన్‌రెడ్డి గారికో 5 నిమిషాలో, 10 నిమిషాలో వాళ్లకు సమయమిచ్చి ఉంటే అందులో 4 నిమిషాలో, 5 నిమిషాలో సమయం ఎక్కువై ఉంటే వాళ్లకు ఆ దామాషా ప్రకారం ఇచ్చారు కాబట్టి మాకూ ఆ

దామాషా ప్రకారం ఇవ్వమంటున్నారు. మాకేమీ అభ్యంతరం లేదు అధ్యక్షా. వాళ్లకు(టిడిపి) అదేవిధమైన దామాషాకు మీరివ్వండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులచే తిరిగి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఒక్క నిమిషం వినండి.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : జయప్రకాష్ నారాయణ్ గారికి 8 నిమిషాలు ఇచ్చారనుకుందాం, నాకు తెలీదు కరెక్ట్‌గా. వారికి 8 నిమిషాలు ఇచ్చారనుకుంటే, వారు (తెలుగుదేశం పార్టీకి) 90 మంది సభ్యులున్నారు. 90 x 8 నిమిషాల సమయం వారికిచ్చేయండి. మాకేమీ అభ్యంతరం లేదు. దాని తరువాత అదే 8 నిమిషాలు x 156 సమయం మాకివ్వండి. మాకేమీ అభ్యంతరం లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

దాని తరువాత మళ్లీ మేము జవాబు చెబుతాం. ఎన్ని రోజులైతే, అన్ని రోజుల చర్చకు మాకేవిధమైన అభ్యంతరం లేదు. ఇదంతా మీరు ఎందుకు చేస్తున్నారంటే you are trying to limit the Members' Speech వీలున్నంత వరకు సభకు ఉన్న సమయాన్ని అడ్జస్ట్ చేసి number of subjects కొత్త, కొత్తవి తీసుకు రావడానికి మీరు ప్రయత్నం చేస్తుంటే అది కాదూ, ఒకే సబ్జెక్ట్ పైన ఇవాళ, రేపు, ఎల్లుండి, అవతల ఎల్లుండి ఈ వారమంతా ఒక్క ప్రైస్‌రైజ్ గురించే మాట్లాడుదాం. మాకేవిధమైన అభ్యంతరం లేదు. ఇవాళ ఇప్పటికే సమయం గం.1.23 నిమిషాలు అయింది. గం.1.30 లకు ఇవాళ సభ అడ్జర్న్ అవుతుంది. అడ్జర్న్ చేయండి దయచేసి. మళ్లీ రేపు గానీ, ఎల్లుండి గానీ, అవతల ఎల్లుండి గానీ మాకేవిధమైన అభ్యంతరం లేదు. కానీ నేను మళ్లీ సభలో అందరి తరఫున, కాంగ్రెస్ శాసనసభా పక్షం అందరి తరఫున కోరుతున్నాను. దయచేసి స్పీకర్ గారి పైన వాడే భాష కొంచెం జాగ్రత్తగా వాడమని కోరుతున్నాను.

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) : స్పీకర్ గారికి కూడా మమ్మల్ని కామెంట్ చేయవద్దని చెప్పండి (ముఖ్యమంత్రి గారి వైపు చూస్తూ).

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR.DEPUTY SPEAKER : I need to straight the record first. దయచేసి కూర్చోండి. I need to straight the record first. Please sit down. ఒక్క నిమిషం కూర్చోండి. Let me enlighten you. ఈ షార్ట్ డిస్కషన్ మీద మనం కేటాయించుకున్న సమయాన్ని బట్టి ఆరోజు తెలుగుదేశం పార్టీకి 20 నిమిషాల సమయం కేటాయించాం. 32 నిమిషాలు.......

(డా.నాగం జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

32 నిమిషాలు ఆ గౌరవ సభ్యులు సమయం వినియోగించుకున్నారు.   I had requested him to conclude.  Subsequently when the Leader of the Opposition requested for time to be extended, I had taken the permission of the Honourable Speaker for which he has agreed.  దాని తరువాత సభ్యులందరికీ సమయం కేటాయించడం జరిగింది. ఇందాక కూడా నేను చెప్పిందేమిటంటే మంత్రి గారు మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్ ఇవ్వవచ్చు. చంద్రబాబునాయుడు గారు మాట్లాడాలనుకుంటే  I will definitely give the opportunity  అన్నాను. దానికి ఈ విధంగా మీరు ఛైర్‌ను అడ్రస్ చేస్తూ మాట్లాడటం  it is very very sad, that is not the way we all should work.

(షేమ్, షేమ్ అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

Particularly I appeal all the Members that the Chair is always impartial.  The Chair can never be partial.  I can be very very clear on this.  Whoever is sitting in the Chair will always be impartial.  You can't put  aspersions on the Chair.

(INTERRUPTIONS)

The House is adjourned to meet again tomorrow at 08.30 AM.

(The House then adjourned at 01.25 PM to meet again at 08.30 AM on Tuesday, the 11th August, 2009)